సెప్టెంబరు నెల భారతి
వెలువడింది!
సాంఘిక, విజ్ఞాన, సారస్వత విషయములపై రచనలతో కథలతో విమర్శలతో వెలువడు మానపత్రిక.
మీరు తప్పక చదవండి!

ఆంధ్రపత్రిక

301545
Regd. No. M 1118
FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO
సంపుటం 50 : సంచిక 159

ఆంధ్ర పత్రికి చందా వివరం
దినపత్రిక ఆదివారపు సంచికతో సహా

		రూ.	అ.
సంవత్సరం చందా	...	28	00
అర్ధ సంవత్సరం చందా	...	14	00
మూడు మాసముల చందా	...	7	00
నెల చందా (పోస్టు ద్వారా)	...	2	50
విడివిడి సాధారణ దినములలో	...		7
ఆదివారపు దినపత్రిక	...		13

(చందాలు ముందుగా చెల్లించవలెను)

మంగళవారం 10-9-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

నీఫా పరాజయాల దృష్ట్యా రక్షణ శక్తి అభివృద్ధి: శ్రీ చవాన్ వివరణ

చైనా యుద్ధంవల్ల గుణపాఠాలు బాగా నేర్చుకున్నట్లు లోక్‌సభలో వెల్లడి

కొత్తగా మూడు సైనికదళాల ఏర్పాటు: పూర్తి కొత్తరకం తుపాకి నిర్మాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:

నీఫా పరాజయాలనుగూర్చి జరిపించిన విచారణవల్ల కొన్ని గుణపాఠాలు తెలిసివచ్చాయనీ, ఆ గుణపాఠాలను బాగా అవగాహన చేసుకొనటం జరిగిందనీ రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు ఉద్ఘాటించారు.

"తప్పులు సరిదిద్దుకునే నిమిత్తం అప్పుడే పెక్కు చర్యలు తీసుకున్నామ"ని కూడా ఆయన పార్లమెంటులో భారతదేశం రక్షణ సన్నాహాలనుగూర్చి ఒక సుదీర్ఘమైన ప్రకటనచేస్తూ తెలియజేశారు. అస్సాం - తూర్పుపాకిస్తాన్ సరిహద్దులో కొన్నిచోట్ల పాకిస్తానీ సైనిక దళాలు కేంద్రీకరింపబడినట్లు భారతప్రభుత్వానికి ఇటీవల తెలియవచ్చిందని శ్రీ చవాన్ ప్రకటించారు.

మరొకసారి భారతదేశంమీద దురాక్రమణ చర్యకు విషయోగించుకునే నిమిత్తమే చైనీయులు భారత సరిహద్దులలో సైన్యాలను తదితర పాదనంపత్తిని కేంద్రీకరించి ఉండవచ్చునని ఆయన సూచించారు.

భారతదేశం సాయుధదళాల విస్తరణకు తాము నిర్ణయించుకున్న కార్యక్రమాన్ని అనువరించి అప్పుడే మూడు డివిజన్ల సైన్యాన్ని సేగరించటం జరిగిందనీ, కొత్తగా సేకరించదలచిన ఆరు డివిజన్ల సైన్యంలో మిగతా మూడు డివిజన్ల సేకరణ అనుకున్న ప్రకారం కొనసాగుతోందనీ శ్రీ చవాన్ తెలియజేశారు.

దేశంలో అత్యవసర పరిస్థితి వెలికొన్న దరిమిలా 3,175 మందిని కమిషన్డ్ అధికారులుగా తీసుకొనటం జరిగిందనీ, ఈనెలాఖరుకు మరో 2,677 మంది కమిషన్ పొందటానికి అర్హులవుతారనీ రక్షణమంత్రి చెప్పారు. వచ్చే ఏటి ప్రారంభానికి సైన్యంలో 8 వేలమందికి పైగా కొత్త అధికారులు ఉండగలరని వివరించారు.

సాంకేతిక సిబ్బంది విషయంలో ఏవో కొన్ని చిక్కులు ఎదుర్కోవలసి వస్తున్నా, రిక్రూట్‌మెంటు, శిక్షణ కార్యక్రమం నిర్ణీత పద్ధతి ప్రకారం కొనసాగుతోందని రక్షణమంత్రి విశదం చేశారు.

అదనంగా చేర్చుకున్న ఇతర సిబ్బందికి శిక్షణ గరిపేందుకు కొత్తగా 15 శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఇదివరకే ఉన్న శిక్షణ కేంద్రాలలో శిక్షణవసతులను అభివృద్ధి పరచారు.

కొత్త సెంట్రల్ కమాండ్ నొకటి ఏర్పాటుచేయటం జరిగిందని కూడా శ్రీ చవాన్ తెలియజేశారు.

కొన్ని సామగ్రులకొరత ఇంకా కనిపిస్తూనేవున్నా, ఆయుధాలు, మందుగుండు సామగ్రి, యంత్రాలు, మంచు వర్షించే ప్రాంతాలలో వినియోగించదగు బ్లాంకెట్లలో సహా దుస్తులు, బూట్లు తదితర సామగ్రులకు సంబంధించినతరహాలో పరిస్థితి అభివృద్ధి చెందిందన్నారు. ఇందుకు అవసరమైన ఉత్పత్తి సదుపాయాలను దేశంలో క్రమేణా ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు.

అమెరికాప్రభుత్వం వాగ్దానంచేసిన సహాయంలో సగానికిపైగా అందనే అందిందనీ, మిగిలినదానిలో అధికభాగం త్వరలోనే రావచ్చునని శ్రీ చవాన్ తెల్పారు. అలాగే బ్రిటిష్ ప్రభుత్వం ఇస్తామన్న సహాయంకూడా చాలభాగం అందిందన్నారు. సోవియట్‌యూనియన్, ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రాన్స్, ఇటలీ, న్యూజీలాండ్, లోడీషియా, పశ్చిమజర్మనీ, యుగోస్లావియాలనుంచి కూడా భారతదేశానికి అధికంగా సహాయం లభ్యమైంది.

సకాలంలో సహాయం చేసినందుకు ఈ దేశాలన్నిటికీ ఆయన కృతజ్ఞత తెల్పారు.

సెమి-ఆటోమాటిక్ రైఫిల్స్ ఉత్పత్తిని గూర్చి మాట్లాడుతూ, సంపూర్ణంగా సంతృప్తికరమైన ఒక కొత్తరకం రైఫిల్‌ను తయారుచేయటం జరిగిందనీ, ఈ రైఫిళ్ళ ఉత్పత్తి ప్రారంభమైందనీ శ్రీ చవాన్ చెప్పారు. ఈ కొత్త రైఫిల్ కొన్నిసమయాలలో ఇతర దేశాలలో తయారయ్యే అలాంటి ఆయుధాలకంటేమేలైనదిగా ఉన్నదన్నారు. ఇష్‌పూర్ రైఫిల్ ఫాక్టరీఅధికారులు, సిబ్బంది, పలువురు ఇతరులు కొత్త ఆయుధాలు తయారుచేశారు. భారతీయ పైదళాలకి ప్రామాణిక ఆయుధంగా ఉపయోగించే ఈ రైఫిల్‌ను రూపొందించి, ఉత్పత్తిచేయటం సామాన్యమైన సంగతేమీకాదు.

అధికతర కాల్పుల శక్తికల తేలికరకం ఆయుధాలను సైన్యానికి సమకూర్చేవిషయంలో కొత్త ఆయుధ కర్మాగారాలనుంచి లభ్యమయ్యే విషయం ప్రస్తావించి, ఈ సందర్భంలో ఇంతవరకూ సాధించిన అభివృద్ధి సంతృప్తికరంగా లేదని రక్షణమంత్రి తెలియజేశారు. మిత్రరాజ్యాలనుంచి భారతదేశానికి వీరకాయంత్రాలు వస్తాయో ఖచ్చితంగా తెలియకపోవటమే ఇందుకు ప్రధాన కారణమన్నారు.

చిన్నరకం ఆయుధాల మందుగుండు సామగ్రుల కర్మాగారానికి కావలసిన యంత్రాలు సరఫరాచేసే విషయమై ఇప్పుడు అమెరికా ప్రభుత్వం భారతదేశానికి హామీఇచ్చిందన్నారు. మరొక కర్మాగారం నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయగలమని బ్రిటిష్ ప్రభుత్వం పద్నుంచి కూడా హామీ వచ్చింది.

అహోబిల దేవాలయ సముద్ధరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 9: అహోబిల శ్రీ లక్ష్మీనరసింహ క్షేత్ర జీర్ణోద్ధరణ సంఘము ఇవ్వాళ సంఘాధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ వీలం సంజీవరెడ్డి అధ్యక్షతన సమావేశమైనది. సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రభృతులు హాజరయ్యారు. ఆంధ్రదేశములో ప్రధానమైన దేవాలయములో అహోబిలము ఒకటనీ, అట్టి క్షేత్రము జీర్ణావస్థలో వుండటము శోచనీయమనీ, శ్రీశైలం భద్రాచలం దేవాలయాలతో ఈ అహోబిలం దేవాలయాన్ని గూడా పునరుద్ధరించడానికి ఉదారులు విరాళాలు యివ్వాలనీ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య విన్నవించారు.

రష్యాచే 4 లక్షల విలువకు యంత్రసామగ్రికొనుగోలు

నాణ్యంపట్ల సంతృప్తి: శాశ్వతంగా వస్తుప్రదర్శనశాల ఏర్పరచాలని కోరిక

మాస్కో, సెప్టెంబర్ 8: ఇటీవల ఇక్కడ నిర్వహించబడిన భారత జాతీయ వస్తుప్రదర్శనలో వుంచిన లఘు పరిశ్రమల యంత్రాలు అన్నిటినీ రష్యా కొనుగోలు చేసింది. వీటి విలువ రు. 4 లక్షలు ఇందులో హిందూస్తాన్ యంత్రపరికరాల కర్మాగారంలో తయారైన "లేత్స్", ప్రయివేటురంగం తయారుచేసిన "మిల్లింగు-డ్రిల్లింగు"యం. తాలు కూడా వున్నాయి. "షెక్స్ మాకం" నిర్మించిన మరమగ్గాన్ని కూడా కొన్నది.

భారతీయుల లఘు పరిశ్రమ యంత్రాల నాణ్యాన్ని రష్యా మెచ్చుకుంటున్నదని చెప్పడానికి ఇదొక నిదర్శనంగా పరిశీలకులు భావిస్తున్నారు. ముమ్ముందు ఇంకా ఎక్కువగా కొనే అవకాశాలు కలవని కూడా అభిప్రాయ పడుతున్నారు.

వెనుకటి వాణిజ్య వప్పందాలోని కోటాలను మించి మరో 5 టన్నుల కాఫీ, 3 టన్నుల తేయాకు కొనుగోలుకు వప్పందాలు కుదిరినవి. ఇటీవల భాయం చేయబడిన వప్పందం ప్రకారం మన దేశం నుంచి రు 1½ కోటి విలువకు పాదరక్షలు వచ్చే ఏడాది అప్పెంచుకో బోతున్నది.

భారతీయ పారిశ్రామిక తదితర వస్తువుల విషయంలో సోవియట్ వాణిజ్య వ్యాపారంగాలో ఆసక్తి కలుగుతున్నది. శాశ్వతంగా ఒక వస్తు ప్రదర్శన శాలను ఇక్కడ భారతీయులు ఏర్పాటు చేసేందుకు రష్యా అంగీకరించడం దీనికిదర్శనంగా పేర్కొంటున్నారు. పైగా రష్యాలోని వివిధ రిపబ్లిక్‌లకు భారతీయ సరుకులను, వస్తువులను, కొన్నిటిని మచ్చుకి పంపాలన్న సూచనకు కూడా వారు ఆమోదించారు.

ప్రభుత్వ వాణిజ్య సంస్థ కార్యాలయాన్ని మాస్కోలో ఏర్పాటు చేస్తే పెరుగుతున్న వ్యాపార వాణిజ్య విషయాల పట్ల శ్రద్ధ వహించేందుకు వీలుంటుందని రష్యన్ వాణిజ్య నిపుణులు భావిస్తున్నారు. వస్తువులు ఈ పని అంతా ఇక్కడి భారతీయ రాయబారి కార్యాలయమే చూస్తున్నది. ఢిల్లీలో రష్యన్ రాయబారి కార్యాలయమే గాక వేరే ఒక వాణిజ్య— వ్యాపార విభాగ కార్యాలయం కూడా ఉన్న సంగతిని వీరు పేర్కొంటున్నారు.

రష్యన్ భాషలో ఒక ప్రతికను వెలువరించడంలో భారత రాయబార కార్యాలయం, ప్రభుత్వం ఎందుకు ఇంతా ఆలస్యం చేస్తున్నదీ రష్యన్ పౌరులు కుతూహలంగా అడుగుతున్నారు. ఇటువంటి ప్రదర్శన వీరిలో ఆసక్తిని పెంపొందించింది. భారత ప్రజల జీవిత విధానాలను విశేషాలను గురించి తెలుసుకోవాలని కోరుతున్నారు రష్యన్ భాషలో ప్రచురిస్తే ఐరోపాలో పొరుగున్న దేశాలన్నిటిలోను ఎంతయినా ప్రతి జనం ఉంటుంది. తేరికగా 50 వేల ప్రతులు అమ్ముడు పోతాయని ఇక్కడ భావిస్తున్నారు. ప్రకటనల ప్రచురణకు రష్యన్ అధికారులు అంగీకరించారు కూడా. ఇటువంటి అమెరికన్ రాయబారి కార్యాలయం వెలువరించే "అమెరికా" దాదాపు 50 వేలు, బ్రిటిష్ కార్యాలయం ప్రచురించే సంచికి 60 వేలు అమ్ముడు పోతున్నవి. భారత రాయబార కార్యాలయం ప్రచురించ దలచింది "క్వార్టర్లీ", అనగా మూడు నెలల కొకసారి వెలువడుతుంది.



హైద్రాబాద్‌లో యంత్రపరికరాల ఫ్యాక్టరీ: బెజవాడలో పేపరుమిల్లు

త్వరలోఏర్పాటు: పరిశ్రమలడైరెక్టరు వెల్లడి: అనుబంధపరిశ్రమల స్థాపనకు నిర్ణయం

(స్వకీయ విలేఖరి) గుంటూరు, సెప్టెంబర్ 9:

విజయవాడలో బిర్లా యాజమాన్యమున త్వరలో పేపరుమిల్లు ప్రారంభించబడుతుంది. రు 10 కోట్ల ఖర్చుతో హిందుస్తాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీ హైదరాబాద్‌వద్ద త్వరలో నెలకొల్పబడుతుంది. ఇది ఖాయమైనట్లేనని పరిశ్రమలశాఖ డైరెక్టరు శ్రీ బి. ఎల్. ఓట్స్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

'ఆంధ్రపత్రిక' విలేఖరికి యిచ్చిన ఇంటర్వ్యూలో శ్రీ ఓట్స్ యింకా ఇలా చెప్పారు: హిందూస్తాన్ యంత్రపరికరాల ఫాక్టరీస్థాపనకుగాను సింథటిక్ డ్రగ్ ఫాక్టరీ వెనుకవైపున 700 ఎకరాల స్థలాన్ని తీసుకోవడమైనది. యంత్రపరికరాల ఫాక్టరీని స్థాపించేఏర్పాట్లు జరుగుతున్నాయి.

రాష్ట్రంలో లఘుపరిశ్రమల శీఘ్రాభివృద్ధికి విద్యుత్‌సరఫరా, ముడిపదార్థాలు ప్రధాన అవసరాలుగా వున్నాయి. దీనికితోడు, వివిధ పారిశ్రామిక విభాగాలకు అవసరమైన యంత్రాలను దిగుమతి చేసుకోవలసి రావటం చేత వివిధ పరిశ్రమలు నడిచేయడం ప్రారంభించడంలో ఆలస్యం జరుగుచున్నది. రాష్ట్రములో పరిశ్రమలస్థితి అవసరములైనవి లేక అలమటించే విధంగా వున్నది.

సింథటిక్ డ్రగ్ ఫాక్టరీ, భారీవిద్యుత్ పరికరాల కర్మాగారాలకింద అనుబంధ పరిశ్రమలు ప్రారంభించేందుకు నిర్ణయించబడినదీ విజయవాడలో బిర్లా యాజమాన్యంలో పేపరుమిల్లు ప్రారంభించబడుతుంది. లైసెన్సు కూడా జారీచేయబడింది. ఇందుకు తగినస్థలంకోసంవారుచెదుకుతున్నారు.

లఘు పరిశ్రమలకు విద్యుత్ సప్లయికిగాను సబ్సిడీ యిచ్చే విషయమై ప్రభుత్వము ఆలోచిస్తున్నది. దేశంలో నిరుద్యోగ సమస్యను కొంతవరైనా పరిష్కరించేందుకు వీలుగా లఘు పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వము శ్రద్ధ వహిస్తున్నది కూడా.

తెలంగాణా జిల్లాలన్నిటిలో సమగ్రమైన పారిశ్రామిక వాడలను ప్రారంభించే దుకుతెలంగాణా ప్రాంతీయ సంఘము మంజూరు చేసింది. ఈ విషయంలో కృషి జరుగుతున్నది కూడా. ఆంధ్ర ప్రాంతంలోని అన్ని జిల్లాలలో సహాయంతో ఏర్పాటు చేయబడిన పారిశ్రామిక వాడలున్నాయి. అన్నిజిల్లాలలో గ్రామీణ పారిశ్రామిక వాడలను ప్రారంభించాలని ప్రభుత్వ అభీష్టము. కాని ఆర్థికపు కేటాయింపులకోత యిందుకు అవరోధమయింది. ప్రస్తుతము గుంటూరు, అనంతపురం, నల్గొండజిల్లాలలో మాత్రం గ్రామీణ పారిశ్రామికవాడలు ప్రారంభించబడినవి."

శ్రీ ఓట్స్ ఏలూరునుండి నిన్న ఇక్కడికి వచ్చారు. పారిశ్రామికవాడను సందర్శించారు. ఇక్కడ శ్రీ పి. ఎస్. వేంకటేశ్వరరావు శ్రీ ఓట్స్‌కు వివిధ పరిశ్రమలను చూపించి, ఆయా పరిశ్రమలవారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ముడిపదార్థాలు, యంత్రాల దిగుమతిలో ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తున్నదని, విద్యుత్, నీటి సప్లయ్ కొరతగా వున్నదని, పారిశ్రామిక వాడకు ముప్పైనీటి పారుదల వసరులు కొరతగా వున్నవని, ఇందువల్ల పారిశ్రామిక వాడలోని వివిధ విభాగాల అభివృద్ధి కుంటుపడుచున్నదని శ్రీ పి. ఎస్. వెంకటేశ్వరరావు తెలియజేశారు. ఈ ఇబ్బందులను తొలగించేందుకు శీఘ్రంగా చర్యలు తీసుకోవలసిందని పరిశ్రమల డైరెక్టరును కోరారు.

శ్రీ ఓట్స్ పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ వి. వి. కృష్ణారావుతోకూడా చర్చలు జరిపారు. పారిశ్రామికవాడలో 19 మంది సభ్యులున్నారని, పారిశ్రామిక విభాగాలు పనిచేస్తున్నాయని శ్రీ వి. వి. కృష్ణారావు తెలియజేశారు. స్టెయిన్‌లెస్‌స్టీలు వస్తువుల ఉత్పత్తిదారు శ్రీ పి. శ్రీనివాసరావు— తమ యూనిట్ 27 టన్నుల స్టీలు వస్తువులను తయారుచేయగల స్తోమతగలదని, తమ యూనిట్‌కు ఒక టన్నుమాత్రమే కెటాయింపబడినదనీ, గనుక 25 టన్నుల స్టెయిన్‌లెస్ స్టీలును ఎగుమతి చేసుకునేందుకు అనుమతి యివ్వవలసిందని పరిశ్రమలశాఖ డైరెక్టరుకు విజ్ఞప్తి చేసుకున్నారు.

పారిశ్రామికవాడ అన్నివిధాల ద్రుతగతిని పురోగమిస్తుందని శ్రీ ఓట్స్ 'ఆంధ్రపత్రిక' విలేఖరితో అన్నారు.

దేశంలో విస్తృతంగా గూఢచారి చర్యలు

లోతుగా దర్యాప్తు చేయిస్తున్నట్లు లోక్‌సభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:

దేశంలో గూఢచారిత్వానికి సంబంధించి ఒక పెద్ద కుట్ర వున్నట్లు కనపడుతోన్నదని ప్రధాన మంత్రి నెహ్రూ నేడు లోక్‌సభలో చెప్పారు.

పాకిస్తానీ వైమానిక సలహాదారుకు సంబంధంవుండటం, కలకత్తాలోఒక వ్యక్తి అరెస్టుకావటం మొదలైన సంఘటనలద్వారా ఈ గూఢచారి చర్యల గురించి తెలిసిన సమాచారాన్ని ప్రభుత్వం ఇంకా లోతుగా దర్యాప్తు చేయిస్తోందని శ్రీ నెహ్రూ అన్నారు.

న్యూఢిల్లీలో ఇటీవల అరెస్టుచేయబడిన భారతీయుడు రక్షణ మంత్రిత్వశాఖలోని ఒక పైలట్ ఆఫీసరని కూడా శ్రీ నెహ్రూ చెప్పారు.

కరాచీలో మన వైమానిక సలహాదారు ప్రభుత్వపై పాక్ ప్రభుత్వ చర్య గురించి మనకు వేరుగానీ, మన హైకమీషనరు ద్వారాగానీ ఏమీ తెలుపబడలేదని ప్రధాని చెప్పారు. ఢిల్లీలోని తమ సిబ్బంది విషయంలో జరిగిందానికి 'ప్రతీకారంగా' పాకిస్తాన్ అక్కడి మన సిబ్బందిపై ఆచర్య తీసుకొని వుంటారని అనుకోవటం 'సమంజసమే'నని శ్రీ నెహ్రూ అన్నారు.

నిర్బంధంలోవున్న భారతీయ పైలట్ ఆఫీసరు నేరం ఒప్పుకొన్నాడనీ, కుటుంబపు ఒత్తిడివల్లా, వస్తీతుం ప్రాబల్యంవల్లా లాను లవని చేసేందుకు చింతిస్తున్నానని కూడా తెల్పాడనీ ప్రధాని చెప్పారు. పైలట్ ఆఫీసర్లపై అభియోగాలను సీజ్ కోర్టులే విచారిస్తాయనుకుమి అయనన్నారు.

ఆఫ్రికాయా రాజ్యాంగం ప్రజల తీర్పు

అల్జీర్సు, సెప్టెంబర్ 9: దేశానికి ఒక అధ్యక్షుడు, ఒకపార్టీ, పుండేవిధంగా మొదటి సారిగా రూపొందించబడిన రాజ్యాంగం గురించి తీర్పు ఇవ్వడానికి ప్రజలు పెద్దసంఖ్యలో నేడు పెక్కుచోట్ల పోలింగుబూత్‌లకు వెళ్ళారు. అంతా ప్రశాంతంగానే జరిగింది. వోటర్లలో 65 శాతం పాల్గొన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదిస్తే ప్రధాని బెన్‌బెల్లా దేశానికి ప్రథమ అధ్యక్షుడవుతాడు. ఆ రెఫరెండం కూడా ఈనెలలోనే జరుగుతుంది.

'దక్షిణాఫ్రికాతో వ్యాపారం ఆపాలి'

టాంగనీకా అధ్యక్షుని విజ్ఞాపన

వోస్లో, సెప్టెం 8: దక్షిణాఫ్రికాతో ఏదేశమూ వ్యాపారం చేయరాదని, ఆ రీత్యా జాతి వివక్షతా విధానానికి నిరసన తెలియజేయాలనీ టాంగనీకా అధ్యక్షుడు జూలియస్ నైరేరే నేడిక్కడ అన్నారు.

శ్రీ నైరేరే మూడు రోజులపాటు నార్వేలో అధికార హోదాలో పర్యటించి వెళ్లిపోతూ ఒక విద్యార్థుల సమావేశంలో ఉపన్యసించారు. దక్షిణాఫ్రికాకు ఇతర దేశాలతో వ్యాపారమే జీవనాడి అనీ, చిందులేత దానితో వ్యాపారం చేసే దేశాలు జాతి వివక్షతను బలపరిచినవవుతాయనీ ఆయన అన్నారు.

పంజాబు ముఖ్యమంత్రి కైరాన్‌కు సుప్రీంకోర్టుతాఖీదు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:

పంజాబ్ శాసనసభ్యుడు శ్రీరాంప్యారా దాఖలుచేసిన క్రిమినల్ కేసును రాష్ట్రం వెలుపలగల న్యాయస్థానానికి ఎందుకు మార్చరాదో సంజాయిషీ ఇవ్వవలసిందిగా కోరుతూ పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్‌కు, మరో ఐదుగురికి సుప్రీంకోర్టు నోటీసులు పంపింది.

శ్రీరాంప్యారాపై దౌర్జన్యం జరిగినట్లు చెప్పబడుతున్న సంఘటన ఫలితంగా కాంతా, మరో ఇద్దరిపైనా పెట్టబడిన కేసును కూడా ఎందుకు మార్చరాదో తెలపాలని కోరుతూ మరో నోటీసును పంజాబ్ ప్రభుత్వానికి పంపింది

కర్నాల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటుకోర్టులో ప్రస్తుతం ఈ రెండు కేసుల విషయమై సాగుతున్న విచారణను నిలుపుతూ ఉత్తర్వు చేసింది.

టాంకు విధ్వంసక రాకెట్ల ప్రయోగం

హైదరాబాద్‌వద్ద విజయవంతంగా జరిగినట్లు శ్రీ రఘురామయ్య వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9: హైదరాబాద్‌వద్ద రెండు రకాల టాంకు విధ్వంసక రాకెట్లు విజయవంతంగా ప్రయోగించబడినవని రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు లోక్‌సభలో ధృవపరచారు.

శ్రీ యశపాల్‌సింగ్ ప్రశ్నకు సమాధానమిస్తూ, ఈ యేడాది మే 21, 22 తేదీలలో ఈ రాకెట్ల ప్రయోగం జరిగిందనీ, నేలమీది నుంచి నేలమీద వుంచిన లక్ష్యం మీదకు ప్రయోగించబడినవనీ మంత్రి శ్రీ కె. రఘురామయ్య చెప్పారు.

ఒక రాకెట్‌ను ప్రయోగించడంలో అయిన మొత్తం ఖర్చుఎంత? అని అడుగగా శ్రీ రఘురామయ్య ఇలా చెప్పారు: ఇది ఒక అభివృద్ధి పథకము. ప్రయోగార్థకంగా కొన్ని రాకెట్లు ప్రయోగించబడినవి. నిర్మాణ విషయంగా రాకెట్లను అభివృద్ధి పరచడం పూర్తి అయి, రాకెట్ల ఉత్పత్తి ప్రారంభమయిన తదుపరి మాత్రమే ఒక్కొక్క రాకెట్‌కు ఎంతెంత ఖర్చు అయ్యాయి లెక్కకట్టడం జరుగుతుంది. ఈ రాకెట్ల ప్రయోగాలు భారతీయులైన అధికారులే నిర్వహించారు. ఈ అధికారులకు రాకెట్ల ప్రయోగంలో సంపూర్ణమైన అనుభవముంది. ఇంగ్లండులోను, తదితర విదేశాలలోను పని చేశారు. భారత్‌లో ఈ రాకెట్‌ల వుత్పత్తిని ఎప్పుడు ప్రారంభించేదీ నూహించడం చాలా కష్టమైన పని."

చైనా అణ్వాస్త్ర వ్యామోహం

గోముల్కా విమర్శ

వార్సా, సెప్టెంబరు 8: సోషలిస్టు శిబిరం ఐక్యతను, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్ని చైనా నాయకులు చీల్చుతున్నారని స్వతంత్రంగా అణ్వస్త్రాలు కలిగివుండాలన్న పిచ్చి వ్యామోహంతో వారికి కళ్లు మూసుకుపోతున్నదని పోలిష్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ వ్లాడిస్కా గొముల్కా నేడు ఒక తీవ్రవిమర్శ చేశారు

ఏటా సంప్రదాయానుసారం జరిగే పంటల కోత ఉత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ గొముల్కా మాస్కో ఎన్నిందాన్ని చైనా నిరసించినందుకు తమ ఆశ్చర్యం వెల్లడించారు. ఈ అవకాశం తీసుకొని రష్యాపై నిందలు వేస్తోందని సోవియట్ విధానానికి వక్రభాష్యం చెపుతోందని, చైనా నాయకులు తమ దేశరక్షణను తతిమా సోషలిస్టుదేశాల రక్షణతో జతచేయడంలేదని అన్నారు.

కాంగ్రెసులో పలివాల్ పునః ప్రవేశం?

ఆగ్రా, సెప్టెంబర్ 9: స్వతంత్రపార్టీ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేసిన శ్రీ ఎస్. కె. డి. పలివాల్ త్వరలో తిరిగి కాంగ్రెసులో చేరగలరని తెలిసింది. దీనివల్ల యు. పి. కాంగ్రెసులో శ్రీ గుప్తకు వ్యతిరేకంగావున్న శక్తులకు బాగా బలం చేకురగలదని భావిస్తున్నారు. స్వతంత్రపార్టీకి రాజీనామా చేసేముందు శ్రీ పలివాల్ రాజస్థాన్ గవర్నరు శ్రీ సంపూర్ణానంద్‌ను కలుసుకుని వచ్చారట. స్వతంత్రపార్టీనిదలని కాంగ్రెసులో చేరమని ఆయన సలహా ఇచ్చినట్లుకూడా తెలిసింది. ఇంతకూ శ్రీ పలివాల్ రాజీనామా అయితే చేశారుగాని, ముందు కార్యక్రమం సంగతి తెలుపలేదు.

పాక్ సరిహద్దు ప్రజల రక్షణకు చర్యలు

నెహ్రూ హామీ: గూఢచారి వ్యవస్థ సామర్థ్యం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: భారత-పాకిస్తాన్ సరిహద్దు పరిసరాలలో నివసిస్తున్న ప్రజల రక్షణకై అవసరమయిన కార్యక్రమాలను రచించుటట్లు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో తెలియజేశారు

ఒకప్రశ్నకు సమాధానమిస్తూ ఖాత్‌తో సహా సరిహద్దుతగాదాల పరిష్కారంవల్ల పాకిస్తాన్ ఆక్రమణ మాత్రంలేదని, కొన్ని ఇతర తగాదాలుమాత్రమే పరిష్కారం చేసుకున్నదని వివరించారు. సరిహద్దులో భారత ప్రభుత్వ గూఢచారి వ్యవస్థ చాలాసమర్థతతో పనిచేస్తున్నదని చెప్పారు.

పాక్ నాయకులతో చర్చలు: జార్జిబాల్ సంతృప్తి

వాషింగ్టన్, సెప్టెంబర్ 8: పాకిస్తాన్ పౌరుల తోటేశాం నాయకులతో తాము జరిపిన చర్చలు సంతృప్తికరంగా వున్నట్లు ఉపదేశాంమంత్రి శ్రీ జార్జిబాల్ నేడిక్కడ తెలిపారు. రేపు లండన్‌ని కయిరుని సందర్శించే వరకు ఇతర విషయాలు ఏమీ చెప్పజాలమన్నారు.

* వర్గ ప్రకటనలు *

మోచాదు అద్భుతమునకు

1951 మోడల్, పొడు కప్పు-సర్టిఫికెట్తో కండిషన్ – వివరములకు : విజయా సర్వీసు స్టేషన్, ఉరువలికి, వ్రాయుండి.

రిజిస్టర్డు చిత్రకూట కొండమూలిక

2–10–63 పూర్ణిమనాడు పాం పాయసం (క్షీరంలో) చికిలుంచేటట్టుసం,లొమ్ముసడిసం, దగ్గు, వూపిరాడకపోవటం మొదలైనవి నివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Nagababa Ayurvedashram, P.O. Chitrakot, U.P.

గేడియోలు

శ్రమనిస్తకుండా పనిచేసే వాల్వు పోర్టబుల్ ట్రాన్సిస్టర్లకొఱకై మీరు వెదుకుచున్నారా? 'ఆకార్డ్' 'క్రౌన్' 'నానాల్' లా యీ జాబితాలోంది ప్రత్యేకించినవి. వెంటనే సింగ్ ట్రేడింగ్ కంపెనీ, 9, బ్యాంకర్స్ రోడ్, మద్రాసు-2. వారిలో సంప్రదించండి.

ప్రకటన

1963 సంవత్సరమున మాతవంగా స్థాపించబడ్డ జమ్షెడ్పూర్ ఆంధ్ర నాగవంశ సంఘ ఆధ్వర్యమున శ్రీ బుగత నారాయణరావుగారు సంఘ సభ్యులకు లేదీ 27–8–63 న విందు (భోజనము) ఏర్పాటుచేసిరి. ఈ సందర్భములో సంఘ అధ్యక్షులగు శ్రీ బుగత అప్పలస్వామి నాయుడుగారికి ఘనమైన సన్మానము చేసిరి. ఈ సభసమయంలో సంఘ సభ్యులు వీనస్మంది నాగవంశస్థుల పురోభివృద్ధికి తగు సౌకర్యాలు కలుగుటకు తీర్మానించుకొనిరి. వివరములకు : శ్రీ యెక్క అప్పలస్వామి : జమ్షెడ్ పూర్ ఆంధ్ర నాగవంశ సంఘం, బి.ఎ. స్వామి నాయుడు (అధ్యక్షులు). ఆఫీసు : స్టేషన్ రోడ్, జగ్లాలాయి (జోస్), తాతానగరం.

ది ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్

కర్నూలుజిల్లా, నెల్లూరి, రాయలసీమ ప్రాంతములలో మీకు వెలుకుచున్నారా? 'ఆకార్డ్' 'క్రౌన్' 'నానాల్' లా యీ జాబితాలోంది ప్రత్యేకించినవి. వెంటనే సింగ్ ట్రేడింగ్ కంపెనీ, 9, బ్యాంకర్స్ రోడ్, మద్రాసు-2. వారిలో సంప్రదించండి.

ప్రకటన

1963 సంవత్సరమున మాతవంగా స్థాపించబడ్డ జమ్షెడ్పూర్ ఆంధ్ర నాగవంశ సంఘ ఆధ్వర్యమున శ్రీ బుగత నారాయణరావుగారు సంఘ సభ్యులకు లేదీ 27–8–63 న విందు (భోజనము) ఏర్పాటుచేసిరి. ఈ సందర్భములో సంఘ అధ్యక్షులగు శ్రీ బుగత అప్పలస్వామి నాయుడుగారికి ఘనమైన సన్మానము చేసిరి. ఈ సభసమయంలో సంఘ సభ్యులు వీనస్మంది నాగవంశస్థుల పురోభివృద్ధికి తగు సౌకర్యాలు కలుగుటకు తీర్మానించుకొనిరి. వివరములకు : శ్రీ యెక్క అప్పలస్వామి : జమ్షెడ్ పూర్ ఆంధ్ర నాగవంశ సంఘం, బి.ఎ. స్వామి నాయుడు (అధ్యక్షులు). ఆఫీసు : స్టేషన్ రోడ్, జగ్లాలాయి (జోస్), తాతానగరం.

వైద్య గ్రంథము

శిశువు – శిశురక్షణ : ఇందు శిశువ్యాధులు ఆరోగ్య ఆహారనియోగములు, చికిత్సలు, అంగ్ల, ఆయుర్వేద హోమ్యోపతులందు తెల్పబడెను. వి.పి.పి.లో రు. 2–30. డా॥ వి. సత్యారావు, LIM., కె. కోటపాడు, విశాఖజిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
నోటిఫికేషన్

CR No. 18097/EX/63-1(1)/4-9-63

ఈ నోటీసుద్వారా యావన్మందికి తెలియపరచునదేమనగా కొబ్బరిచెట్లనుండి తీపికల్లు గీచుకొనే హక్కును ప్రభుత్వము మంజూరు చేసి, ఉత్తర్వులు జారీ చేసినందున తేది 1–10–1963 నుండి 30–9–1964 వరకు నెల్లూరు మరియు చిత్తూరు జిల్లాలలో తీపి కల్లు (నీరా) షాపుల నిర్వహణ హక్కులు నెల్లూరు, చిత్తూరు జిల్లా కలెక్టర్లచే గాని లేక వారి పరోక్షమున వారిచే నియమింపబడినవారిచే గాని, యీ క్రింద ఆయా జిల్లాలకు యెదురుగా తెలిపిన తేదీలలో ఉ॥ 11 గంటలకు వరల వేలములు వేయబడునని తెలుపబడినది.

నెల్లూరు జిల్లా : 1963 సెప్టెంబరు 10, 11 తేదీలు.

చిత్తూరు జిల్లా : 1963 సెప్టెంబరు 13, 14 తేదీలు.

2. ఈ ప్రకటన మూలముగా, లోగడ చిత్తూరు, నెల్లూరు జిల్లాల కలెక్టర్లచే జరుపబడిన నీరా దుకాణముం వేలములు అన్నీ రద్దు చేయడమైనవి.

3. షాపులు తెరువవలసిన స్థలముల వివరములు, పాటలో పాల్గొనదలచినవారు అనుసరించవలసియున్న విధులు వగైరాలు నెల్లూరు చిత్తూరు కలెక్టర్లు, ది డి.సి. (ఎక్సైజ్ ప్రొ) గుంటూరు, సదరు జిల్లాల రెవిన్యూడివిజనల్ ఆఫీసర్లు, నెల్లూరు, చిత్తూరు డిస్ట్రిక్టు ప్రొహిబిషన్ ఆఫీసర్లు సదరు జిల్లాల తహసీలుదార్లు వీర్ల కార్యాలయము అన్నింటిలో లభించును. కావలసిన వివరములు పై ఆఫీసులో దేనినుండియైనను ఆఫీసు పని దినములలో పని వేళలలో తెలుసుకొనవచ్చును.

తమిషనరు,
ప్రొహిబిషన్, రెవిన్యూ బోర్డు ఆఫీసు,
ఎక్సైజ్ & ప్రొహిబిషన్, హైదరాబాద్, ఎ.పి.

ది ఎమ్మిగనూరు స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు : డోర్ నెం. 326/1 ఎమ్మిగనూరు (ఆదోనిఆర్.ఎస్) కర్నూలు జి॥

నోటీసు

ఎమ్మిగనూరు నందలి కంపెనీ రిజిస్టర్డు ఆఫీసులో 1963 సెప్టెంబరు 18 వ తేదీ మ॥ 3 గంటలకు జరుపబడు కంపెనీ ప్రథమ వార్షిక సర్వసభ్య సమావేశములో, ఈ క్రింది వారిని కంపెనీ డైరెక్టర్ల ఆఫీసునకు అభ్యర్థులుగా ప్రతిపాదిస్తే నుద్దేశించియున్నామని కంపెనీయొక్క సభ్యులలో కొందరినుండి 1956 కంపెనీల చట్టము 257 సెక్షన్ ప్రకారము నోటీసు అందినదని కంపెనీసభ్యులకందరికి యీ నోటీసుద్వారా తెలియపర్చడమైనది.

1. శ్రీ ఎం. సోమప్ప
2. శ్రీ జి. ఇందర్‌చంద్
3. శ్రీ టి. ఎస్. సుందరం
4. శ్రీ బి. పి. శేషారెడ్డి

ఫార్ ది ఎమ్మిగనూరు స్పిన్నింగ్ మిల్స్ లిమి,
పర్ ప్రో ఎం. జి. ఏజన్సీస్,
ఎమ్మిగనూరు 3–9–63. } ఎం. రామన్న, మేనేజింగ్ పార్ట్నర్, మేనేజింగ్ ఏజన్సీస్.

పశువుల వేలము నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

22–9–63వ తేదీన ఉదయం గం॥ 10 లకు ఏలూరు పశువుల ఆసుపత్రి ఆవరణలో వెనవేగి ప్రభుత్వ పాడి పశువుల అభివృద్ధి కేంద్రమునకు సంబంధించిన 12 పశువులు (ముర్రాజాతి గేదెలు–5, ముర్రా పోతుదూడలు 2, పెయ్యి దూడలు 3, ఒంగోలు ఆవులు–2) బహిరంగముగా వేలము వేయబడును. సదరు వేలమునందు పాల్గొనువారు వేలము ప్రారంభించుటకు ముందు రు. 100 లు (నూరు రూపాయిలు) సదరు డిపాజిట్టు చెల్లించి వేలమునందు పాల్గొనవలెను. డిపాజిట్టు చెల్లించనివారు వేలమునందు పాల్గొనుటకు అర్హులుకారు. సదరు డిపాజిట్టు వేలము పూర్తి అయిన పిదప వేలములో గెలుపొందని వారికి వాపసుచేయబడును. వేలము షరతులు యితర వివరములు వెనవేగి కేటిల్ – కం – డైరీఫారము సూపరింటెండెంటుగారి నుండి తెలుసుకొనవచ్చును. పశువుల వేలము సమ్ముఖ ఆక్షుకను పన్ను అధికారి.

సి. గాంధీదాస్, సూపరింటెండెంటు.
కేటిల్–కం–డైరీఫారము, వెనవేగి.

వర్గ ప్రకటనలు

మీ వ్యాపారాభివృద్ధికి ఏజెంట్లు కావలసినా, భాగస్థులు కావలసినా; మీరు సరుకులు, స్థలాలు, పొలాలు, యంత్రాలు, పశువులు వగైరా విక్రయింపదలచినా; వేలం వేయదలచినా; కొనదలచినా; దురదృష్టవశాత్తు మీ రికార్డు, పశువులు, పిల్లలు వగైరా కనుబడకుండాపోయినా; అద్దెలకు యిండ్లు, స్థలాలు కావలసినా; మరణ వార్తలు గాని, శుభవార్తలు గాని వేయ దలచినా; పత్రికాముఖమున బంధుమిత్రులకు కృతజ్ఞత తెలుప దలచినా, పిలుపు అందజేయ గోరినా, ఆంధ్రపత్రిక లో వర్గ ప్రకటనల క్రింద ప్రకటించండి.

లైను ఒకటికి ఛార్జీ ... రు. 1-25
కనీసపు ఛార్జీ ... రు. 5-00

వివరములకు :
అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్,
ఆంధ్ర పత్రిక, మద్రాసు–1.

దక్షిణ రైల్వే
నోటీసు

నిడుబ్రోలునందు వార్ఫేజి ఛార్జీలు పెంచబడు విషయము -

1963 అక్టోబరు 1–వ తేదీనుండి స్టేషన్ విడుదలనట్టియు, స్టేషనుచేరునట్టియు యిరువైపులకు చెందిన గూడ్సు రాకపోకలమీద వార్ఫేజి విధింపు చార్జీలు నిడుబ్రోలు స్టేషనుయందు యీ క్రింది రేట్లప్రకారము మార్పు చేయబడును.

వివరములు	50 కిలోగ్రాములు లేక 50 కిలోగ్రాముంలో భాగమునకు
(1) ఉచితముగా యివ్వబడుకాలము తరువాత మొదటి 24 గంటలకు, లేక అందులోని భాగమునకు ...	9 న. పైసలు
(2) అటుపైన ప్రతి 48 గంటలకు లేక అందులోని భాగమునకు ...	13 న. పైసలు ప్రతి 24 గం. లేక అందులోనిభాగమునకు
(3) అటుపిమ్మట ప్రతి 24 గంటలకు దానిపైన	17 నయాపైసలు

ఆదివారములు, రిజిస్ట్రీ దినము, స్వాతంత్ర్య దినము యీ దినములు, వార్ఫేజికి ఉచిత కాలములుగా, వార్ఫేజిగాని రెంటకట్టునప్పుడు, కలపదినములు గూడ పరిగణించి లెక్కలో తీసికొనబడవు.

మద్రాసు, 4–9–63 | చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, సెప్టెంబర్ 9: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజి, హైదరాబాదు.

వరంగల్ సూపర్ ఫైన్	
1. నున్నబియ్యం	64/76
2. దొడ్డుబియ్యం	52/54
3. అక్కుళ్ళుబియ్యం	56/60
4. నంబరు 19 బియ్యం	52/58
5. గొట్టిబియ్యం	
6. నెం. 24 బియ్యం	
7. ఎస్. క. కే. బియ్యం	
8. కనుమ బియ్యం	
9. కె. 12 బియ్యం	
11. తెల్ల జొన్నలు	40/44
12. దాప్టి జొన్నలు	29/36
13. పచ్చ జొన్నలు	32/34
14. పసుపు	138/146
15. కందులు	70/75.75
16. ఎర్రకందులు	60/70
17. పెసలు	38/43.25
18. మినుములు	64/68
20. శనగలు	45/50
21. ఉలవలు	30
22. బెల్లము	116/128
23. మిర్చి	140/258
24. చింతపండు	30/80
25. ఉల్లిగడ్డ	25/29
26. గోధుమలు	58/67
28. కుక్క గోధుమలు	52/53
29. కనుమలు	47/49
30. నువ్వులు	85/90
31. ఇలాతి పలుకు చిన్నవి	81/90
32. ఇలాతి పప్పు పెద్దది	112/115
33. ఆముదాలు	58/60
34. పత్తి గింజలు	35/00
35. నూనె	19.50
36. పెద్ద కందిపప్పు	93/96
37. చిన్న కందిపప్పు	85/87
38. పెసరపప్పు	85/88
39. శనగ పప్పు	58/59
40. సీన శనగ పప్పు	54/60
41. మినపప్పు	74/75
42. లంక పప్పు	48/54
43. ధనియాలు	

వెండిమార్కెట్

హైదరాబాద్, సెప్టెంబర్ 9: నముద్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, పోస్ నంబరు 4890.

1. వెండి 1కిలోగ్రాము రు. 232–00
2. వెండి 10 గ్రాములు రు. 2–35

మద్రాస్ మార్కెట్
వెండి ధరలు

మద్రాసు, సెప్టెంబర్ 9 :

వెండి కిలోగ్రాం	రు. 235.00
వెండి (చిల్లరధర) (10 గ్రామ్‌లకు)	రు.2.40

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా

(100 కిలోగ్రాములు) రెడీ	రు 180.00

వేరుశెనగ పిండి

(72 కిలోగ్రాముల బస్తా)	రు. 31.50

ఆముదం

(100 కిలో గ్రాం) తిరువత్తూరు	రు. 143

వేరుశెనగకాయలు

(మేలురకం పంట 80 కిలోగ్రాం)

బోల్డు	82–00
సుపీరియర్	84–00
శీతకాలపు పంట	81–00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)

క్విలన్ యం. యస్.	రు. 52–50
ఆలోస్	రు. 51.25
రాజా	రు. 51.25

మధురై, సెప్టెంబర్ 9 : నిన్న ఇచటికి సుమారు 19 మైళ్ళదూరంలో ఉన్న పూంతి – తిరువేవనం రోడ్డుపై ఇటుకలను ఏనుకునివెళ్తున్న ఒకలారీకి ప్రమాదం సంభవించగా ఒకవ్యక్తి మరణించాడు, 5 గురు గాయపడ్డారు.

ప్రపంచ ఆహార, వ్యవసాయ సమితివారు ప్రపంచ బాలల ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రత్యేకంగా కృషిచేస్తున్నారు. సారాకలో అర్జెంటినాలోవున్న ఇలాంటి బాలల సహాయార్థం ప్రత్యేక కార్యక్రమాలు అమలుజరుపుతున్నారు.

డాక్టర్ గరికపాటి రాజారావు మృతి

మద్రాసు, సెప్టెంబర్ 9 : భారత పీపుల్సు థియేటర్స్ అసోసియేషన్ ఆంధ్రశాఖ అర్గనైజరు, డైరెక్టరు డాక్టర్ గరికపాటి రాజారావుగారు హృద్రోగంవల్ల జనరల్ ఆసుపత్రిలో నిన్న సాయంకాలం 4½ గంటలకు కాలధర్మంచెందారు. వీరి వయస్సు 49. భార్య ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె వున్నారు. నేటి ఉదయం జరిగిన అంత్యక్రియలలో మద్రాసులోని సినిమా ప్రముఖులు, సహచరులు పెక్కుమంది పాల్గొన్నారు. 10 వ తేదీ (మంగళవారం) సాయంకాలం 6 గంటలకు టి. నగర్‌లోని సోషల్ అండ్ కల్చరల్ క్లబ్బులో శ్రీ ఎ. భీమసింగ్ అధ్యక్షతన సానుభూతిసభ జరుగుతుంది.

డాక్టర్ రాజారావు స్వస్థలం రాజమండ్రి. ప్రజానాట్యమండలిని స్థాపించి, దానికి డైరెక్టరుగావుండి, పెక్కు నాటకాలను ప్రదర్శించి అసేకమంది నటీనటులకు చక్కని శిక్షణ ఇచ్చారు. "పుట్టిల్లు" చిత్రానికి డైరెక్టరుగా వున్నారు. కోరంబాకంలో నాగార్జున క్లినిక్‌ను స్థాపించి, పేదలకు ఉచిత చికిత్సచేస్తూ, సాంఘికసేవకులుగా కూడా ప్రసిద్ధిపొందారు.

పార మెంటుభవనంలో ఆయుధ ప్రదర్శనం
ఆయుధోత్పత్తి ఫ్యాక్టరీలు ఉత్పత్తిచేసిన ఆయుధాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: ఆయుధోత్పత్తి కర్మాగారాలలో ఉత్పత్తిచేసిన కొన్ని ఆయుధాలను పరికరాలను పార్లమెంటు భవనంలో ప్రదర్శిస్తున్నారు.

ఈ ప్రదర్శనంవల్ల ఆయుధోత్పత్తిఫ్యాక్టరీలలో ఎటువంటి ఆయుధాలు తయారవుతున్నాయో తెలియజెప్పటానికి ఉద్దేశిస్తున్నారు. దీనిని పార్లమెంటుసభ్యుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేశారు. పదంస్థలలో ఇషాపూర్‌ఫాక్టరీలో 9 నెలల స్వల్పవ్యవధిలో తయారుచేసిన సెమి–ఆటోమేటిక్ రైఫిల్, 120 ఎం. ఎం. బ్రాంట్ మోర్టార్, టాంకును ధ్వంసంచేసే తుపాకీ, 1000 పౌన్లు బరువుకల ప్రేలుడుబాంబు ముగ్గురునని ప్రదర్శించబడ్డాయి. ఇవి ఇటీవల ఉత్పత్తియైన ఆయుధాలు.

మందులో ఉపయోగించే పరికరాల నమూనాలనుకూడా ప్రదర్శించారు. వాటిలో ఉన్నత పదేశంలో ఉపయోగించే చిన్నగుడారం, నిద్రకు ఉపయోగించే నంచి మున గునవి ఉన్నాయి. పైనికుల బహారాలకి సంబంధించిన ఇటీవలి పరిశోధనలో మూడు నెలపాటు చెడిపోకుండా నిలఉండే పపాతీలు, నిప్పుడుడటానికి నీరు లేకుండా చేసిన వండిన అన్నం ఉన్నాయి. ప్రదర్శనం ఏర్పాటైన హాలులో సరఫరాకు ఉపయోగించే 60 అడుగుల ఎత్తు గాలి గుమ్మటాన్ని కప్పుకు ప్రేలడగట్టారు.

కేంద్ర ఆరోగ్య శాసనం అవసరం
స్థానికపాలనమండలి సిఫార్సు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: కేంద్ర ప్రభుత్వం ఒక ఆరోగ్య శాసనాన్ని తీసుకుని రావటానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా స్థానిక స్వయంపాలన తాలూకు కేంద్ర సంఘం ఆరోగ్య మంత్రిత్వశాఖను కోరింది.

సంఘం నిన్న ఇచట సమావేశ మయింది. రాష్ట్రాల శాసన సభలు పార్లమెంటు ఈ చట్టాన్ని ప్రవేశ పెట్టటానికి అనుమతి నిచ్చే తీర్మానాలు చేసుకోవాలని సంఘం కోరింది.

ఆహార కల్తీని నిరోధించే కార్యక్రమం క్రింద చతుర్థ ప్రణాళికలో ఆహార వస్తువులను పరిశీలించే ప్రయోగశాలలను వెలకొల్పాలని, అందుకు కేంద్రం ఒక పథకాన్ని ప్రవేశ పెట్టాలని సంఘ సభ్యులు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖను కోరారు. పురపాలక, జిల్లా, ప్రాంతీయ స్థాయిలో అధునిక పరికరాలతో కూడిన ప్రయోగశాలలను వెలకొల్పాలని కూడా వారు సూచించారు. ఆహార కల్తీనిరోధక చట్టం బాగా పనిచేయాలంటే ఎక్కువ లక్షణాలు కలిగిన ఇన్‌స్పెక్టర్లను నియమించాలని వారికి ఎక్కువ జీతాలను ఇవ్వాలని వారు సూచించారు.

పట్టణాలలోని స్థానిక సంస్థల ఆర్థిక సాధన సంపత్తిని ఎక్కువ చేసి సమస్యను పరిశీలించటానికి సంఘం క్రింద పేర్కొన్న మంత్రుల సంఘాన్ని నియమించింది. అత్యవసర పరిస్థితివల్ల ఆ సంఘం ఇంత వరకు పనిచేయలేక పోయింది. ఇప్పుడు దానిని పునరుద్ధరించారు. మంత్రుల సంఘం డిశంబరు 31, 1963 నాటికి తన పరిశీలనను పూర్తి చేయాలి.

పాటశాల ఆరోగ్య సేవలను విస్తరించాలని వాటిని సర్వరం అమలులో పెట్టాలని సభ్యులు సూచించారు.

కెన్యా-భారత్ రెండవ హాకీ
టెస్ట్ 'డ్రా': ఫార్వర్డ్‌ల ప్రజ్ఞ

నైరోబీ, సెప్టెంబర్ 8; భారత్ కెన్యా రెండవ టెస్ట్ హాకీ పోటీ ఎటూ గోలు కాకుండా "డ్రా" గా అంతమైనది. ఆటగతి బట్టి భారతీయులు గెలువవలసిందికాని కెన్యా గోల్ కీపర్ సౌడీ జార్జి అద్భుత ప్రజ్ఞచూపి పెక్కు ఖరారు గోలులో నివారించినందున ఆ భాగ్యం లభించలేదు.

నిన్న మొదటి టెస్ట్ మ్యాచీలో భారతీయులు 1–2 గోలులతో ఓడిపోయినారు.

మొదటి టెస్టులో పాల్గొన్న పాట్రిక్ బదులు ఉద్దవ్‌సింగ్, క్రిస్టీబదులు లక్ష్మణ్ రెండవ టెస్టులో పాల్గొన్నారు.

నేటి మ్యాచీలో హర్బీందర్‌సింగ్ ఎదుటి పక్షానికి బెదురుపుట్టించారుకాని కెన్యావారు వెంటనే ఆయన్ను కాపుకాసినందున ధాటీగా వెళ్లలేకపోయారు. కొద్ది సందర్భాలలోపల్గోలు చెయ్యబోగా కెన్యా గోల్‌కీపర్ జార్జి మెళకువవల్ల అది ఫలించలేదు.

చివరి 10 నిమిషాలలో మహోద్ధతంగా విజృంభించారు. కాని జార్జి, కోటలా నిలచి గోలు కానివ్వలేదు.

భారత ఫార్వర్డ్‌లలో ఉద్దవ్‌సింగ్ హర్బీందర్, పీటర్, జోగిందర్ మిక్కిలి ప్రతిభావంతంగా ఆడినారు.

ఒసూనా అమెరికా టైటిల్ ఫ్రోలింగ్‌పై గెలుపు

రెస్టెహిల్సా న్యూయార్కు, సెప్టెంబరు 9: ఫ్రోలింగ్‌ను (అమెరికా) 7–5, 6–4, 6–2 గేములతో ఓడించడంద్వారా మెక్సికన్ మేటి ఆటగాడు ఆర్.పాచ్. ఒసూనా అమెరికా జాతీయ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ నిన్న సాధించారు.

నిన్న శ్రీ ఫ్రోలింగ్ ఆర్. బార్నెట్‌ను (బ్రిటన్) ఓడించి ఫైనల్స్‌కు చేరుకొన్నారు.

ఫ్రోలింగ్ – ఒసూనా మ్యాచి గంటసేపు సాగింది. అమెరికను సర్వీసు స్థిరంగా పటిష్ఠముగా వున్నది. ఫోర్‌హ్యాండ్ డ్రైవ్‌లో శక్తి యుక్తి తొంగిచూచినవి.

రహీం కుటుంబానికి ఢిల్లీ విరాళం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8: ఫుట్‌బాల్ శిక్షకుడు (స్వర్గీయ) ఎస్. ఎ. రహీంయొక్క కుటుంబానికి 1001 రూపాయల విరాళం పంపేందుకు ఢిల్లీ ఫుట్‌బాల్ సంఘం నిర్ణయించింది.

రజన్‌జీత్ షీల్డ్ ఫుట్‌బాల్ టోర్నమెంటుపై వసూలైన మొత్తంలో ముందు 2500 రూపాయలు జాతీయ రక్షణనిధికి విరాళంగా యిచ్చేందుకుకూడా తీర్మానించింది.

లాయన్స్‌కు వి. వి. నాయుడు ప్రయాణం

బెంగుళూరు, సెప్టెంబర్ 8: ప్రముఖ శిక్షకుడు, అంతర్జాతీయ గ్రేడు రిఫరీ, తన రోజులలో మేటి హాకీ ఆటగాడు అయిన శ్రీ వి. వి. నాయుడు సెప్టెంబర్ 28 వ తేదీనుంచి లాయన్సులో (ప్రాన్సు) జరిగే అంతర్జాతీయ టోర్నమెంటులో రిఫరీగా వ్యవహరించుటకు ఆహ్వానించబడినారు.

4 బస్తాల చక్కెర స్వాధీనం

హైదరాబాద్, సెప్టెంబర్ 7: పెద్దపల్లికి లారీగా రవాణా చేయబడుతుండగా బేగం బజారులో 4 బస్తాల చక్కెరను కలెక్టరు కార్యాలయాధికారులు స్వాధీనం చేసుకున్నారు. కలెక్టరు, తదితర అధికారులు లారీని పట్టుకున్న స్థలానికివెళ్లి, దర్యాప్తు నిమిత్తము ఈ కేసును పోలీసులకు అప్పగించారు చెక్కెర గిడ్డంగిని మూసివేసి సీలు వేశారు కొన్ని అంగళ్లను సోదాచేసినట్లు తెలుస్తున్నది.

వకీలు మిస్ లిల్లీ రిట్ పిటిషన్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: సుప్రీంకోర్టు జరిపే పరీక్షలో ఉత్తీర్ణులైతేనే తప్ప ఏ వకీలు సుప్రీంకోర్టులో వకీలుగా పనిచేయటానికి వీలు లేదనే నియమం చెల్లనేరదంటూ వకీలు మిస్ లిల్లీ థామస్ రిట్ పిటిషన్ పెట్టుకున్నారు. దానిని విచారించటానికి నేడు సుప్రీంకోర్టు అంగీకరించింది.

కనీసం 5 ఏళ్ళపాటు న్యాయవాది వృత్తిలో ఉండి సుప్రీంకోర్టు జరిపే వ్రాతపరీక్షలో ఉత్తీర్ణతను పొందితేతప్ప అటార్నీ తప్ప ఏ వకీలు సుప్రీంకోర్టు రికార్డులో వకీలుగా నమోదు కాజాలరనేది సుప్రీంకోర్టు నిబంధనలలోని 16 వ నియమం.

మిసెస్ థామస్ మద్రాసు విశ్వ విద్యాలయం పట్టభద్రురాలు. మద్రాసు హైకోర్టు వకీలుగా నేరటానికి ఆమె మద్రాసు న్యాయవాదుల సంఘం జరిపిన పరీక్షలో ఉత్తీర్ణతను పొందారు.

న్యాయవాదుల చట్టం క్రింద తాను సుప్రీంకోర్టుతో సహా ఏ కోర్టులోనైనా వకీలుగా పని చేయవచ్చునని ఆమె వాదం. సుప్రీంకోర్టు నియమం తన హక్కును భంగపరచుచున్నదని తెల్పుతూ ఆమె ఈ నియమాన్ని రద్దు చేయాలని కోరుతున్నారు.

ఆకాశవాణి

బుధవారం, సెప్టెంబరు 11

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6–30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ 6–45 భక్తిరంజని : మేలుకొలుపులు 6–55 సూక్తి ముక్తావళి 7–15 కె. ప్రమీల 7–45 అందదాస్ ఆస్టే : ఖయాల్ 8–15 భక్తి పాటలు శారదా శ్రీనివాస్, బృందం 8–30 ఎస్. ఎస్. శ్రీనివాస్: వేణువు 9–00 ప్రసారసమాప్తి.

మ॥ 11–30 ఉన్నత పాఠశాలంకు అత్యవసర పరిస్థితిలో మన కర్తవ్యము 12–10 ఉన్నత పాఠశాలలకు 12–30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1–00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమం 1–30 తనిష్టుక్ హిందీ: ఖయాల్ 1–40 హిం. వా. 2–00 బిరెలె 2–10 ఉ.వా. 2–20 బిరెలె 2–30 ప్రసార సమాప్తి.

సా॥ 6–00 స్థానిక ప్రకటనలు 6–05

ఉప్పుడు బియ్యం తయారీకి ప్రోత్సాహం
రాష్ట్రాలకు కేంద్రం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: సహకార బియ్యం మిల్లులలో ఉప్పుడుబియ్యం తయారీని ప్రోత్సహించవలసిందిని కేంద్ర సమాజాభివృద్ధి సహకారశాఖ, రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

ఈ సందర్భంలో కేంద్ర ఆహార పరిశోధనా సంస్థ ఉప్పుడుబియ్యం తయారీకి మేలురకం పద్ధతి నొకటి ప్రవేశపెడుతూ రూపొందించిన పథకాన్ని రాష్ట్రాలకు అందజెయ్యటం జరిగిందని నేడు విడుదలైన ప్రకటనను పేర్కొన్నది:

ఈ మేలురకం పద్ధతి ఆనుసరించవలసిందిగా బియ్యం మిల్లులను ప్రోత్సహించే నిమిత్తం, ఉప్పుడుబియ్యం పథకాన్ని, రాష్ట్ర ప్రణాళికల ఉపలోరాల పథకంక్రింద ఆర్థిక సహాయం చేసేందుకు రాష్ట్రప్రణాళికలో చేర్చటం జరిగింది. ఉప్పుడుబియ్యం తయారు చేసే బియ్యంమిల్లులకు అవృత, అనావృత ఖర్చులక్రింద అయ్యే డబ్బులలో 50% వరకూ విరాళాలరూపంలో ఇస్తారు.

ఉప్పుడు బియ్యం తయారీకి కనుగొన్న కొత్తపద్ధతిని ప్రచారంలోకి తెచ్చేందుకు ప్రదర్శక విభాగాలు నెలకొల్పాలికూడా సంకల్పించారు. ఇలాంటి ప్రదర్శక విభాగాలు పథకానుగా సహకార బియ్యం మిల్లులలో ఏర్పాటు అవుతాయి. వీటికయ్యే అవృత, అనావృత ఖర్చులలో 50% డబ్బు కేంద్ర ప్రభుత్వం విరాళంగా ఇస్తుంది.

ఉప్పుడు బియ్యం తయారుచెయ్యటం మన దేశానికేమీ కొత్తకాదు. ఇది పూర్వకాలం నుంచీ చేస్తున్నదనే, ఎరి ధాన్యాన్ని వీటిలో నాని, ఉడకబెట్టి ఎండవేస్తారు. ఆ తరువాత మరపట్టిస్తారు. దీనివల్ల గింజవిరగటం తగ్గి ఎక్కువపంట దక్కుతుంది. పైపెచ్చు ఉప్పుడు బియ్యం ఎక్కువకాలం నిల్వచేయవచ్చు కూడాను.

ఇప్పుడు కనుగొన్న కొత్తపద్ధతి సమసరించి తతంలోకంటే శ్రమంగాను, తక్కువ ఖర్చుతోనూ ఉప్పుడు బియ్యం తయారు చెయ్యవచ్చునని నిపుణులు భావిస్తున్నారు.

మద్రాసు వార్తలు

కేంద్ర కార్యాలయాలు: నగరంలో కొత్త భవనం

మదరాస్, సెప్టెంబర్ 8: నగరంలో వివిధప్రాంతాల్లోను అద్దెగృహాల్లో పని చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు రు. 86 లక్షల ఖర్చుతో ఏడంతస్తుల భవనాన్ని నిర్మిస్తారు. నుంగంబాక్కంలో కేంద్ర పబ్లిక్‌వర్క్స్‌శాఖ కార్యాలయం పక్కన హడ్స్ రోడ్డులో యీ భవనం తయారవుతుంది.

దీనికోసం 3½ ఎకరాల స్థలం సేకరించబడ్డది. ఈ భవన నిర్మాణం మూడేళ్ళలో పూర్తి కావచ్చునని తెలుస్తున్నది.

ప్రయాణీకుణ్ణి వెనుకనం చేసిన డ్రైవరు అరెస్టు

మదరాస్, సెప్టెంబర్ 8: పాండిబజార్ వెళ్ళవలసిఉన్న ఒక వృద్ధ ప్రయాణీకుణ్ణి మోసగించిని అభియోగంలో మదరాస్ స్టేట్ ట్రాన్స్‌పోర్టులో డ్రైవరుగా పని చేస్తున్న సంజీవి అనే వ్యక్తిని పోలీసులు క్రిందటి బుధవారంనాడు అరెస్టుచేశారు.

పాండిబజార్‌కి చెందిన అర్జునస్వామి,–67 ఏళ్ల వయస్సు–తనవద్ద ఉన్న డబ్బును యిద్దరు వ్యక్తులు అపహరించగా, తన చేతిగడియారాన్ని పెట్టుకొని తనకు ఒక టికెట్టు కొనవలసినదిగా ఒక పైవ్రైవేటు బస్‌డ్రైవరును కోరాడు. ఈ ఉభయులు మాట్లాడుకుంటూ ఉండగా సంజీవి నన్ను ఆ గడియారాన్ని తీసుకొని జనంలో అదృశ్యమైపోయాడు.

దక్షిణాది ట్రుంకురోడ్డు విస్తరణ

మదరాస్, సెప్టెంబర్ 8 : దక్షిణాదినగల ట్రుంకురోడ్డును

ఢిల్లీలోని పాక్ దౌత్య సిబ్బంది విద్రోహ చర్య

భారత్ సూచనపై నల్గురి ఉపసంహారం : కరాచీలోని సిబ్బందిపై ప్రత్యారోపణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8

గూఢచారి కార్యకలాపాలు సాగిస్తున్నారన్న సంగతి బయట పడగా, ఇక్కడి పాకిస్తాన్ హైకమీషనర్ కార్యాలయ సిబ్బందిలో ముగ్గురు నిన్న స్వదేశం వెళ్ళిపోయారు. మరొకరు ఒకటి రెండు రోజులలో వెళ్ళిపోతారని తెలిసింది.

కరాచీలోని భారత హైకమీషనరు కార్యాలయం సిబ్బంది నలుగురు అక్కడ గూఢచారి కార్యకలాపాలు జరుపుతున్నట్లు బయటపడిందనీ కనుక వెంటనే ఆ నలుగురినీ వెనక్కి పంపించవలసిందనీ పాక్ ప్రభుత్వం నేటి సాయంత్రం అక్కడి భారత హైకమీషనర్‌ని కోరింది.

ఢిల్లీనుంచి వెళ్ళిపోయిన పాకిస్తానీ దౌత్యులు: హైకమీషనరు వైమానిక సలహాదారు యిం:క్క పెర్సనల్ అసిస్టెంటు, ఛపర్, ఒక బంట్రోతు. ఈముగ్గురినీ ఢిల్లీ పోలీసులు ఈ నెల 3 వ తేదీన ఒక భారతీయునితోపాటు అరెస్టు చేశారు. అరెస్టు అయిన సమయంలో వీరు అత్యంత రహస్యమైనవి గానించబడిన సైనిక పత్రాలను కొన్నిటిని ఆ భారతీయునికి నగదు చేయుటానికి యత్నిస్తున్నారు.

తర్వాత పోలీసులు ప్రశ్నించినప్పుడు ఈ ముగ్గురూకూడా ఆ పత్రాలను తమకు తమ వైమానికసలహాదారు ఇచ్చారనీ వాటిని ఆ భారతీయునికి ఇవ్వవలసిందిగా చెప్పారనీ ఒప్పుకొన్నారు.ఆభారతీయునివద్దనుంచే ఆ పత్రాలు తమవైమానిక సలహాదారుకు అందినవని కూడా చెప్పారు.

పాక్ హైకమీషనరు కార్యాలయ ప్రథమ కార్యదర్శి ఈ ముగ్గురినీ గుర్తించినమీటు పోలీసులు వారిని ఆ రాత్రే విడిపెట్టారు. వారితో పాటు అరెస్టు చేయబడిన భారతీయుణ్ణి నిర్బంధంలో వుంచారు.

5. వ తేదీ మధ్యాహ్నం భారత విదేశవ్యవహారాల కార్యదర్శి పాకిస్తాన్ హైకమీషనరును కలుసుకొని ఈ ఉదంతం గురించి తెలిపి భారతీయునిపై ప్రభుత్వం కేసుపెడుతున్నారనీ, ఈ ముగ్గురూ వైమానిక సలహాదారూ గూఢచారి కార్యకలాపాలు సాగించారనే విషయాన్ని లాంఛనంగా హైకమీషనరు దృష్టికితీసుకు రామన్నారని తెలియజేశారు.

అటువంటిది జరగకముందే ఆ నలుగురినీ స్వదేశం పంపించటం తమ ప్రభుత్వ అభీష్టమనికూడా అయన తెలియజేశారు.

అంతట ఈ విషయాన్ని అయిదారురోజుల పాటు బయటపెట్టవద్దనీ, అలాగా తాము తమ ప్రభుత్వంనుంచి ఆజ్ఞలను పొందుతాననీ ఆ హైకమీషనరు కోరారు.

7 వ తేదీన ఆముగ్గురూ పాకిస్తాన్ వెళ్ళిపోయారు. ఆనంగతిని పాక్ హైకమీషనరు కార్యాలయం మన విదేశీ వ్యవహారాలశాఖకు తెలియజేసింది.

నేడు పాక్ హైకమీషనరు విదేశీ వ్యవహారాలశాఖ కార్యదర్శిని కలుసుకొని తమ వైమానిక సలహాదారుకు విదేశంనుంచి ఒకబంగీమస్తుందనీ, అది వచ్చేసరికి అయిన అక్కడ వుండరు కనుక అది తమ కార్యాయానికి ఇవ్వబడేటట్లు చూడవలసిందనీ, దానిని తాము అయనకు పంపుతాననీ చెప్పారట.

ఇదంగా జరిగిన తర్వాత నే కరాచీలోని భారత హైకమీషనర్ కార్యాలయ సిబ్బందిపై ఆ ప్రభుత్వం నేటి సాయంకాల 5 గంటలకు గూఢచారి కార్యకలాపాల ఆరోపణ చేయటం సమర్థనీయం. ఆ ఆరోపణకూడా నలుగురు ఉద్యోగులపై నే కావటం, అందులో నూ అక్కడి వైమానిక సలహాదారు గ్రూప్‌కెప్టెన్ పి. పి. పావార్ ఒకరు కావటం మరీ ముఖ్యంగా గమనించవలసిన విషయం.

ఈ సందర్భంలో పాక్ ప్రభుత్వం చేసిన ప్రకటన రకరకాలుగావుంది. శ్రీ పావార్, భారత హైకమీషనరు కార్యాలయ సిబ్బందిలో సార్జెంట్ కుంకర్ణి, శ్రీ ఇందర్‌సేన్, శ్రీ భరత్‌చాంద్ ఇక్కడ పెద్దఎత్తున గూఢచారి కార్యకలాపాలు సాగిస్తున్నారన్న సంగతి మూడువారాలక్రితం, పాక్ సామానదళంలో ఇరవైకు ఉద్యోగిగావున్న ఒకరిని అరెస్టు చేయగా తెలిసింది. ఆ ఉద్యోగిపై ప్రభుత్వ రహస్యాల చట్టంప్రకారం నేరం ఆరోపించబడింది. ఆఉద్యోగి ఒక న్యాయమూర్తిముందు తనరప్పిదాన్ని ఒప్పుకొన్నాడు. గ్రూప్‌కెప్టెన్ పావార్ పెద్ద గూఢచారిదళాన్ని నడుపుతున్నట్లు ఆ ఉద్యోగి ఒప్పుకోవడం జూన్నాలం తిరుగులేనిరీతిగా నిరూపించింది. ఇందుకుకావలసినంత సాక్ష్యం కూడా అధికారులవద్ద వుంది.

భారతీయ ఫిలిం ప్రదర్శనానికి ఆహ్వానించబడి వెళ్ళటంద్వారా పాక్‌ఉద్యోగికి గ్రూప్ కెప్టెన్ పావార్ పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం క్రమంగా దోస్తీగా పరిణమించి, అతడు శ్రీ పావార్‌కు అత్యంత రహస్యమైన పత్రాలను అందజేసేవరకూ వెళ్లింది. అతడు ఆ కాగితాలను అందజేస్తూవుండగానే పట్టుకోవటమైంది. అప్పుడు దొరికిన వాటాలో రహస్య పత్రాలు చాలా వున్నాయి.

పాకిస్తాన్ రేడియోకూడా ఈ 'కథ' మన్నిన్న సాయంత్రం వార్తలలో చెప్పింది.

ఆర్డినెన్సుకు రావల్పిండి జర్నలిస్టుల నిరసన

సూచనప్రాయపు సమ్మెకు సమాఖ్యల నిర్ణయం

రావల్పిండి, సెప్టెంబరు 8 : వార్తాపత్రికలు, ప్రచురణల నియంత్రణ ఆర్డినెన్సు పాకిస్తాన్ వార్తాపత్రికల భావస్వేచ్ఛా ప్రకటనకు సంబంధించిన ప్రాథమిక హక్కులపై గట్టి దెబ్బలని రావల్పిండి జర్నలిస్టులసమాఖ్య భావిస్తున్నది.

సమాఖ్య సర్వప్రతినిధి సమావేశం నిన్న జరిగింది. దేశంలో ప్రజాస్వామ్యయొక్క భవిష్యత్తును రక్షించటానికి తక్షణం ఆందోళిష్టికరమైన ఈ ఆర్డినెన్సును రద్దుచేయాలని సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకు ఒక కార్యక్రమాన్ని రచించటానికి ముగ్గురుసభ్యుల కార్యవర్గాన్ని ఏర్పాటుచేశారు.

రాజధానిలోని పత్రికా విలేఖరులు సంతాప సూచకంగా నల్లని రిబ్బన్లు ధరించారు. వాటిమీద 'పత్రికలపై విధించిన ఆంక్షలను ఉపసంహరించాలి.' అని వ్రాసివున్నది. తమ నిరసనను తెలియజేయటానికి వారు రోజూ నల్ల రిబ్బన్లు ధరించాలని కుంటున్నారు.

ప్రభుత్వ ధోరణిని నిరసిస్తూ సమాఖ్య ఒక తీర్మానం చేసింది

జర్నలిస్టు సమాఖ్యల ఫెడరేషన్ సర్వప్రతినిధి సభ రావల్పిండిలో సెప్టెంబరు 13 వ తేదీనుండి జరుగుతుంది. సమావేశంలో ముఖ్యంగా ఈ ఆర్డినెన్సు గురించి చర్చిస్తారు.

సమావేశానికి ప్రారంభోత్సవం చేయవలసిందిగా అధ్యక్షుడు శ్రీ ఆయూబ్‌ఖాన్‌ను ఆహ్వానించారు. కాని నిన్నటివరకు వారివద్దనుండి జవాబు రాలేదు.

ఈ లోగా దేశంలోని జర్నలిస్టుల సమాఖ్యలన్నీ రేపు సూచనప్రాయపు సమ్మెను జరిపాలని నిశ్చయించుకున్నాయి.

ఫిలడల్ఫియాలోని స్వాతంత్ర్యమండపంలోవున్న స్వాతంత్ర్యఘంటారవం 186 వ వార్షికోత్సవ సందర్భంలో అధ్యక్షుడు శ్రీ కెనెడీ 90,000 మంది హాజరైన సభలో ఉపన్యసించారు. మండపంలోవున్న ఆ గంటను శ్రీ కెనెడీ చూస్తూవుండగా, ఫిలడల్ఫియా మేయర్ జేమ్స్ టేట్ అయన ప్రక్కనవుండి విశేషాలు వివరించారు.

గిరిజనుల ఘర్షణ : 9 మంది ఆఫ్రికీయుల మృతి

ఉమ్‌తాతా (టాన్స్‌కీ) సెప్టెంబరు 8 : టెంబు గిరిజనులలో రెండువర్గాల వార్తాపత్రిక జరిగిన కొట్లాటలో 9 మంది ఆఫ్రికనులు చనిపోయారు.

30 మంది టెంబు గిరిజనులు బీర్ ఎందునుండి తిరిగి వస్తుండగా, మరో 40 మంది దారికాచి వారిపై పడ్డారట రెండు వర్గంవారు గొడ్డళ్లతో నరుక్కున్నారు. గత జూలైలో కూడా ఇలాంటి సంఘటనే జరిగి ముగ్గురు యువకులు కూడా హత్యచేయబడినారని పోలీసు అధికారి ఒకరు తెల్పారు.

చైనా రష్యాల శత్రుత్వప్రభావం

ప్రపంచ పరిస్థితి మరింత సలీసు కాగలదని బౌల్స్ ఆశ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8: చైనా సోవియట్ యూనియన్లమధ్య చీలిక అంతర్జాతీయ పరిస్థితి మరింత సలీసు అయేటట్లు చేసిందని అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ అన్నారు.

ఫిరోజ్ గాంధి సంస్మరణోపన్యాసంచేస్తూ శ్రీ బవుల్స్ ఈ తమ అభిప్రాయాన్ని ఇట్లా వివరించారు. చైనావారి కయ్యానికి కాలుదువ్వే ధోరణి సోవియట్‌యూనియన్‌మీద మాదిరిగానే అమెరికామీదకూడా చెప్పకోదగిన ఒత్తిడి కలిగించగలదు. రష్యన్లమీద అదనపు ఒత్తిళ్ళను కలిగించి, మరింత భాగ్యవంతమూ, స్వేచ్ఛాయుతమూ అయిన జీవితాలకోసము వారు చేస్తున్నకృషి సఫలంచేయటట్లు చేయగలదు. తద్రీత్యా ప్రపంచంలో ఉద్రిక్తతలు ఉపశమించి, ఆయుధాలపై అదుపుకు మరింత వాస్తవికధోరణిలో ఆలోచించబడే అవకాశం ఒనగూడగల సూచన కనిపిస్తోంది.

'అమెరికా ప్రజాస్వామ్యంలో కొత్తపాలి మేరలు' అన్నదానిని విషయంగా తీసుకొని చేసిన ఈ ఉపన్యాసంలో శ్రీ బవుల్స్ ఇంకా ఇట్లా అన్నారు: మాస్కోలో కుదిరిన పాటవ ప్రతిక్షేపపరిమితనిషేధపు ఒప్పందం తుదకు అమెరికా రష్యాలమధ్య, మానవ కల్యాణానికై కలిసిమెలిసి కృషిచేయటానికి ఉపకరించే ఒడంబడికకు కుదిరేందుకు దారితీయవచ్చు.

ఈనాడు అమెరికాలో ఈ మాస్కో ఒప్పందం, సీఘ్రంగా సమర్థింపబడటం ఈరూపా అత్యంత ప్రధానమైన పరిణామాలుగా ఉన్నాయి, ఈ రెండు అమెరికా రాజకీయాలను ఒకకొత్త పంథాలోపెట్టే అవకాశంకూడా కలదు. అమెరికన్లకు ఇది ఆత్మసంశోధన చేసుకోవలసినతరుణం. ఇది ఒకసవాలూనూ, అవకాశంనూ కూడా మాముందు వుంచుతున్నది. ప్రజాస్వామ్యము ఏకీకూడా కాలానుగుణంగా మారుతూ పెరిగి సంపాందిన పౌరులకు అధికాధిక అవకాశాలనూ, స్వేచ్ఛనూ, సాంఘిక సామరస్యాన్ని ఒసగూర్చ లేకపోతే తనవిధినీ కర్తవ్యాన్ని నిర్వర్తించినట్లుకాదు. పిరోజ్‌గాంధి ఈ సిద్ధాంతాన్ని విశ్వసించాడు ఈతరం భారతీయులు, అమెరికన్లూకూడా దీనిని విశ్వసించితేనే చరిత్రలో ఆరంభమవుతున్న నూతనశకంలో సమర్థమైన పాత్ర నిర్వహించ గలుగుతారు.

ఈ ఉపన్యాసానికు దేశీయ వ్యవహారాల మంత్రి లాల్ బహదూర్‌శాస్త్రి అధ్యక్షత వహించారు. సామాజికమైన మార్పులను హింసాపరాధమైన మార్గాలద్వారా తీసుకురావటానికి జరిగే ప్రయత్నాలే ప్రపంచానికి శాంతిని సమకూర్చగలవని అయనఅన్నారు.

మహాత్మాగాంధి అహింసాసందేశం ప్రధానంగా భారతీయులకు ఉద్బోధించబడినదే అయినప్పటికీ, దాని ప్రభావం విశాల ప్రపంచానికి వ్యాపించింది. ఆ నేపథ్యంలో అర్థికాన్ని చేర్చిన గణ్యతప్రధాని నెహ్రూకు చెందుతుందని అని శ్రీ లాల్ బహదూర్ అన్నారు.

కమ్యూనిస్టుల వెలికి హిందూమహాసభ విజ్ఞప్తి

కామరాజ్ పథకంపై శ్రీ దేశపాండే విమర్శ

పూనా, సెప్టెంబరు 7 : కమ్యూనిస్టు పార్టీ వంటి దేశానికి అపాయకరమైన రాజకీయ సంస్థలు, వర్గాలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించవలసిందిగా హిందూ మహాసభ తాలుకు అఖిలభారతసంఘం నేడు దేశప్రజలందరికీ విజ్ఞప్తి చేసింది.

శ్రీ సి. రాజగోపాలాచారి మున్నగువారు కొందరు కాశ్మీర్‌సమస్య విషయంలో భారత్ తన స్వప్రయోజనాలను విడనాడాలని, జమ్మూ-కాశ్మీరు రాష్ట్రాన్ని సమితిపాలనలో ఉంచాలని బోధించటం సంతాపకరమని సంఘం తన ప్రధాన తీర్మానం పేర్కొన్నది.

సభ అధ్యక్షుడు శ్రీ వి. జి. దేశపాండే సమావేశానికి అధ్యక్షత వహించారు.

దేశ సాయుధదళంలోనికి ప్రవేశకుటుంబం కనీసం ఒకవ్యక్తిని పంపాలని వారు సభ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. కామరాజ్ పథకం గురించి ప్రస్తావిస్తూ మంత్రులు రాజీనామా లిచ్చిన తమాత్రాన దేశం బాగుపడదని ప్రభుత్వంలో అవినీతి తొలగాలని, ఆర్థిక సౌభాగ్యం పెరగాలని, ప్రభుత్వం సమున్నతమైన విదేశ రక్షణవిధానాలను అనుసరించాలని సూచించారు.

సంచార వైద్యశాల: నిపుణులకు వైద్యసహాయకుల తోడ్పాటు

—మద్రాస్ ప్రయోగాత్మకపథకం

మదురై, సెప్టెంబరు 8: ప్రయోగాత్మక చర్యగా స్వల్పకాలికశిక్షణ పొందిన వైద్యులను (సెమీ డాక్టర్లు) ప్రవేశపెట్టటానికి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మద్రాస్ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి జ్యోతి వెంకటాచలం నేడిక్కడి చెల్లడించారు.

ప్రారంభంగా యీ ప్రయోగాన్ని ఉత్తరఆర్కాట్ జిల్లాలో నిర్వహించటం జరుగుతుందని ఆమె చెప్పారు.

ఈ ప్రతిపాదనద్వారా నిపుణుడైన వైద్యునికి ముగ్గురు స్వల్పకాలికశిక్షణ పొందిన వైద్యులు సహాయంగా వచ్చేస్తారు. ఈ వైద్యులు ముఖ్యంగా 'ఎక్స్‌రే' ప్రసూతి విభాగాలలో ఉపయోగకరంగా ఉండగలరని భావిస్తున్నారు.

మొదట్లో యీ రకమైన స్వల్పకాలిక శిక్షణ పొందిన కొందరు వైద్యులు ఒక నిపుణుడు, జిల్లా అంతటా పర్యటించి రోగుల అవసరాలను చూస్తారు. ఈ విధమైన సంచార వైద్యశాల, కొత్తగావచ్చే వైద్యులకు మంచి అనుభవాన్ని యివ్వగలదని ఆమె తెలియజేశారు.

మెట్రిక్యులేషన్ తరువాత మూడేళ్ళ శిక్షణయిచ్చి యీ రకమైన 'వైద్య సహాయకులను' తయారుచేయాలని మద్రాస్ ప్రభుత్వం 1961 లో ఒక ప్రతిపాదనను రూపొందించింది.

గుజరాత్ కాంగ్రెసు వ్యవహారాలు :

సంజీవయ్య మంతనాలు సమాప్తి:త్వరలో నిర్ణయం

ఉభయవర్గాల నాయకులతో రెండు రోజుల చర్చల అనంతరం ఢిల్లీకి ప్రయాణం

అహమ్మదాబాద్, సెప్టెంబర్ 8:

గుజరాత్ కాంగ్రెసుపార్టీలో ఏర్పడిన విషమపరిస్థితినిగూర్చి అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య ఇక్కడ కొనసాగిస్తున్న సమాలోచనలు నేటిరాత్రి సమాప్తమయ్యాయి. సమాలోచనల అనంతరం ఆయన విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, ఆ ఈ సమస్యలపై తమ నిర్ణయాన్ని "తగుమాత్రం వ్యవధి"లో ప్రకటించగలమని తెల్పారు.

తమ నిర్ణయాన్ని ఎక్కడనుంచి ప్రకటించేది కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పలేదుకాని, అది ఢిల్లీనుంచి ప్రకటితం కావచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

రాష్ట్ర కాంగ్రెసులో వ్యవస్థాపభాగానికీ, పరిపాలనా విభాగానికీ మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిశీలించేందుకు కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు ఆదేశాన్ని అనుసరించి శ్రీ సంజీవయ్య నిన్న సాయంత్రం ఇక్కడకు వచ్చారు. నిన్నరాత్రి, ఈనేళ పగలు ఎడతెరపి లేకుండా మంతనాలు కొనసాగించారు.

శ్రీ సంజీవయ్య, ముఖ్యమంత్రి డా. జీవరాజుమెహతాలను, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ త్రిభువన్‌దాస్ పటేల్‌ను, మరోముగ్గురు ప్రదేశ్ కాంగ్రెసు అధికారులను, కాబినెట్‌మంత్రులు, శాసనసభ్యులు సహా 106 మంది ఇతరులను కలుసుకున్నారు.

ముఖ్యమంత్రి డా. జీవరాజుమెహతాను, పార్టీ విశ్వాసం పొందవలసిందిగా ఆదేశించమని శాసనసభా కాంగ్రెసుపార్టీలోని మొత్తం 113 మంది సభ్యులలో 73 మంది సభ్యులు కాంగ్రెసు పార్లమెంటరీబోర్డును అర్థించిన దరిమిలా, ఆ బోర్డు అహమ్మదాబాదు వెళ్ళవలసిందని కాంగ్రెసు అధ్యక్షుణ్ణి ఆదేశించింది.

గుజరాత్ కాంగ్రెసులోని రెండు విభాగాల మధ్య కలిగిన వివాదాన్ని శ్రీ మొరార్జీ దేశాయ్ పరిష్కర్తృత్వానికి నివేదించాలని సూచిస్తూ తాము సమర్పించిన ఏజ్ఞాపికను ముఖ్యమంత్రి తిరస్కరించిన మీదట ఈ శాసనసభ్యులు ఈ చర్య తీసుకున్నారు. డా॥ మెహతా పిరిఏజ్ఞాపికను తిరస్కరించినా, శ్రీ మొరార్జీ దేశాయ్‌లోకలిసి మంతనాలు జరపడానికి అంగీకరించారు.

కాంగ్రెసు అధ్యక్షుడు విలేఖరులతో మాట్లాడుతూ తాము ఇక్కడజరిపిన సమాలోచనలనుగూర్చి వివరంగా వ్రాసుకున్నామనీ, వాటిని పరిశీలించవలసి ఉన్నదనీ తెల్పారు.

శ్రీ సంజీవయ్య ప్రతి వ్యక్తిలోనూ విడివిడిగా మంతనాలు జరిపారు.

ఈ విధంగా ప్రతివ్యక్తిని విడివిడిగా కలుసుకుని సమాలోచనలు జరుపవసరం లేదనీ, తామంతా ఒకేసారి కలుసుకునేందుకు అనుమతించవచ్చునని కొందరు తిరుగుబాటు శాసనసభ్యులు కాంగ్రెసు అధ్యక్షునకు సూచించారు. అలాంటి సమావేశంలో చేతులు ఎత్తిగాని, బాలట్ ద్వారాగాని వోటు చెయ్యడానికి తాము సంసిద్ధంగా ఉన్నామనీ, పార్టీ నాయకుడు డా. జీవరాజ్ మెహతాకూడా ఆ సమావేశానికి హాజరు కావచ్చుననీకూడా వారు చెప్పారు.

ఈ సూచనలు నచ్చక కాంగ్రెసు అధ్యక్షుడు విడివిడిగానే మంతనాలు జరిపారు.

సగటువూట కాంగ్రెసు అధ్యక్షుడు ఆయా వ్యక్తులతో సమాలోచనలు కొనసాగిస్తున్నప్పుడు డా. జీవరాజుమెహతా గత వయట కూర్చున్నారు. కాబినెట్ సభ్యులను ఆయనే లోపలికి తీసుకువెళ్లి కాంగ్రెసు అధ్యక్షునకు పరిచయంచేసి, తదుపరి తాము బయటకు వచ్చేశారు.

శ్రీ సంజీవయ్యను కలిసి, మాట్లాడని వారిలో శాసనసభ సభాపతి, ఉపసభాపతి, శ్రీ బల్వంతరాయ్‌మెహతా మొదలైనవారు ఉన్నారు.

విలేఖరుల గోష్ఠిలో కాంగ్రెసు అధ్యక్షునకు వచ్చిన ఒకప్రశ్న ఇలాఉంది: "శాసనసభా కాంగ్రెసుపార్టీ నాయకుడుగా ఎన్నికైనవారు తమ అంతరాత్మ ప్రబోధాన్ని అనుసరించి వ్యవహరించ వలసిందేగాని, ఎంతటి ఉన్నతాధికారి ఇచ్చిన ఆదేశమైనా సరే పాటించనవసరంలేదని ముఖ్యమంత్రి మీలో సమాలోచనలు జరిపినప్పుడు అన్నారు. ఈ విషయమై మీరు ఏమి చెబుతారు?

శ్రీ సంజీవయ్య : అలాంటి ప్రశ్నే ఉత్పన్నమవుతే, పార్లమెంటరీబోర్డు దానిని పరిశీలించగలదు.

రాజీనామా చేయవలసిందిగా డా. జీవరాజ్ మెహతాకు సలహా ఇచ్చే అవకాశం ఉన్నదా? అని ప్రశ్నించగా "నిర్ణయంకోసం వేచి ఉండండి" అని కాంగ్రెసు అధ్యక్షుడు క్లుప్తముగా సమాధానం ఇచ్చారు.

మెహతా మంత్రివర్గంపై ప్రతిపక్షం ప్రతిపాదించిన విశ్వాసరాహిత్య తీర్మానంపై గుజరాత్ శాసనసభలో రేపటినుంచి మూడు రోజులపాటు చర్చ కొనసాగుతుంది. ఈ విషయాన్ని కాంగ్రెసు అధ్యక్షుని దృష్టికి తెస్తూ, ఆ చర్చపట్ల తిరుగుబాటు శాసనసభ్యుల వైఖరి ఎలా ఉంటుంది? అని ప్రశ్నించగా శ్రీ సంజీవయ్య ఇలా అన్నారు: "వారి వైఖరి కాంగ్రెసు శాసనసభ్యుల వైఖరిగానే ఉంటుంది."

పార్టీలో వివాదం కుటుంబవ్యవహారమనీ, దానిమూలంగా ప్రతిపక్షం విశ్వాసరాహిత్య తీర్మానంపట్ల కాంగ్రెసుసభ్యుల వైఖరి మారబోదని అయన వివరించారు.

గుజరాత్ కాంగ్రెసులో ప్రస్తుతం ఏర్పడ్డ వివాదం కాదురాజపథకం అర్థ్యానికి విరుద్ధం అవునా, కాదా? అన్న మరొక ప్రశ్నకై వ్యాఖ్యానించడానికి కాంగ్రెసు అధ్యక్షుడు నిరాకరించారు.

కొందరు శాసనసభ్యులు, పార్టీ నాయకుడుగా ఎన్నికైనవ్యక్తిని ప్రజలదృష్టిలో తించ పరచటానికి ప్రయత్నించటం పార్టీని అవమానించిట్టుకాదా?

శ్రీ సంజీవయ్య: ఏ కాంగ్రెసువాదికైనా ఇలా తింపబడటం మంచిదికాదని నా వ్యక్తిగతాభిప్రాయం. ఏ కాంగ్రెసువాది మరొక కాంగ్రెసువాదిని నిందించరాదు. ఎవరైనా దాబాటంగా అవమానిస్తే, క్రమశిక్షణను ఉల్లంఘించటంగా భావించి, వారిపై చర్య తీసుకొనటం జరుగుతుంది.

సంతకాల సేకరణ ఉద్యమం క్రమశిక్షణకు విరుద్ధమేనా? అని ప్రశ్నించగా కాంగ్రెసు అధ్యక్షుడు ఇలా అన్నారు: "పార్లమెంటరీ బోర్డు సాధారణంగా అలాంటి ఉద్యమాలను వ్యతిరేకిస్తుంది. గుజరాత్‌లో ఉద్యమం కొనసాగుతున్నట్లు అదిప్పుడు తెలియదు."

శ్రీ సంజీవయ్య రేపు ఉదయం ఇక్కడనుంచి బయలుదేరి వెడుతున్నారు.

సారావాక్, సింగపూర్ ప్రభుత్వాల చర్య

మలయా ప్రధాని విమర్శ

మంక్కా, సెప్టెంబర్ 8 : మలేషియా సమాఖ్యలో భాగస్వామ్యమున్న సింగపూర్, సారావాక్ ప్రభుత్వాలను మలయా ప్రధాని శ్రీ తుంకూ అబ్దుల్‌రహ్మాన్ విమర్శించారు. సమైక్య మలేషియా జాతీయరాష్ట్ర, మలెక్కా రాష్ట్ర విభాగాన్ని ఉద్దేశించి శ్రీ తుంకూ అబ్దుల్‌రహ్మాన్ ప్రసంగిస్తూ, ముందువెనుకలు ఆలోచించకుండా సింగపూర్ ప్రధాని లీ కువాన్‌యుశివ్యాపాలు యిస్తూనేవుంటే, సింగపూరికి మలయాల మధ్యనున్న సత్సంబంధాలు తెగతెంపులు జేసుకోబడుతవని హెచ్చరించారు. సారావాక్ ప్రభుత్వము బలహీనముగా వుండటమువల్లనే సారావాక్‌లో ఇటీవల మలేషియా వ్యతిరేక అల్లర్లు జరిగాయన్నారు.

ఆంధ్రసచిత్రవారపత్రిక

దీపావళి కథల పోటీ

మొదటి బహుమతి: రు. 650

రెండవ బహుమతి: రు. 450

మూడవ బహుమతి: రు. 225

ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దీపావళికి కథలపోటీ నొకదాన్ని నిర్వహింప నిశ్చయించాము. రచయితలందరూ ఎప్పటివలెనే ఈ అవకాశాన్ని వినియోగించుకుని పోటీ జయప్రదం చేయగలరని ఆశిస్తున్నాము.

నిబంధనలు

- కథలు స్వంత రచనలై ఉండాలి. అనువాదాలు, అనుసరణలు పంపకూడదు.
- ఇతివృత్తం వీలైనంతవరకు ఆంధ్ర ప్రజాజీవనానికి దగ్గరగా వుంటే బాగుంటుంది.
- కవరుపైన 'దీపావళి కథలపోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
- రచన ఇరవై అరతావు పేజీలకు మించరాదు.
- రచనలు కాగితానికి ఒకవైపునే వ్రాయాలి. రెండు పక్కల వ్రాసిన రచనలను పరిశీలించటం జరగదు.
- పోటీలో బహుమతి పొందని కొన్ని కథలను విడిగా ప్రచురించవచ్చు.
- వ్రాతప్రతులు 21-9-63 లోగా మా కార్యాలయానికి చేరాలి.
- రచనలు తిప్పిపంపగోరేవారు, స్వంత చిరునామా గల కవరుకు తగు తపాలా బిళ్ళలు అంటించి రచనలతో జతపరచి పంపాలి. దరిమిలా పంపే పోస్టేజి అంగీకరింపబడదు.
- పోటీలో తుది నిర్ణయం సంపాదకులదే. ఈ విషయమై ఏవిధమైన ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ భాద్రపద బహుళ సప్తమి మంగళవారం

1963 సం॥ సెప్టెంబరు 10 మంగళవారం. మం॥ సప్తమి ఉ. 6-11; అష్టమి తె. 4-19. రోహిణి సా. 4-34; వర్జ్యం ప. 9-1 ల 10-32 కు; వర్జ్యం రా. 9-58 ల 11-30 కు. బు॥ నవమి సెప్టెంబరు 11 బుధవారం బు॥ నవమి రా 2-51; మృగశిర ప. 3-39; వర్జ్యం రా 11-52 ల 1-26 కు

ఆంధ్రపత్రిక

ఓరుగల్లునుండి యొనరించిన

వరవర యుపాయము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి!
వరదాయకుడు పరమధర్మప్రణేతలకెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ భాద్రపద బహుళ సప్తమి మంగళవారం

నెహ్రూ సమర్థన

ఏ రాష్ట్రం ముఖ్యమంత్రి చర్యనైనా పార్లమెంటులో చర్చనీయాంశ మవడ మన్నది మామూలుగా జరిగేది కాదు. అందులోనూ ఒక ముఖ్యమంత్రి ప్రవర్తన పదేపదే పార్లమెంటులో ప్రస్తక్తికి వస్తున్నదంటే అది ఎంతో తీవ్రమైన విషయంగానే పరిగణించాలి.

పంజాబు ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్‌పై వచ్చినన్ని ఆరోపణలు దేశంలో మరే ముఖ్యమంత్రిపైనా రాలేదు; ఇటు పార్లమెంటులోనూ, అటు న్యాయస్థానంలోనూ ఆయన చర్యలను విమర్శించి నంతగా మరెవరి చర్యలను విమర్శించలేదు. కర్నాల్ ఖూనీ కేసు నాటినుండి నేటివరకూ శ్రీ కైరాన్ ఎప్పుడూ ఏదో ఒక రకమైన దుమారం రేపుతూ వివాదాస్పదమైన వ్యక్తిగా తయారైనారు.

ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే రెండుసార్లు కైరాన్ ప్రస్తక్తి వచ్చింది; కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు ఆయనపై అవినీతి ఆరోపణలు చేసిన సందర్భంలోనూ, సివిల్ సర్జన్ అప్పీల్ దావాలో సుప్రీంకోర్టు మెజారిటీ తీర్పులో కైరాన్ 'అవినీతి' చర్యలను సరిసించిన సందర్భంలోనూ. ఈ రెండు సందర్భాలలోనూ, ప్రధానమంత్రి చేసిన ప్రకటనలు కైరాన్‌ను వెనుకవేసుకొని వస్తున్నట్లుగానే కన్పించాయి.

అవినీతి ఆరోపణలవిషయమై నిపుణుల సహాయంతో తానే స్వయంగా దర్యాప్తు చేస్తున్నానని ఈవిషయాన్ని సొలిసిటర్ జనరల్‌కుగాని మరెవరికీ గాని నివేదించాల్సిన అగత్యంలేదని, అయినా ప్రతిపక్షాల ప్రశ్నలు, వారిఆరోపణలతీరుచూస్తే అసలు ఈ ఆరోపణలు నిజం కాదేమోనన్న సందేహం కలుగుతోందని శ్రీ నెహ్రూ అన్నారు. కైరాన్ అవినీతినిగురించి చిరకాలంగా ఆరోపణలు వస్తున్నప్పుడు, పంజాబ్‌లోని ప్రతిపక్షాల నాయకులందరూ సమష్టిగా రాష్ట్రపతిని సంప్రదించి ఒక విజ్ఞాపనకూడా సమర్పించినప్పుడు, విషయం పూర్తిగా దర్యాప్తు కాకుండానే ప్రధానమంత్రి ఇంత తేలికగా మాట్లాడడం ప్రతిపక్షాలకు అసంతృప్తి కలిగించిందంటే ఆశ్చర్యం లేదు. సివిల్ సర్జన్ అప్పీల్ దావాలో కైరాన్ అవినీతి చర్యలను నిరసిస్తూ సుప్రీంకోర్టు వెల్లడించిన అభిప్రాయాలను పురస్కరించుకుని ప్రతిపక్షాలు పార్లమెంటులో మళ్ళీ రభస చేయడానికి ఈ అసంతృప్తే ప్రధాన కారణం; సుప్రీంకోర్టు తీర్పు అమలుజరుగుతుందని శ్రీయుతులు నెహ్రూ, నందాలు హామీ ఇవ్వడం బాగానే ఉంది; కాని కైరాన్ అవినీతిని గురించి సుప్రీంకోర్టు వెల్లడించిన అభిప్రాయాలపై ప్రభుత్వం వైఖరి ఏమిటన్నదే ప్రశ్న. ఈ విషయాన్ని పంజాబు ప్రభుత్వానికి నివేదించి వారి అభిప్రాయాలు తెలుసుకొనడం వినా మరేవిధ్యా ప్రభుత్వం సంకల్పించినట్లు నెహ్రూ ప్రకటనలో లేదు. పైగా సుప్రీంకోర్టు తీర్పులో విమర్శ పంజాబ్ ప్రభుత్వానికి సంబంధించినదే గాని కైరాన్‌కు సంబంధించినది కాదని, దావాలో ఆయన పార్టీగా కాని, సాక్షిగా కాని లేరని ఒక సూక్ష్మార్థం తీయడం కూడా సమర్థనీయంగా కన్పించదు. సివిల్ సర్జన్ తన దావా పిటిషన్‌లో చేసిన ఆరోపణలన్నీ కైరాన్‌పైనే." అప్పీలుదారునిపై (సివిల్ సర్జన్) ప్రభుత్వం చర్య తీసుకోవడంలో ప్రధానోద్దేశ్యం, ఆయన అక్రమంగా ప్రవర్తించాడనికాక, ముఖ్యమంత్రికి కోపం తెప్పించేపనులు చేశాడని; కాబట్టి ప్రతీకారం తీర్చుకోవాలని చేసిన పనే; ఒక దుష్టప్రయోజనాన్ని సాధించేందుకని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులు అక్రమమైనవని మా అభిప్రాయం" అని సుప్రీం కోర్టు అప్పీలుదారుని ఆరోపణలను అంగీకరిస్తూ మెజారిటీ తీర్పులో పేర్కొన్నది. ప్రభుత్వ ఉత్తర్వుల స్వభావాన్ని బట్టి, దురుద్దేశ్యం స్పష్టంగా వ్యక్తమైంది. అయినా కైరాన్‌ను కోర్టుకు పిలిచి విచారించలేదు గాబట్టి, కోర్టు అభిప్రాయాలను ఖాతరు చేయాల్సినపని లేదని వాదించడం, న్యాయశాస్త్రం మాటున దాగుకొన్నట్లుగా ఉంటుంది. న్యాయశాస్త్రం సంగతి అటుంచినా, ఇది ముఖ్యంగా పరిపాలనా నీతికి సంబంధించిన విషయం. అసంగతి ప్రధాన మంత్రి అంగీకరించారు. కనుక పరిపాలన అప్రతిష్ఠ పాలు కాకుండా ఆ రోపణలను క్షుణ్ణంగా పరిశీలించి, అవి నిరాధారమైనవని తేల్చినప్పుడే వాతావరణం బాగుపడుతుంది.

ఇక ప్రతిష్ఠకూడా అదే పనిగా అవినీతినిగురించి అస్పష్టమైన ఆరోపణలు చేసినాని, కైరాన్‌ను బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టాలని గాని తేలికగా మాట్లాడి ప్రయోజనంలేదు. రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టాల్సినంతగా రాష్ట్రంలో పరిస్థితి అధ్వాన్నం కాలేదు. కైరాన్ ఎంతటి విమర్శలకు గురియైనా సమర్థుడైన పరిపాలకుడనడంలో సందేహం లేదు. అకాలి ఉద్యమాల మూలంగా రాష్ట్రం విచ్ఛిన్నం గాకుండా కాపాడి పంజాబును ఎంతో అభివృద్ధిలోకి తెచ్చిన విషయం ఎవరూ కాదనలేరు; శాసనసభలోకాని, కాంగ్రెస్ పార్టీలోగాని ఆయనబలం చెక్కుచెదరలేదు. అటువంటి వ్యక్తిపై కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలంటే, బలమైన కారణాలుండాలి; ప్రత్యక్షమైన దాఖలాలతో లేగిన కారణాలు చూపగలిగినప్పుడే ప్రధానమంత్రి ఇంత తేలికగా మాట్లాడడం ప్రతిపక్షాలకు అసంతృప్తి కలిగించిందంటే ఆశ్చర్యం లేదు. సివిల్ సర్జన్ అప్పీల్ దావాలో కైరాన్ అవినీతి చర్యలను నిరసిస్తూ సుప్రీం

సింహావలోకనం

కామరాజ్ పథకం: కైరాన్ స్థితి

* శ్రీ కృష్ణ భాటియా *

సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ జీవితము ఆకర్షణీయమైనది. పంజాబ్ ముఖ్యమంత్రిగా వున్న 7 ఏండ్లు కాలములో, రాజకీయంగా చెప్పాలంటే-ఆయన పాత్రకు చాలా మార్పు ప్రత్యక్షాలు జరిగాయి. భారతదేశంలో ఇతర నాయకులపై బహుశః యిన్నిసార్లు పాత్యాప్రయత్నాలు రిగి వుండవు. అయినప్పటికీ ఆయన ముఖ్యమంత్రి పదవికి ఢోకా లేనట్లు కన్పిస్తూనే వుంది. ముఖ్యమంత్రి పదవిలో ఆయన భద్రంగా వున్నట్లు కన్పిస్తున్నప్పటికీ,

శ్రీ కామరాజ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని పదవి నిర్మాణ అప్పుడుపాపను బెడదకూడా ఆయనకు దాపోయింది. ఎందుకంటే, ఢిల్లీలోను పంజాబులోను పుకార్లు బయలుదేరి నప్పటికీ, పార్టీ కృషికి సర్దార్ కైరాన్‌ను తీసుకోవాలన్న వాంఛ ప్రధాని నెహ్రూకు యింకా కలుగలేదు

శ్రీ కామరాజ్ 'ఉచ్చు' నుండి సర్దార్ కైరాన్ తప్పించుకోవటము చాలా మందికి దురూహామాగా వుంటుంది. పంజాబ్‌లోను, కాశ్మీర్‌లోను పరిస్థితులు ఒకేమాదిరిగా వున్నవి. మిత్రదేశాలైన రెండుప్రదేశరాజ్యాలను ఎదుర్కొంటున్నారిద్దరు రాష్ట్రాలు ఈరెండును. ఈ రెండు రాష్ట్రాలలోను అధికారవర్గాలవారు, వాటి నాయకులు చాలకాలంగా పట్టువలగా పాలించబడే తీవ్ర విరోధ (దాడి)కు గురి అవుతున్నారు. అయినప్పటికీ సర్దార్ కైరాన్ పరిపాలనాధికారము చెలాయిస్తూండగా, శ్రీ బక్షీగులామ్ మహమ్మద్‌ను పార్టీకృషికి తీసుకోవడము జరుగుతుంది.

ఈ ఇద్దరు నాయకులకు సంబంధించినంత వరకు ప్రధాని శ్రీ నెహ్రూ నిర్ణయాలే అసమానత ఒకే ఒక వాస్తవిక విషయము విధిస్తున్నది. అది ఇది: శ్రీ బక్షీగులామ్ మహమ్మద్ తమ రాజీనామాను ఆమోదించమని ప్రధాని నెహ్రూను వత్తిడిచేయగా, సర్దార్ కైరాన్ అలాంటి మొప్పుమైనవని చేయలేదు

పంజాబ్ ముఖ్యమంత్రి పూర్తిగా కష్టాలలోనుండి గట్టెక్కారని, ఆయన ఇంకా చాలకాలము సురక్షితంగా అధికారము నెరపవచ్చునని కుంటే, అది పొరపాటు కాగలదు అది సరియైన అభిప్రాయంగా వుండదు. ప్రతి పక్షాలవారి ఆరోపణల ప్రభావము యింకా ప్రధాని ముందున్నది. ఇద్దరు ముగ్గురు సీనియర్ అధికారులు పోయములో ప్రధాని నెహ్రూ ఆ ఆరోపణల వత్తాసు పరిశీలిస్తున్నారు. శ్రీ కైరాన్‌పై ఆరోపణలజాబితా మరొకటి కాంగ్రెసు అధ్యక్షునివద్ద వున్నది. చాలవరకు గట్టి ఆధారాలున్న వారి ఆరోపణల జాబితా యారుచేయబడినది. శ్రీ మొరార్జీదేశాయ్ అధ్యక్షతన నిర్వాటు చేయబడిన, మాతనిపార్టీ ఉపసంఘానికి ఈ ఆరోపణలజాబితా త్వరలో పంపబడుతుంది. దానిపై ఉపసంఘం తీర్పునిస్తుంది.

సర్దార్ కైరాన్ ముఖ్యమంత్రిపదవి వుండవలెనా? వుండకూడదా? అన్నది నిర్ణయించడములో ప్రధాని నెహ్రూ - కాంగ్రెసు పార్టీలోను, వెలుపల రాజకీయ ప్రతికక్షులు సర్దార్ కైరాన్‌మగూర్చి చెప్పేదానిని పరిశీలించడమేగాకుండా, ఈ వారం సుప్రీంకోర్టు వారు పంజాబ్ అధికారులు చేసుకున్న అప్పీలుపై తీర్పునూస్తూ పంజాబ్ ముఖ్యమంత్రికి చాలా ప్రతికూలంగా అవ్యమాటలను పరిగణలోకి తీసుకుంటారని ఆశించబడుతున్నది. సుప్రీంకోర్టు రాజకీయ పక్షపాతంలేని మచ్చలేనిసంస్థ అయినందువ, సర్దార్ కైరాన్ ప్రవర్తనపై సుప్రీంకోర్టువారు తీర్పులో ప్రతికూలంగా పేర్కొన్న మాటలు, ప్రధాని నెహ్రూ వాటిని తప్పనిసరిగా పరిగణించేట్లు చేయగలవు. బాధితుడైన అధికారి, సర్దార్ కైరాన్‌పై చేసిన ఆరోపణలను పేర్కొంటూ, వాటిలో చాలావాము వాస్తవమని తేలిందని సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొన్నది.

మంత్రివర్గమండలి శ్రీ కె. డి. మాలవీయ రాజీనామా కేంద్ర ప్రభుత్వంలోని, కాంగ్రెసుపార్టీలోని ఉన్నతవర్గాలకు వెనుకటి నిరాయాలను గుర్తుకు తేవడానికేనన్న విషయం శ్రీ మాలవీయాపై చేయబడిన ఆరోపణలన్నిటికు విచారణకు పెట్టినప్పుడే అంగీకరించబడినది. ఈ విచారణ ఫలితాలు, శ్రీ నెహ్రూ ఆరోపణలను నమ్మేట్లు చేయలేకపోయాయి.

* * *

పాకిస్తాన్-చైనాల విమానయాన ఒడంబడికపై అమెరికా ప్రభుత్వంవారిన వీకాకు, ఢక్కా విమానాశ్రయానికిగాను యిస్తామని మాటయిచిన బుణాన్ని ఉపసంహరించుకునేందుకు అమెరికా కోపంగా నిర్ణయించుకున్నదీరు చూస్తే, పెళ్లిళ్ల ఒప్పందాలే మారిరే, అంతర్జాతీయ ఒప్పందాలు కుదుర్చుకోవాలనే ఆశ తీవ్రమవక నిష్టాటకు దారితీస్తుందనే విషయము స్పష్టపడుతుంది.

వస్తుతము, అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ జార్జిబాల్ పాకిస్తాన్‌కు ఉన్నతస్థాయి చర్చలు జరపుతున్నారు. ఈ ఉన్నతస్థాయి చర్చలపై అధికార ప్రకటన ఏదీ వున్నప్పటికీ, సీటో', 'సెంటో' ఒప్పందాలలోని రాజకీయ శిథిలాను విశ్వాసాన్ని పాకిస్తాన్‌కు జ్ఞాపకం చేయడానికే శ్రీ బాల్ పర్యటన అని స్పష్టము

ఢక్కా విమానాశ్రయానికి బుణాన్ని మంజూరు చేయడానికి అమెరికా అప్పుడప్పుడు పోవడము, ప్రస్తుతము కరాచీలో జరుగుతున్న చర్చలు—చైనాతో పాకిస్తాన్ సంబంధము ఎంతవరకు వున్నది; ఆ సంబంధం ఏలాంటిదన్నది అమెరికా ప్రభుత్వం మదింపు చేయడంలో మార్పు నిదర్శనములు. అమెరికా ప్రభుత్వం మదింపుచేయడంలో ఈ మార్పు ఈ నీడది ప్రారంభమునుండి వచ్చింది.

కొద్దిమాసాలక్రితమే పాకిస్తాన్ చైనాతో సరిహద్దు ఒప్పందం కుదుర్చుకున్నప్పుడు- సంప్రదాయసిద్ధమైన మిత్రదేశాలతో పాకిస్తాన్ సంబంధాలను ఈ సరిహద్దు ఒప్పందం బలహీనపరచవచ్చు అన్న మాటను అమెరికా ప్రభుత్వము కొట్టివేయడమే గాక అవహేళనగా అపహాస్యించింది. చైనాతో పాకిస్తాన్ ఈ రాజకీయాలను అర్థంచేసుకుని భారత్‌ను రెచ్చగొట్టేదుకుచేసే చర్చలు మాత్రమేనని భావించబడినాయి. అప్పుడు ఈ విషయమై కొంతవరకు తీరి దృక్కులు కూడా ప్రకటించబడినవి.

చైనాతో పాకిస్తాన్ చేసుకున్న ఒప్పందము విరుద్ధమైనదనీ నోరు మూయించేందుకు మాత్రమే చేసుకున్నదనీ, పాకిస్తాన్‌లో కొన్నివర్గాల కోరికను తీర్చేందుకే అధ్యక్షుడు అయూబ్ అవిధంగా చేస్తున్నారని అమెరికన్ పరిశీలకులలో అత్యంత జాగరూకుడైనవారు భావించారు పాకిస్తాన్ దురాశాలు సరిగ్గానే వుండవని అమెరికా విదేశాంగశాఖ విశ్వాసమైనది. ఏప్రిల్‌మాసములో ఢిల్లీ, కరాచీలను సందర్శించిన, అమెరికా అధ్యక్షుని సహాయకుడు, శ్రీ రోస్టవ్‌లోనూ కొందరు - సరిహద్దు ఒప్పందము ఒక ఘటనమాత్రమేనని, దాని రాజకీయ ప్రాముఖ్యతను భారత్ గోరంతలు కొండంతలుగా చేస్తున్నదనే అభిప్రాయాన్ని కల్గివున్నారు. పాక్-చైనా ఒప్పందంలో మన నమ్మకం ఇంకేమాత్రము నిజముకాదని అమెరికా ప్రభుత్వము భావిస్తుందనటము స్పష్టంగా తెలుస్తున్నది సర్వోన్నత మాటంగా చర్చలు జరుపుడానికి ఒకసీనియర్ రాయబారిని అధ్యక్షుడు శ్రీ కెనెడీ వాషింగ్టన్ నుండి కరాచీకి ప్రత్యేకంగా పంపడం-పాకిస్తాన్ నిశ్చాసము నిజంగా అన్యాక్రాంతమైనదనేమో నన్న అనుమానము అమెరికాకు కల్గిందన్న విషయాన్ని స్పష్టపరుస్తున్నది.

వస్తుతము అత్యవరిణీన చేసుకున్న కార్యక్రమంలో (వస్తువు చర్చలో) పాకిస్తాన్ తను ప్రక్కదోవ (లాక్కోబోటిలో పడటానికి కారణము భారత్‌తో తనకు కలిగిన నిస్పృహేనని చెప్పుకుందామనుకుందాము. కాశ్మీర్‌ను తనకు దక్కేట్లుచేసే, భారత్‌కు ఆయుధ సహాయము అపివేస్తేనే, పాశ్చాత్యదేశాలతో యింతకుముందు తనకుండిన స్నేహ సంబంధాలు పునరుద్ధరించబడుతాయని పాకిస్తాన్ నిస్పృహేనని చెబుతుంది. ఇంకా కొంచెము సహేతుకంగా ఇండియని అధ్యక్షుడు అయూబ్ శ్రీ బాల్‌ను ఏమి అడుగుతాడు?

కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ నిస్పృహా చెందిందనడం నిజము. తప్పదోవ పట్టించబడిన పాశ్చాత్యదేశాలు కాశ్మీర్‌సమస్య పరిష్కారంపై మంత్రులస్థాయి చర్చలు జరుగాలని, మధ్యవర్తిత్వము జరుగాలని నొక్కి వక్కాణిస్తున్నాయి. కాని ఇదువల్ల జరిగిందేమంటే పాకిస్తాన్ నిస్పృహ మరింత పెరిగింది. నిజమయినప్పటికీ, కాశ్మీర్‌లోయ తనకు కావాలన్న తీవ్రవాంఛ. భారత్‌కు పాశ్చాత్యదేశాల ఆయుధసహాయము, భారత్‌పై పోరాటానికి ఈ దేశము ఈ మూడు కారణాలు పాకిస్తాన్ పెకింగ్‌కు దగ్గరగా త్రోసుకోతున్నాయి.

పాకిస్తాన్ ధోరణిలో మార్పుకు కారణాలను ఆలోచిస్తే స్పష్టమైన చిహ్నాలు కనిపిస్తాయి. కాశ్మీరు సమస్యపై లోతుకుపోయి ఆలోచించగూడదనిపిస్తుంది. పాశ్చాత్య దేశాలతో తన సమత సంబంధములపట్ల పాకిస్తాన్‌లో అసంతృప్తి పెరిగిపోతున్నవి. ఈ విషయం నుండి కూడా పరిశీలకుల దృష్టిని మరల్చేవిధంగా పాకిస్తాన్ నాయకులు భారత్‌ను గూర్చి, కాశ్మీర్‌సమస్యగూర్చి యుద్ధ ధోరణిలో మాట్లాడుతున్నారు. పాకిస్తాన్ వత్తిడులు కూడా యిదేవిధమైన విద్వేష ధోరణిలో వున్నాయి. ఒకనొక పరిస్థితిని దృష్టిస్తే దుకుతకు పాశ్చాత్యదేశాలతో పాకిస్తాన్ సంబంధము ఏర్పడినది. కాని ఆ పరిస్థితి యిప్పుడుగాదు.

అంతర్జాతీయ జీవనంలో తటస్థవిధానము ప్రమాదముతో కూడుకున్నదనుకున్న సమయంలో పాకిస్తాన్ 'సీటో' 'సెంటో' ఒప్పందాలలో చేరింది. నుంచి మిత్రదేశాలకి లభించే సైనిక, సామాగ్రి పూర్వక ప్రయోజనాలు తటస్థ విధానంవల్ల యిప్పటికి లభించడములేదు. కాని గత కొద్దిన వత్సరాలుగా తటస్థ విధానం గణనీయమైన గౌరవాన్ని సాధించింది. చెప్పుకోతగ్గన్ని దేశాలు తటస్థ విధానాన్ని అవలంభిస్తున్నాయి చిన్న రాజ్యాలు అనుభవిస్తున్నట్లు కనుపడుతున్న స్వాతంత్ర్యాన్ని తాను గూడా అనుభవించడానికి పాకిస్తాన్ ఆశపడ్డాడుతున్నది.

* * *

బొకారో ఉక్కుకర్మాగారానికి అమెరికా సహాయం ప్రతిపాదన హఠాత్తుగా విచారకరంగా ముగిసింది. ఈ ప్రతిపాదనను బలపరచడంలో అమెరికా మాజీ రాయబారి శ్రీ గాల్‌బ్రెత్ ఢిల్లీలో పుడగాలు ఉత్సాహాన్ని ప్రదర్శించారు. అయితే వాషింగ్టన్‌లో ఈ ప్రతిపాదనను అంతటి ఉత్సాహంతో సమర్థించలేదనే చెప్పుకోవాలి. నిజమయినప్పటికీ ఈ ప్రతిపాదన విఫలమవడానికి రాయబారి పలుకుబడి తగినంతగా లేకపోవటమే పూర్తిగా కారణమనుకోవడము న్యాయమూరాదు. ఇందుకు కారణము కొంతవరకు భారత్‌లోను అమెరికాలో భారత సహాయాలు దెబ్బతినడముపై కూడా వుండవచ్చు. అమెరికాలో భారత వ్యవహారాలు దెబ్బతిన డానికి కారణము భారత ప్రతినిధుల ప్రజా సంబంధాలపట ఉదాసీనంగా వుంటమే.

గత జూన్‌మాసంలో రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ వాషింగ్టన్ సందర్శించిన సందర్భంలో భారత సహకారంపట, ఆసరాలపట్ల అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ సానుభూతి వెల్లడించారు. కాని అయన సీనియర్ సహాయకులలో కొందరు అధ్యక్షుని అభిప్రాయాన్ని బలపరుస్తూ, భారత్‌కు సహాయం చేయడంలో వాషింగ్టన్‌లోని భారత రాయబారి వ్యాఖ్యలు కొన్ని ప్రతికూల ధోరణిగా ప్రభుత్వ యంత్రాంగానికి అందాలని సూచించారు.

కొన్ని రాష్ట్రాలకు వాషింగ్టన్‌లోని ప్రముఖ రాజకీయ నాయకుల సద్భావ భారత ప్రతినిధులు క్రమంగా ఎప్పుడూపోయి అడిగి పుచ్చుకోవడం నాకు తెలుసు. ప్రజా సంబంధాలు పెంచుకోవడం గొప్పదేశమైన భారత్ ప్రతినిధులయిన తరువాత గౌరవ ప్రతిష్ఠలకు తగినట్టువుండదని భారత ప్రతినిధులు భావిస్తున్నట్లు కనుపడుతుంది.

—'స్టేట్స్‌మన్' సౌజన్యంతో

మద్రాసు గణితశాస్త్ర సంస్థ కృషి

అమెరికన్ ప్రొఫెసర్ల ప్రశంసలు

మద్రాసులోని గణిత శాస్త్రాల సంస్థ (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేథమేటికల్ సైన్సెస్) గణిత శాస్త్రం, భౌతిక శాస్త్రాల (థియరిటికల్ ఫిజిక్స్) విషయంలో జరుపుతున్న పరిశోధనలు ఉత్తమమైనవని ప్రస్తుతం ఇక్కడున్న అమెరికన్ అధ్యాపకులు ప్రశంసించారు. వేస్టర్న్ యూనివర్సిటీ (డిట్రాయిట్) కి చెందిన వి. టి. బరూషా-రీడ్, బాస్టన్ యూనివర్సిటీ (మేసచుసెట్స్) కి చెందిన పాల్ రోమన్ అనే ఈ అమెరికన్ అధ్యాపకులిద్దరు కొంతకాలం మద్రాసులో పని చేస్తారు.

వీరిద్దరూ ప్రస్తుతం ఈ గణిత శాస్త్ర సంస్థలో పరిశోధనా కొన్ని ఉపన్యాసాలిస్తున్నారు. ఇండియాలో విజ్ఞాన, సంకేత శాస్త్రాల అభివృద్ధి సాధింపుటంలో ఈ సంస్థ ముఖ్య భూమిక నిర్వహించి తీరుతుందని వారన్నారు.

బాస్టన్ విశ్వ విద్యాలయంలో పదార్థ విజ్ఞాన శాస్త్రాచార్యులగు శ్రీ రోమన్ పదార్థ మూలకణాల విషయంలో ప్రత్యేక కృషి చేస్తున్నవారు. ఈయన ఈ నెల మొదట్లో మద్రాసు వచ్చారు. సెప్టెంబరులో తిరిగి బాస్టన్ వెళ్లుతారు. మద్రాసుసంస్థ ప్రస్తుతం తీవ్ర పరిశోధన సాగిస్తున్న డిస్పర్షన్ రిలేషన్స్ (విద్రావణ సంబంధాలు) అనే విషయంమీద ఈయన ఉపన్యాసాలిస్తున్నారు.

ప్రొఫెసర్ బరూషా రీడ్ సంభావనా సిద్ధాంతం (ప్రొబబిలిటీ థియరీ) వంక్షనల్ ఎనాలిసిస్ గురించి ప్రత్యేక కృషి చేస్తున్నవారు. ఈయన జూలైలో మద్రాసు వచ్చారు. ఈ మద్రాసు సంస్థలో ఉండేలాగు వసిచేస్తారు. ఈయన సంభావనా హీన సమీకరణం (రాండం ఈక్వేషన్స్) గురించి ఉపన్యాసాలిస్తున్నారు. దీనిమీద ప్రస్తుతం ఈయన ఒక పుస్తకం రచనకూడా పూర్తి చేస్తున్నారు.

ఈ సంస్థను వెంకాల్పటంలో ఒక అతి ముఖ్య శాస్త్ర అర్థిక సత్యాన్ని సకాలంలో గుర్తించటం జరిగిందన్నారు వీరు. ఈ సత్య మేమిటంటే "శుద్ధ విజ్ఞానశాస్త్రాలు"లో సిద్ధాంత, పరిశోధన కృషికి, "అనువర్తన విజ్ఞాన శాస్త్రాలలో ప్రయోగాత్మకానికి పథ్య ఇవిపరిలో పెట్టిన అద్భుత ఇప్పుడు, విజ్ఞాన సంకేత శాస్త్రాలు త్వరితగతి అభివృద్ధి కారణంగా త్వరత్వరగా పాకబడిపోతున్నది.

తొలుత సిద్ధాంతరంగంలో జరిగిన భూమిక కృషిలేకపోతే ఈనాటి పెరిగిన రేడార్ వంటివి వచ్చి ఉండేవికావని ప్రొఫెసర్ బరూషా-రీడ్ అన్నారు. ఉదాహరణకి ఈ సంభావనా హీన సమీకరణం సిద్ధాంతం స్వయం చోదిత యంత్రాల సృష్టి, క్షిపణులు, ఉపగ్రహాలు అదుపులోపెటు చేయుచేకరిపి పుతోగ్రమిస్తున్న దార్వాయన. అర్థిక రంగంలో కూడా ఇట్లానే జరుగుతున్నదన్నారు.

ప్రతిభగల యువ భారతీయ సిద్ధాంత పదార్థ విజ్ఞాన శాస్త్రజ్ఞులకు గణిత శాస్త్రజ్ఞులకు ఈ శాస్త్రాల "అందులో ఉండే విషయాలను" గురించి తెలుసుకొనటానికి ఈ మద్రాసుసంస్థ లోపడుతుందన్నారు ప్రొఫెసర్ రోమన్. ఫలితంగా అమూల్యమైన సంగతులను వారు కనిపెట్టగల్గుతారు.

నేటి అన్నిటి దృష్ట్యా చూచినప్పుడు మద్రాసులోని ఈ సంస్థ చంద్రమోజన కటమైనది అన్నారు వారు. ఇండియాలో ఇటువంటి సంస్థలు ఏర్పడటంవల్ల యువ విజ్ఞాన శాస్త్రజ్ఞులను ఉన్నతవిద్య, పరిశోధనకోసం ఇతర దేశాలకు పంపవలసిన అవసరం క్రమంగా తప్పిపోతుందన్నారు.

ఈ సంస్థలో ఇదివరలో డాక్టర్ హ్యూమాయిట్, రోషెస్టర్ విశ్వ విద్యాలయం (న్యూయార్క్) ప్రొఫెసర్ ఆర్.ఇ. మెర్క్, క్లాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎల్. బి. ఫిష్ పనిచేసి వెళ్లారు.

ఈ సంస్థను మద్రాసు ప్రభుత్వం 1962 లో వెంకార్పింది. డాక్టర్ అల్లాడి రామకృష్ణన్ దీనికి ముఖ్యాధికారి.

కాంగ్రెసు పటిష్ఠతకు ప్రజలతో సాన్నిహిత్యం

శ్రీ వల్లూరి, పెమ్మరాజుగార్ల సూచనలు: ఉపసంఘ సమావేశంలో పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 9.

కాంగ్రెసు సంస్థను పటిష్ఠంచేయడానికి సూచనలు చేయవలసిందిగా అఖిలభారత కాంగ్రెసు కోరినదానిపై రాష్ట్రకాంగ్రెసు నియమించిన ఉపసంఘం నాలుగు రోజులుగా రోజూ సమావేశమవుతున్నది. కాంగ్రెసు సంస్థను పటిష్ఠం చేయడానికి, ప్రజలతో హెచ్చుసంబంధము ఏర్పడటానికి మాజీ కార్యదర్శి శ్రీ వల్లూరి బసవరాజు ఒక సూచనను, ప్రస్తుత కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకట్రావు మరొక సూచనను చేసినట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది,

ప్రతిక్రియాశీలక నిష్క్రియనికి మూడువోట్లు వుండాలనీ, ఆ వోట్లలో అతడు సమితి జిల్లా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులను ఎన్నుకోవాలనీ, అప్పుడు ప్రజలతో ప్రత్యక్ష సంబంధము ఏర్పడటానికి అవకాశము వుంటుందని శ్రీ వల్లూరి బసవరాజు సూచించారట.

గ్రామకాంగ్రెసు అధ్యక్షులు, గ్రామ పంచాయతీ అధ్యక్షులు (కాంగ్రెసు), అన్ని బంధసంస్థల అధ్యక్షులు, సమితి కాంగ్రెసు అధ్యక్షులను ఎన్నుకోవాలనీ, అదే విధముగా జిల్లాసమితి అధ్యక్షులు పంచాయతీసమితి అధ్యక్షులు, జిల్లా అనుబంధ సంస్థల అధ్యక్షులు, జిల్లానుంచివున్న శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులు జిల్లా సంఘాధ్యక్షులను ఎన్నుకోవాలనీ, ప్రదేశ్ కాంగ్రెసుచేత సరికి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, జిల్లా పరిషత్ అధ్యక్షులు, ప్రదేశ్ అనుబంధసంస్థల అధ్యక్షులు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు, కార్యదర్శిని ఎన్నుకోవాలనీ ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకటరావు సూచించారని తెలుస్తున్నది.

చిల్కూరు దేవాలయ భూములకు పరిహారం

ప్రభుత్వ అధికారులకు రైతుల విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 9: చిల్కూరు శ్రీ వెంగళేశ్వర స్వామి భూములు 35 ఎకరాలు ఉస్మాన్ సాగర్‌లో మునిగి ఎన్నోసంవత్సరాలయినా ఇంతవరకు 70 వేలదాకా రూపాయలను ప్రభుత్వం యివ్వవలసిన పరిహారం యివ్వలేదని అక్కడి రైతులు నిన్న రిజిస్ట్రార్ జనరల్ శ్రీ కె. ఎస్. అనంతరామన్, దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ హైదరాబాద్ లక్ష్మయ్య, సంయుక్త డైరెక్టర్ శ్రీ కోదాటి రంగారావు, హైదరాబాదు కలెక్టరు శ్రీ పి. వి. రత్నం చిల్కూరు దేవాలయాన్ని దర్శించినప్పుడు విన్నవించారు. కలెక్టరు యివ్వాళ రైతులను భూమిని కలుసుకోవలసినదని సూచించారు. దేవాలయ గోపురంపైన మొలిచిన గడ్డిని రైతులు తీసివేశారు. ఈ దేవాలయాన్ని జీర్ణోద్ధారం చేయవలెనని కూడా రైతులు కోరారు. ప్రభుత్వం అధికారులు ఈ విషయమై సత్వర చర్య తీసుకుంటామన్నారు.

బల్గేరియా ప్రథమ ఉపప్రధాని రాక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: బల్గేరియా ప్రథమ ఉపప్రధాని శ్రీ ఝివ్‌కో ఝివ్‌కోవ్ యీ సాయంత్రం యిక్కడికి వచ్చారు. వీరు దేశంలో ఆయిదురోజులు పర్యటిస్తారు,

ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రధాన ఆతిథ్య వ్యవహారాల ఉద్యోగి శ్రీ యస్. కె

రాష్ట్ర వార్తలు

గుడివాడనుంచి నీటి రిజర్వాయర్

ప్రభుత్వానికి విజ్ఞప్తి

గుడివాడ, సెప్టెంబర్ 5: పబ్లిక్ హెల్త్ ఇంజనీరు శ్రీ కృష్ణారెడ్డి మూవింటెంటెంట్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో వచ్చి, ఇక్కడ మంచి నీటి రిజర్వాయర్‌ను నిర్మించే స్థలాన్ని పరిశీలించారు. ఈ రిజర్వాయర్ మొదటి దశను 1964 ఆఖరుకు పూర్తి చేయించవలసినదిగా చైర్మన్ శ్రీ కోగంటి రాజ బాబయ్య కోరారు. ఈ సందర్భంలో ప్రభుత్వం లోద్దాటుకు తమ ఆధినందనలను తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన తేనేటి విందు అనంతరము కమీషనర్ శ్రీ సి. వి. శంకరరావు వందన సమర్పణ చేశారు.

రోటరీక్లబ్ సమావేశము

గత సోమవారం స్థానిక రోటరీ క్లబ్ సమావేశంలో జిల్లా సెషన్సు జడ్జి శ్రీ బి. ఆర్. చలపతిరావు "శీలము—ధర్మము" అను విషయంపై మాట్లాడుతూ, భాగ్యము కంటే ఆరోగ్యము, ఆరోగ్యముకంటే శీలము ప్రధానమనీ, దాన ధర్మములకు ఆదాయముతో సంబంధము లేదనీ, ప్రతి మానవుడు శీలముతోబాటు ధర్మ గుణమును అలవరచుకోవాలనీ అన్నారు. నిస్వార్థ సేవయే రోటరీ ఆశయమనీ, "సర్వజనముల సారమే ఇది అనీ శ్రీ చలపతిరావు అన్నారు. క్లబ్ అధ్యక్షుడు శ్రీ టి. ఎ. పురుషోత్తమరావు సమావేశమునకు అధ్యక్షత వహించారు. (స్వ. వి.)

నరసాపురంలో ఉపాధ్యాయ దినోత్సవం

(స్వకీయ విలేఖరి)

నర్సాపురం, సెప్టెంబర్ 7: స్థానిక పాఠశాలల ఆధ్యాపకులు, విద్యార్థులు మొగస్తాయం త్రం ఇక్కడ ఉపాధ్యాయ దినోత్సవాలు వైభవంగా జరిపారు. టౌన్ హైస్కూలులో జరిగిన ఉత్సవ సభకు స్థానిక కళాశాల ఇంగ్లీషు శాఖాధిపతి శ్రీ ఎస్. సి. ఎస్. రంగాచారి అధ్యక్షత వహిస్తూ, ఉపాధ్యాయిని కోరికకు అతీతునిగా వుంచాని, విద్యయొక్క లక్ష్యాలను సార్థకత సాధించేందుకు వీలుగా సంఘంలో ఉపాధ్యాయిని! తగిన హోదాను యివ్వాలని అన్నారు. ఉదయం ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం. గోపాలస్వామి జాతీయపతాకాన్ని ఎగురవేసి, విద్యార్థులు, అధ్యాపకుల సమావేశంలో ఉపన్యసించారు.

స్థానిక ప్రాథమిక పాఠశాల టీచర్లు, విద్యార్థులు కొత్తపేట మున్సిపల్ హయ్యర్ ఎలిమెంటరీ స్కూలులో సమావేశమై . మున్సిపల్ ఛైర్మన్ శ్రీ కె. రామకృష్ణమూర్తి అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకున్నారు. కమీషనర్ శ్రీ కె. శేషయ్య తెండాను ఎగురవేశారు. శ్రీయుతులు కె. శేషయ్య, టి. ఎస్. ఎస్. శర్మ, ఎస్. జి, ఎం. గుప్త లదితరులు ప్రసంగించారు. విద్యార్థులు వివోద ప్రదర్శన లివ్వగా, కా.వ్యదర్శి శ్రీ ఎస్. సూర్యనారాయణ వందనసమర్పణ చేశారు. మిషన్ హైస్కూలులో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ సభలో నర్సాపురం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. హరిరావు గోపయ్య "ఉపాధ్యాయుని" పాత్రతను గూర్చి ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. ఆనందరాజు కూడా మాట్లాడారు.

శ్రీ టి. ఎ. పాయ్‌కి సన్మానం

అనంతపురం, సెప్టెంబర్ 5: కెనరా బ్యాంకింగ్ సిండికేట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. ఎ. పాయ్ గత శుక్రవారం ఇక్కడికి వచ్చిన సందర్భంగా వారికి శ్రీ చిట్టా వెంకటస్వామి సెంట్రల్ బ్యాంకు జూబిలీ హాలులో విందునిచ్చి సత్కరించారు. శనివారం సర్వధ్యాన్లం బాలాజీ పైనాన్సింగ్ కార్పొరేషన్ పాలక వర్గము వారు విందు చేశారు. శ్రీ పి. లక్ష్మీ నారాయణరెడ్డి శ్రీ టి. ఎ. పాయ్‌కి స్వాగతం చెప్పారు. శ్రీ గోవింద రెడ్డి అతిథులను పరిచయము చేశారు. శ్రీ లక్ష్మార్థ నారాయణ వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

అత్తిలి గ్రామంలో టెలిఫోను కేంద్రం

తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 5: అత్తిలి గ్రామంలో మాన్యుయల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజికి ఇటీవల భీమవరం టెలిఫోను కేంద్రం ఇంజనీరింగ్ సూపర్‌వైజర్ శ్రీ ఎమ్. వి. రమణమూర్తి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అత్తిలి పంచాయతీ సమితి బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసరు అధ్యక్షత వహించారు. అత్తిలిక 6 వైర్ల లోపు గ్రామాలన్నిటికి ఫోనుల ఏర్పాటు చేయనలసిందిగా అత్తిలి వాణిజ్య మండలివారు కోరారు.

150 తులాల బంగారు స్వాధీనం

రాజమండ్రి, సెప్టెంబర్ 8: స్థానిక సెంట్రల్ ఎక్సైజు సూపరింటెండెంట్ శ్రీ టి. వి. సుబ్బయ్య తమ సిబ్బంది సహాయంతో మొన్న గోదావరి రైలుస్టేషన్‌లో ఒక వ్యక్తి నిలుచుకొని పట్టుకొని, ఆవ్యక్తివద్ద నున్న 150 తులాల బంగారాను పాతినపరచుకొన్నారు. బంగారు కంఠాలు అమలులోకి వచ్చినప్పటినుండి ఇంత తూక బంగారును, ఇలా కొనడం అరుదు. సెంట్రల్ ఎక్సైజు సూపరింటెండెంట్ పట్టుకొన్న వ్యక్తి రాజమండ్రి వాస్తవుడని తెలుసున్నది. (స్వ. వి.)

విజయవాడలో పారసౌకర్యాలు

అభివృద్ధిపరచేందుకు సంఘం ఏర్పాటు

విజయవాడ, సెప్టెంబర్ 7: సుందరమైన నిటి నస్లయ్, పారిశ్రామికులాంటి పారసౌకర్యాలను అభివృద్ధిపరిచేందుకు కృషిచేయాలన్న లక్ష్యముతో విజయవాడ పారకేంద్రసంఘము గతరాత్రి ఏర్పాటు చేయబడినది.

వందలు, అగ్నిప్రమాదాలు, అంటువ్యాధులు మొదలైన ప్రకృతి ప్రకోపాలకు గురయే వారికి సహాయపడేందుకుగూడా ఈ సంఘం ఒక లక్ష్యంగా పెట్టుకున్నది.

ఆంధ్రప్రదేశ్ కాయిరిపరిశ్రమ ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు ఈ సంఘం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సంఘం కార్యకర్తలను నియమించే అధికారము శ్రీ జి. ఎస్. రాజుకు యివ్వబడినది.

ఆంధ్రప్రదేశ్ భట్టరాజ సంఘ సమావేశం

విజయవాడ, సెప్టెంబర్ 5: ఆంధ్రప్రదేశ్ భట్టరాజసంఘ సమావేశం గత ఆదివారం శ్రీ వై. కె. వరదరాజు అధ్యక్షతన ఇక్కడ జరిగినది. వివిధ జిల్లాలకు చెందిన 25 మంది సభ్యులు హాజరైనారు. రాష్ట్ర సంఘ మజబజ సభను డిశంబర్ నెలాఖరున ఇక్కడ జరుపుటకు నిర్ణయించారు. శ్రీయుతులు పూడిమూడి నారాయణరాజు, ఇ. ఎన్. రాజు, డి. పుల్లంరాజు, చక్రాల తిరుపతి రాజు, కూరపాటి బంగారరాజు గార్లతో అస్థాన సంఘాన్ని ఏర్పాటు చేశారు.

చాగలమర్రిలో రైసుమిల్లు

కర్నూలు, సెప్టెంబర్ 5: కర్నూలు జిల్లా చాగలమర్రిలో ఆంధ్ర రైసు మిల్లుకు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ సి. పి. తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు. రుద్రవరం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ జి. తిమారెడ్డి, ఆళ్లగడ్డ సమితి అధ్యక్షుడు శ్రీ పి. పుల్లారెడ్డి తదితరులు ఉపన్యసించారు. సభ ప్రారంభంలో శ్రీ అల్లూరి ఆకస్మిక మృతికి సంతాపాన్ని ప్రకటించారు. శ్రీ ఎన్. రోశిరెడ్డి స్వాగతం చెప్పారు.

కాళహస్తి తాలూకాలోని పంచాయతీలు

కాళహస్తి, సెప్టెంబర్ 4: కాళహస్తి పంచాయతీ సమితి క్రింది 62 పంచాయతీలను 41 పంచాయతీలుగనూ, తొట్టంపేడు పంచాయతీ సమితిక్రింద 69 పంచాయతీలను 43 పంచాయతీలుగాను పునర్వ్యవస్థీకరణకు జిల్లా పంచాయతీ ఆఫీసరు ప్రతిపాదనలు పంపారు. రద్దు చేయబడే పంచాయతీలను ఎందుకు కలుపరాదో, ఆక్షేపణ లున్నయెడల 10 రోజులలో తెలుపవలసిందిగా జిల్లా పంచాయతీ ఆఫీసర్లారు. (స్వ.వి.)

గద్వాల గుమాస్తాల సంఘం కార్యవర్గం

గద్వాల, సెప్టెంబర్ 5: పై సంఘం వర్షసభ్య సమావేశం గత శనివారం జరిగింది. నూతన కార్యవర్గానికి క్రిందివారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శ్రీయుతులు ఎ. నారాయణ (అధ్యక్షుడు), ఆర్. మల్లారి రావు (ఉపాధ్యక్షుడు. (కె. భీమన్న (కార్యదర్శి), కె, మానన్న (కోశాధికారి), కె. నర్సన్న ఇంగూరు వెంకన్న, జి. తిమ్మన్న, సులేమాన్, బి. నరసింహులు, జి. పాండు, కె. నాగన్న (సభ్యులు) (స్వ. వి.)

తాడేపల్లిగూడెంలో ఆర్. టి. సి. బస్సుస్టాండు

తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 5: ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థవారుఇక్కడ నూతనంగా నిర్మించిన బస్సు స్టాండుకు మున్సిపల్ ఛైర్మన్ డా. కోడే వేంకట్రావు గత ఆదివారం ప్రారంభోత్సవం చేశారు.

ఇద్దరు వడ్డెవాళ్ల అరెస్టు

ఇళ్లచోరీల తాలూకు వస్తువుల స్వాధీనం

భద్రాచలం, సెప్టెంబర్ 4: ఖమ్మం జిల్లా ఎల్లందు గ్రామవాస్తవ్యుడైన వేముల వెంకడు అనేవ్యక్తిని సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. వి. అప్పల చారి అరెస్టుచేసి, రు 500 లు నిలువచేసే వస్తువులను స్వాధీనంచేసుకున్నారు. ముద్దాయి సస్థానిక పబ్ జైలులో రిమాండులో వుంచారు.

పోలీసు డిప్యూటి సూపరింటెండెంట్ శ్రీ రేవతిరావు పర్యవేక్షణక్రింద సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ చలమయ్య, శ్రీ కె. ఆర్. కె సత్యనారాయణగార్లు కొత్తగూడెంలో కల్లూరి మదనయ్య అనే వ్యక్తిని అరెస్టు చేసి 150 లు విలువచేసే వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఎల్లందు వాస్తవ్యుడే అయిన మదనయ్యను స్థానిక పబ్-జె ఇలో రిమాండులో వుంచుటకు ఇక్కడకు తెచ్చారు.

వేముల వెంకడు, కల్లూరి మదనయ్య—వీరిద్దరు వడ్డెవాళ్లు. పేరుమోసిన నేరస్థులని తెలుస్తున్నది. వీరిద్దరినుండి స్వాధీనంచేసుకున్న వస్తువులు నూరాడు, దుమ్మగూడెంలో జంగన ఇళ్లచోరీకు సంబంధించినవని తెలుస్తోంది. (స్వ. వి.)

వెయ్యిగాలనుల సారా ఊట స్వాధీనం

అనంతపురం, సెప్టెంబర్ 5: అనంతపురం జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసరు శ్రీ బి. రామచంద్రన్ సబ్—ఇన్‌స్పెక్టర్లు శ్రీ ఆదిమూర్తి, శ్రీ దుర్గయ్యగార్ల సహాయంతో గత శని, ఆది వారాలలో బుక్కరాయసముద్రము, ఆత్మకూరు నారాయణపేరం గ్రామాలలోని కొన్ని స్థలాలను సోదా చేసి 10 గాలనుల సారాయి, 1000 గాలనుల సారా వూట పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా 12 మందిని అరెస్టు చేసి, వారిపై సెకండ్‌క్లాస్ జుడిషియల్ మేజిస్ట్రేటు ఎదుట ఛార్జిషీటు దాఖలే చేశారు. (స్వ. వి.)

ఖాదర్‌పేట గ్రామంలో హరిజన దినోత్సవం

పామిడి, సెప్టెంబర్ 4: పామిడి పంచాయతీ సమితి ప్రాంతములోని ఖాదర్‌పేట గ్రామంలో గత శుక్రవారం హరిజన దినోత్సవం జరుపబడినది. ఈ సందర్భంగా పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కె. యల్లారెడ్డి అధ్యక్షత జరిగిన బహిరంగ సభలో బి. డి. ఒ శ్రీ నర్రావుల వేంకట సుబ్బారావు, విద్యా విస్తరణాధికారి శ్రీ లక్ష్మీపతి, సహకార విస్తరణాధికారి శ్రీ సిద్దయ్య, గ్రామ సేవకుడు శ్రీ వీరభద్రప్ప పాల్గొన్నారు. సమితి అధ్యక్షుడు శ్రీ చెన్నప్ప బహుమతులను పంపిణీచేశారు. వైజానిక కార్యక్రమాల అనంతరం 'జన గణమన'తో కార్యక్రమం ముగిసింది.



కర్నూలుజిల్లా పరిషత్తు సమావేశ మందిరానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఆగస్టు 26 న ప్రారంభోత్సవం చేశారు.

అంచెలవారీగా నే అణ్వస్త్రాల నిషేధం

చైనా ప్రతిపాదన తిరస్కరిస్తూ బర్మా రాజవాబు: ఉగ్రరాజ్యాల కృపికి తోడ్పడాలని సలహా

రంగూన్, సెప్టెంబర్ 8: అణ్వస్త్రాల నిషేధము, నిర్మూలనలపై పరిమిత ఒప్పందాన్ని దశలవారీగా కుదుర్చుకునేందుకు ఆతరువాత తత్ఫలితాలను ఒకటిగా కూడదీసుకోవడం ద్వారా నిరాయుధీకరణ లక్ష్యాన్ని పూర్తిగా సాధించేందుకూ సాయుధ సంపన్నమైన అగ్రరాజ్యాలకు ఆయుధాలు లేని దేశాలు వసతులు కల్పించాలి; సహాయపడాలి, అని బర్మా విప్లవ ప్రభుత్వము చైనా ప్రధాని చౌ-ఎన్-లైకి తెలియజేసింది.

అణ్వాయుధాలను పూర్తిగా నిషేధించడము, నాశము చేయడంపై చర్చిం చే నిమిత్తముఅన్ని దేశాల ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేయాన్న చౌ-ఎన్ లై ప్రతిపాదనకు సామాధానంగా ఆగస్టు 29 న బర్మాప్రభుత్వం పంపిన సమాధానములో పైసూచన చేయబడినది. బర్మాప్రభుత్వ సమాధానపత్రంలో విప్లవమండలి అధ్యక్షుడు జనరల్ నీవిన్ నలతికం చేశారు.

అగ్రరాజ్యాల మధ్య క్రమంగా దశలవారీగా ఒప్పందాలు కుదరటమువల్ల మాత్రమే నిరాయుధీకరణ సాధన మవుతుందనీ, చైనా ప్రభుత్వ ప్రతిపాదనను బాగా పరిశీలించడమైనదనీ, నిరాయుధీకరణ చర్యలు ఏవైనా గట్టిగా తీసుకు పరుగాలంటే ఆందులో కమ్యూనిస్టు చైనా పూర్తిగా పాల్గొనాలని బర్మాప్రభుత్వం తన సమాధానంలో వివరించింది.

'రాజీనామా చేశానసటం తప్పు'

—కోటక్ ప్రకటన

బొంబాయి, సెప్టెం 7: సుప్రసిద్ధ వియంటణ మండలి అధ్యక్షుడు శ్రీ జి. బి. కోటక్ నేడొక ప్రకటనచేస్తూ, "తాను రాజీనామా చేసి టు వచ్చిన వార్తలు సరికాదన్నారు. "పరోక్ష అవసరమైనంతవరకు అధ్యక్షుడు తెలి... ఇవేచేస్తూనే ఉంటాను" అని ఆయన అన్నారు.

పాకిస్తాన్ గుండా వర్తకానికి చిక్కులు

ఆఫ్ఘన్ రాయబారి ఆరోపణ

రావల్పిండి, సెప్టెంబరు 7: ఇతరదేశాల నుంచి పాకిస్తాన్‌గుండా ఆఫ్ఘనిస్తాన్‌కు వచ్చే వ్యాపారానికి చమన్ (బలూచిస్తాన్)వద్ద పాకిస్తానీ అధికారులు నానాటికీ ఎక్కువగా ఆటంకాలు కల్పిస్తున్నారని పాకిస్తాన్‌లోని ఆఫ్ఘనిస్తాన్ రాయబారి శ్రీ ఎం. మైవన్‌ద్వాల్ నేడు ఆరోపించారు. ఈ వ్యాపారం రెండు సంవత్సరాలపాటు నిల్చిపోయి, 46 రోజుల క్రితమే తిరిగి ప్రారంభమైంది.

శ్రీ మైవన్‌ద్వాల్ విన్న పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జడ్. ఎ. భుట్టోను కలుసుకుని వచ్చినమీదట నేడు పి.టి.ఐ. విలేఖరితో మాట్లాడుతూ టోర్‌ఖామ్ (కైబర్)గుండా జరిగే వ్యాపారం సిఫీగానే కొనసాగుతోందని తెల్పారు.

"కాని చమన్‌వద్ద పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. అక్కడ చాలా తరచుగా ఆవరోధాలు కల్పిస్తున్నారు. ప్రతి తడవ ఉన్నతాధికారులు దోక్యం కల్పించుకోవలసి వస్తోంది. ఇట్లా జోక్యం కల్పించుకున్నా, ఆవరోధాలు పోవటంలేదు" అని కూడా ఆయన అన్నారు.

కొన్ని సందర్భాలలో ఈ ఆవరోధాల మూలంగా, సరిహద్దును మూసివేశారనే భావించవలసివస్తోందనీ, ఇప్పుడు ఇవి స్వల్పమైన సమస్యలుగానే కనిపిస్తున్నా, ఇవే పెద్ద సమస్యలుగా పరిణమించే అవకాశం లేకపోలేదనీ ఆయన వివరించారు.

ఆగస్టు 12వ తేదీన తన అధికార పత్రాలను అధ్యక్షుడు శ్రీ ఆయూబ్‌ఖాన్‌కు అందజేసిన తరువాత శ్రీ మైవన్‌ద్వాల్ పాకిస్తాన్ విదేశాంగమంత్రిని కలుసుకొనటం ఇదే మొదటిసారి.

పఖ్తూనిస్తాన్ సమస్యపై మీరు శ్రీ భుట్టోతో చర్చించారా? అని విలేఖరులు, తమ చర్చల వివరాలు చెప్పదలచుకోలేదని రాయబారి సమాధానం ఇచ్చారు.

నేపాల్ రాజుకు గౌరవ డాక్టరేట్ బిరుదు

జమ్మూ కాశ్మీర్ విశ్వవిద్యాలయంచే ప్రదానం

శ్రీనగర్, సెప్టెంబరు 7. జమ్మూ కాశ్మీర్ విశ్వవిద్యాలయం, నేపాల్ రాజమహేంద్రకు, నేడిక్కడ ప్రత్యేకంగా ఏర్పాటుచేయబడిన పట్టప్రదానోత్సవంలో గౌరవడాక్టరేట్ డిగ్రీని బహూకరించింది.

రాజు, యీ సందర్భంలో ముక్తసరిగా మాట్లాడుతూ కాశ్మీర్‌లోని ఆత్యున్నతమైన విజ్ఞానసంస్థతో తన పేరును సన్నిహితం చేయాలనే యీ నిర్ణయం నేపాల్ రాజ్యానికే గౌరవాన్ని ఆపాదిస్తున్నదన్నారు.

భారత ఉపఖండంలో కాశ్మీర్ స్థానానికి ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు

కాశ్మీర్ సదర్-ఐ-రియాసత్ శ్రీ కరణ్ సింగ్, నేపాల్‌ను రెండుసార్లు దర్శించినందుకు పూర్వం తెలుపుతూ యీ విధమైన రాకపోకల వల్ల పరస్పర సంబంధాలు మరింత పటిష్ఠం కాగలవని నేపాల్ రాజు చెప్పారు.

అమర్‌నాథ్ యాత్రికోసం తానుకాశ్మీర్‌కు వచ్చి ఉన్నానంటూ అయితే బడ్‌గామ్ భూకంపదుర్ఘటన యీ సమయంలోనే ఘటిల్లటం తనకు విచారం కలిగించిందన్నారు.

నేపాల్ రాణీత్వా, నేపాల్ మంత్రిమండలి అధ్యక్షుడు డా. తులసీగిరి, శ్రీమతిగిరి భారత దేశంలోనే నేపాలి రాయబారి ఆలీ ఖాన్ నేపాల్‌లో భారత రాయబారి శ్రీ పార్థీస్ రిచర్డ్ ప్రభృతులు యీ ఉత్సవానికి హాజరైనారు.

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాద్, సెప్టెం 5: నల్గొండ జిల్లా కలెక్టర్, మేజస్ట్రేటు శ్రీ అల్లాయార్‌ఖాన్ ఆహార, వ్యవసాయ శాఖలో ప్రభుత్వ ఉపకార్యదర్శిగా శ్రీ ఎ. ఆర్. గోపాలన్ స్థానే నియమించబడ్డారు.

ఆహార, వ్యవసాయశాఖలో ప్రభుత్వ ఉపకార్యదర్శి శ్రీ ఎ. ఆర్. గోపాలన్ హోంశాఖ ప్రభుత్వ ఉపకార్యదర్శిగా శ్రీ గురు దాస్, ఐ. ఎ. ఎస్. స్థానే బదిలీఅయ్యారు.

ఆంధ్రప్రదేశ్ ఇండియన్ ఎడ్మినిస్ట్రేటివ్ సర్వీసు కేడర్‌లో ఏర్పడిన ఖాళీలమేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సర్వీసులో వున్న యీ దిగువ ప్రకటించినవారిని ప్రమోషన్ కోటాపై నిర్మించడం జరిగింది. ఈ నియామకం ఆయా పేరుకు ఎదురుగా యివ్వబడ్డ తేదీలనుండి అమలులోకి వస్తుంది.

1. శ్రీ మహమ్మద్ మజరుల్ హక్ (1-4-62.)
2. శ్రీ టి. వేదాంతం (8-8-62.)
3. శ్రీ ఎమ్. చంద్రమౌళి రెడ్డి (10-1-63.)

పెలవు అనంతరం శ్రీ కె. హెచ్. అహమ్మద్ ప్రణాళిక, పరిపాలనాశాఖలో ప్రభుత్వ ఉపకార్యదర్శిగా శ్రీ ఎమ్. ఎస్. భారతి స్థానే నియమించబడ్డారు.

బనారసులోని ప్రభుత్వ పాడిక్షేత్రంలో లోగడ సూపరింటెండెంట్‌గా వున్న శ్రీ కె. కోటయ్య తూర్పుగోదావరిజిల్లా కాకినాడలోని పశువైద్యశాలలో వెటరినరీ అసిస్టెంట్ సర్జనుగా నియమించబడ్డారు.

నారాయణగూడా పశువైద్యశాలలో జిల్లా వెటరినరీ అధికారి శ్రీ ఎమ్. పూర్ణచంద్రరావును హైదరాబాదులో ప్రదర్శనాధికారిగా బదిలీచేశారు.

బ్రహ్మపత్రర హైదరాబాదు వినియోగదారుల సహకారస్టోర్సు లి. (హైదరాబాదు) డిప్యూటీ రిజిస్ట్రారు సర్వపాలనాధికారి శ్రీ డి. భోజరాజుకు 60 రోజుల శెలవు మంజూరుచేయబడినది.

సహకారసంఘాల డిప్యూటీ రిజిస్ట్రారుగా తాత్కాలికంగా నియమించబడిన సహకార సంఘాల సబ్ రిజిస్ట్రారు శ్రీ కె. గిరిరెడ్డి పశ్చిమగోదావరిజిల్లాకు చెందిన నిడదవోలులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తాటిబెల్లం సహకార సమాఖ్య లి. డిప్యూటీ రిజిస్ట్రారుగా, కార్యదర్శిగా శ్రీ మహమ్మద్ కమ్రుద్దీన్ స్థానే నియమించబడ్డారు. శ్రీ కమ్రుద్దీన్‌ను బదిలీ చేయడం జరిగింది.

"దావాలో పార్టీని కానే కాదు"

సుప్రీంకోర్టు తీర్పుపై శ్రీ కైరాన్ వ్యాఖ్యానం

అమృత్‌సర్, సెప్టెంబరు 8: పంజాబ్ ప్రభుత్వపు సుప్రీంకోర్టులో డా॥ ఎస్. ప్రతాప్‌సింగ్ చేసుకున్న అప్పీలు విషయమై తమ వాదాన్ని సమర్థించటానికి తాము ఆ కేసుకు సంబంధించిన పార్టీ వికానని,తనకు విషయాలను వివరించే అవకాశాలూడా ఎవరూ యివ్వలేదని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ చెప్పడిచేశారు

నిన్నరాత్రి ఇచ్చట కు సమీపంలోఉన్న ఖదూర్ సాహిబ్‌లో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ వారు ప్రతిపక్షాన్ని ఏకం కావటం ఒక 'అవసరమైన పనియే'నన్నారు. వారికి ఒక ఉమ్మడి కార్యక్రమంలేదని దేశ స్వాతంత్ర్యాన్ని సంరక్షించాలనే విషయంలో వారికి యిప్పుడు ఎటువంటి అనక్తిలేదని వారన్నారు:

అవకాశం దొరికినప్పుడల్లా తనను దుయ్యబట్టటమే ప్రతిపక్షాల పనిగా ఉన్నదని వారు చెప్పారు.

పరిష్యాలో వరదలు: 11 మంది మృతి

తైకోడ్, సెప్టెంబరు 7: ఉత్తర పరిష్యాలో ఆహార్‌నమీపాన ఒక గ్రామంలో వరదలలో కొట్టుకుపోయినందున 11 మంది మరణించారని, 30 మందిపైగా గాయపడ్డారని ఇక్కడి వర్గీకులు ప్రకటించాయి.

శ్రీ వాసవీ వైద్యసహాయ సమాజంవారి చికిత్సా గృహం

భక్తవత్సలం ప్రారంభోత్సవం: ఉత్తరమద్రాస్ వణిక్ప్రముఖుల వివరణ ప్రశంస

మదరాస్, సెప్టెంబరు 8: పరిణతులు రైసవారు తాము గడించిన ద్రవ్యాన్ని ధర్మకార్యాలనిమిత్తం ముఖ్యంగా బీదలకు సరసమైన వెలలకు వైద్యసదుపాయాలు కల్పించటానికి వినియోగించాలని మదరాస్ లా అండ్ క, విద్యాశాఖామంత్రి శ్రీ యం. భక్తవత్సలం, నిన్న సాయంత్రం యిక్కడ జార్జిటౌన్‌లోని వరదాముదలియార్ స్ట్రీట్‌లో "శ్రీవాసవీ వైద్య సహాయ సమాజం"వారి చికిత్సాగృహానికి ప్రారంభోత్సవం చేసి ప్రారంభించారు.

శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం ధర్మకర్త, అధ్యక్షుడు అయిన శ్రీ కోల్లా వెంకట కన్నయ్యసెట్టి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ భక్తవత్సలం, ఈ సమాజంవారిని ఉద్దేశించి మాట్లాడుతూ "మీరందరూ గృహస్థులు, వ్యాపారస్థులు అయిన వణిక్ప్రముఖులు. ధనార్జన మీకు బాగా తెలుసు. ఆ విధంగా గడించిన ద్రవ్యాన్ని అన్నదానము మొదలైన సత్సంతానాలను విధంగా వినియోగించవలసింది గూడా మీకు తెలిసియే ఉంది. ఈ కాలంలో బీదలకు వైద్యసదుపాయాలు కల్పించటం చాలా ముఖ్యం శ్రీ వాసవీ వైద్యసమాజంవారి చికిత్సాగృహాన్ని ప్రారంభిస్తున్నందుకు ఆనందిస్తున్నాను" అన్నారు.

నగరంలో యిప్పుడున్న ఆస్పత్రులుకాక, రెండవ జనరల్ ఆస్పత్రిని కోయంబాకం-పుదూర్ ప్రాంతంలో నెలకొల్పుటానికి కృషి జరుగుతున్నదని మంత్రి చెప్పారు.

శ్రీ వాసవీ వైద్యసహాయ సమాజం అధ్యక్షుడు శ్రీ ఆర్. పద్మనాభచెట్టి మంత్రికి, తదితర అతిథులకు స్వాగతం చెప్పి సమాజపు, గౌరవ కార్యదర్శి శ్రీ ఆర్. ఆర్. నాథ్, సమాజం చరిత్రను వివరించారు. ఈ చికిత్సాగృహాన్ని ప్రారంభించటానికి 1961 నుంచి కృషి జరుగుతున్నదనీ, శ్రీ వంకాయలకుప్పయ్య శ్రేష్ఠి వైశ్యవృత్తి పాలనవర్గంవారి సహకారాలతో యీ చికిత్సాగృహాన్ని యిక్కడ తేరవటానికి వీలేర్పడ్డదనీ చెప్పారు.

ఈ చికిత్సా గృహానికి యం. బి. బి. యస్. నైద్యుడొకరు నియమింపబడ్డారనీ, ఆధునిక మార్గాలలో కులమత నిమిత్తలేకుండా ప్రజలకు వైద్యసదుపాయం కల్పించటమే తమ లక్ష్యమనీ ఆయన తెలిపారు.

ఈ చికిత్సాగృహానికి వెయ్యినొక్క రూపాయలు చొప్పున నిరాశ్రయిచ్చింపా క్రింది దాతల పేర్లను శ్రీ సి. మనోహర్ చెట్టి చదివారు: శ్రీయుతులు ఆర్. పద్మనాభచెట్టి, కె రంగనాథంచెట్టి, యం. రాజాకృష్ణయ్య, వేమా బాపయ్య చెట్టి, ఆర్. ఆర్. నాథం, జి. వి. సుబ్బారావు, జి. వి. సుబ్బారావు, జి. బి. ఆదినారాయణగుప్త, పి. వెంకటసుబ్బయ్య చెట్టి, కె. రాధాకృష్ణయ్య చెట్టి, కె. రామచంద్ర చెట్టి, బి. నిత్యనాథం, యం. మంగయ్యచెట్టి, యం. రంగనమ్మార్ చెట్టి, పూరాను బ్బరాయులు చెట్టి, డి. వెంకటసుబ్బయ్య చెట్టి, పి. సోమను దురావు, జి. నరసయ్య చెట్టి, వి. రంగనాథం చెట్టి, సి. పెరుమాల్ చెట్టి, శ్రీమతి దేవూరి కమలమ్మ.

శ్రీ పి. రాజమన్నార్ చెట్టి అండ్ సన్సువారు, శ్రీ ఆర్. వి గిరియప్ప అండ్ సన్సువారు చెరి రు. 500/- యిచ్చారు.

ఈ ఉత్సవం జయప్రదం కావాలని కోరుకూ మదరాస్ గవర్నర్ శ్రీ విష్ణు రాం మేధీ, శ్రీ పి. వి. రాజమన్నార్ ప్రభృతులు సందేశాలు పంపించారు.

తరువాత బ్రిటిష్ సమాచారశాఖకు చెందిన శ్రీమతి వెస్లీ రోడన్ దంపతులు చిత్రసేకరణకు వచ్చిన మొదటి జట్టును పరిచయం చేశారు.

ఈ సందర్భంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి చిత్రపటం ఒకదానిని శ్రీ భక్తవత్సలం ఆవిష్కరించారు.

శ్రీ సి. గోవిందరాజులు వందన సమర్పణ చేస్తూ, యీ చికిత్సా గృహస్థానలో అన్నిరకాల తోడ్పడిన శ్రీ లోచన్‌దాస్ శ్రీ లక్ష్మీచందీగాంధీ, డా. వై. సి. చెల్లప్ప, ఏ. సత్యనారాయణగార్లకు ధన్యవాదాలు అర్పించారు.

నలుగురు నావికులు హత్య: సామగ్రి దోపిడి

ఇండోనీషియన్ సముద్రపు దొంగల ఘాతుకం

సింగపూర్, సెప్టెంబర్ 7 సా సముద్ర ప్రాంతంలో ఇండోనీషియన్ సముద్రపుదొంగలు సింగపూర్ మోటార్‌లాంచీ అటకాయించి, ఆ లాంచీలోని నలుగురు నావికులను హత్యచేసి 10 వేల మిలియన్‌ధాలర్ల విలువగల సరుకులు దోచుకుపోయినట్లు ఇవాళ ఇక్కడికి వార్త అందింది.

కోసీనదికి వరదలు

అనేకగ్రామాల ముంపు

రాంపూర్, సెప్టెంబర్ 8: కోసీనది పొంగి మొదాదాబాద్ జిల్లాలో అనేక గ్రామాలను ముంచివేసినట్లు తెలియవచ్చింది.

దుర్తారీకి మిలాక్ అనే గ్రామం పూర్తిగా మునిగిపోయింది. ప్రతివారం సదికి నీరుపడే నైనిటాల్, ఆల్మోరాజిల్లాలో విపరీతంగా వర్షాలు కురిసినందున కోసీనదికి వరదలు వచ్చాయి.

నైజీరియా ప్రతిపక్ష ఉపనాయకునికి 15 ఏళ్ళ ఖైదు శిక్ష

లాగోస్, సెప్టెంబర్ 7

రాజధాని వార్తలు

జపాన్‌లో వత్తుత్తి కృషి ఫలితం

డాక్టరు ఇచిహోషికావా ఎత్తిచూపు

హైదరాబాద్, సెప్టెంబరు 8: దిల్లీయ ప్రపంచ సంగ్రామానంతరము జపానును బాధిదనుండి పుద్ధరించవలసి వచ్చిందని ఆసియా వుత్పాదన వ్యవస్థ ప్రధానకార్యదర్శి డాక్టరు ఇచ్రోషికావా నేడు ఇక్కడ చెప్పారు

"దేశం ఆర్థికవ్యవస్థ ఛిన్నాభిన్నమైంది. పరిశ్రమలు నశించాయి. జీవితమే గడ్డుతనమైపోయింది." అన్నారు ఆయన.

ఆంధ్రప్రదేశ్ వుత్పాదనకుండలి ఆధ్వర్యంలో మాట్లాడుతూ ఇప్పుడు పరిస్థితిమారి జపాన్ ఆర్థికవ్యవస్థను అభివృద్ధి చేసుకుంటూ పునర్నిర్మాణానికు కృషిచేస్తున్నదని డాక్టరు ఇషికావా చెప్పారు.

సభకు భారత ఆర్థిక వ్యవహారాల సంస్థ డైరెక్టరు శ్రీ ఎస్. కే. అయ్యర్ అధ్యక్షత వహించారు.

"ఆర్థికరంగంలో మూడు సూత్రాలపైన వుత్పత్తి కార్యక్రమం నిర్వహించవలసి వచ్చింది. అమెరికాతోనూ పాశ్చాత్యదేశాలనుండి ఎంతో నేర్చుకోవలసి వచ్చింది." అని చెప్పారు. ఈ కృషి ఫలితంగా జపానులో వుత్పత్తి సంవత్సరానికి 10% అధిక మవుతోందన్నారు.

ప్రారంభములో శ్రీ మాచర్ల రామారావు స్వాగతం చెప్పారు.

ఆడంబర నిర్మూలన సత్యాగ్రహం

గోరాకు స్వతంత్రపార్టీ నాయకుని మద్దతు

హైదరాబాద్, సెప్టెంబరు 7 మంత్రులు ఆడంబరము తగ్గించుకోవాలనికోరుతూ గోరా ప్రారంభించిన సత్యాగ్రహమును శాసన సభలో స్వతంత్రపార్టీ ఉపనాయకుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు సమర్థించారు.

"గోరా వాడమును హృదయపూర్వకముగా బలపరుస్తున్నాను. ఈ సిద్ధాంతమును మంత్రులకేగాక శాసనసభ్యులకు కూడా వర్తింపజేయాలి. ప్రజాప్రతినిధులలో హృదయపరివర్తనమునకు ఆందోళన సాగించాలి" అని శ్రీ నాయుడు అన్నారు

గోరా సిద్ధాంతముతో వికీభవిస్తున్న మన్త్రులలో చిన్న ఇంటికి మారి ముఖ్యమంత్రి పథకానికి ఆదర్శప్రాయం గావడము మంచిదని శ్రీ నాయుడు చెప్పారు.

ఆర్.టి.సి. ఉద్యోగుల ప్రదర్శనం

హైదరాబాద్, సెప్టెంబర్ 7: యూనియన్ వారుకూడా ఆర్.టి.సి. ఉద్యోగులు నిన్న నగర బస్సు స్టేషన్ సికింద్రాబాద్ డిపోలముందు ఊరేగింపుగా ప్రధాన కార్యనిర్వాహకుని కార్యాలయానికి వెళ్ళారు.

నల్లదుస్తులు ధరించాలని, అదనపు పనికి ఇవ్వవలసిన వేతనములు చెల్లించాలని, ప్రమోషనుకు ప్రతిబంధకముగా వుండే నిబంధనలను రద్దుచేయాలని కోరుతూ ప్రదర్శకులు నినాదాలుచేశారు.

కార్పొరేషన్ కార్యాలయంముందు జరిగిన సభలో ప్రధాన కార్యదర్శి శ్రీ అంజయ్య కార్మికుల కోర్కెలను వివరించేశారు. శ్రీయుతులు ఆబ్రహాం, ఎ. రాములు, పి. రంగారావరావు ఉపన్యసించారు.

ఆ తరువాత కార్మికసంఘ రాయబారవర్గం చీఫ్ ట్రాఫిక్ మేనేజరు శ్రీ పి. కె. దొరస్వామిని కలుసుకున్నారు.

అల్లూరి మృతికి నగర కాంగ్రెసు విచారం

హైదరాబాద్, సెప్టెంబరు 8: శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అకాల, ఆకస్మిక మృతికి సంతాపము తెలుపుటకుగాను నిన్న పాయంత్రము నగర కాంగ్రెసు కార్యాలయంలో సంతాపసభ జరిగింది. శ్రీ బి. రాందేవ్ అధ్యక్షత వహించారు.

మేయరు శ్రీ బి. యల్. గుప్తా, కార్పొరేషన్ సభ్యులు, శాసనసభా సభ్యులు పాల్గొనారు.

శ్రీయుతులు సీతయ్యగుప్తా, ఎర్రం సత్యనారాయణ బయాబార్, కె. వి. నరసింహారావు, రహమత్ అలి, గంటి లక్ష్మీనారాయణ, బి. యల్. గుప్తా, అల్లూరి జీవితము, దేశసేవ గూర్చి మాట్లాడారు.

అంతా నిండు సంతాప తీర్మానమును ఆమోదించారు.

పెర్లిన్స్ - బెంజ్ - మెర్సిడీస్
ఇంధన పంపులు & నాజిల్ హోల్డర్లు
సర్వీసింగ్ & కేలిబ్రేటింగ్
పనులున్నవి మరియు
నాజిల్స్
రీకండిషనింగ్ పనులున్నా
నేర్పరులైన ఇంజనీర్లచే చేయబడి,
నిర్ణీత కాలమునకు డెలివరీ ఇవ్వబడును.
వివరములకు :
అధికృత డ్రైవ్ బాస్ సోల్ సేలర్లు
ఇండస్ట్రియల్ ఇంజనీర్స్,
325, తంబు చెట్టి వీధి, మద్రాసు-1
టెలిఫోన్ నెం. 23483

తూనికలచట్టం ఉల్లంఘన: వర్తకునికి జరిమానా

హైదరాబాద్, సెప్టెంబర్ 8: ఆంధ్రప్రదేశ్ తూనికలు, కొలమానాల (అమలు) చట్ట నిబంధనలను ఉల్లంఘించినందుకు తాడేపల్లిగూడెం వాస్తవ్యుడు బొలుగు చిన్నమూర్తన్నపై తాడేపల్లిగూడెం తూనికలు, కొలమానాలశాఖ ఇన్‌స్పెక్టరు నేరారోపణ చేశారు.

కొవ్వూరు ఆదనపు బెంచ్ మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ సేను విచారణ జరిపి నేరస్థునికి రూ 50 జరిమానా విధించారు.

సచివాలయశాఖల పనివేళలలో మార్పులు

సచివాలయశాఖల పనివేళలను ఉదయం 11 గంటలనుంచి సాయంత్రం 5-30 నిమిషాల వరకు మారుస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులుచేసింది. ఈ ఉత్తర్వు తక్షణమే అమల్లోకి వస్తుంది. మధ్యాహ్నం 1 గం. సా. 3 గంటలమధ్య అరగంటసేపు భోజనానికి విరామ వుంటుంది.

పశుపోషణశాఖలో ప్రచార విభాగం

పశుపోషణశాఖ కార్యక్రమాలు, పశుపోషణ, నిర్వహణ, వ్యాధుల నిరోధనతదితర విషయాలలో ఈశాఖ, పశువుల యజమానులకు కలుగజేసే సౌకర్యాలను గూర్చి విస్తృతంగా ప్రచారంచేసే నిమిత్తం పశుపోషణశాఖలో ప్రచార విభాగాన్ని వెంకొల్పారు. ఈ విభాగం ఈ వెంట మొదటితేదీనుంచి పనిచేస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర గోసంవర్ధనమండలుల సంయుక్త ఆధ్వర్యంలో ఈ విభాగం నిర్వహించబడుతున్నది.

ఈ విభాగం పశుపోషణకు సంబంధించిన సమస్త అంశాలపై ప్రాంతీయభాషలో కరపత్రాలను, ఫోల్డర్లను ప్రకటిస్తుంది. పశుప్రదర్శనలను, సంతలను ఏర్పాటుచేస్తుంది. పశుసంపదపై చలనచిత్రాలు ప్రదర్శిస్తుంది. పశుగణాభివృద్ధికి సంబంధించిన అన్ని విషయాలపై సమాచారం అందజేస్తుంది.

వన్యమృగ సంరక్షణ వారోత్సవ పోటీలు

వన్యమృగసంరక్షణ వారోత్సవాలకు సంబంధించిన వ్యాస, నాటిక, చిత్రలేఖన ప్రదర్శన పోటీల గడువులను యింతకుముందు తెలియజేసినట్టు గాక 1963 సెప్టెంబరు 15 వ తేదీవరకు పొడిగించడం జరిగింది. గడువుదాటిన తరువాత వచ్చే ఎంట్రీలు పరిశీలించబడవు.

దంపుడుబియ్యం పారిశ్రామిక సహకార సంఘం

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 5: స్థానిక దంపుడు బియ్యం పారిశ్రామిక సహకార సంఘానికి 1963—64 సంవత్సరానికి క్రిందివారితో నూతన కార్యవర్గం ఎన్నుకోబడినది. శ్రీయుతులు ఇ. చిన్నప్ప (అధ్యక్షుడు), బి. సత్యనారాయణ (ఉపాధ్యక్షుడు) ఎన్. చంద్రయ్య (కార్యదర్శి), డి. విఠలయ్య (కోశాధికారి), ఎన్. బలరామ్, కె. రామయ్య, కె. బాలకృష్ణయ్య, జి. పుల్లయ్య, పి. కొండారెడ్డి, కె. బుచ్చన్న (సభ్యులు).

నేషనలిస్టు చైనా విదేశాంగమంత్రి శ్రీ షెన్ చాన్-హూయన్ ఈనెల 2 వ తేదీన ఫ్రాన్సు అధ్యక్షుడు జనరల్ డిగాల్‌ను కలుసుకున్నారు ఎలిసీపాలెస్‌నుండి వస్తూ జనరల్ డిగాల్ సైనికోద్యోగి మేజర్ లెక్విలెట్‌తో కరచాలనం చేస్తున్నప్పటి చిత్రం —యు. పి. ఐ.

కెనెడీపట్ల జనం అలక్ష్యం అమెరికాలో తీవ్రనిరసన

సహాయం నిలుపుదలకు సెనెటర్ల యత్నం

వాషింగ్టన్, సెప్టెంబర్ 8: దక్షిణ వియత్‌నామ్‌లో ప్రమాదకరంగా పరిణమిల్లుతున్న పరిస్థితులకు సర్దుకుపోయే తరహాను అమెరికా ఇక అవలంబించదలచలేదని తెలుస్తున్నది.

జెనెరల్ కుటుంబ ప్రభుత్వ నాయకత్వాన్ని నోటిమాటగా మందలించడం వినా మరేమీ చెయ్యడానికి అమెరికా అంగీకరించడంలేదని, లేదా అమెరికా మరేమీ చెయ్యడంలేదని ఒక అభిప్రాయం ప్రచారంలో వుంది.కాని ప్రస్తుత పరిస్థితులు చూడగా జెనెరల్‌తో అమెరికా ప్రభుత్వం బలాబలాలు తేల్చుకోవచ్చని పరిస్థితి ఏర్పడిందనే చెప్పవచ్చు.

క్రిందటి సోమవారంనాడు అమెరికా అధ్యక్షుడు కెనెడీ నిశిత సమర్థులు చేసినప్పటికీ అమెరికాను జెనెరల్ ప్రభుత్వం ఖాతరు చెయ్యనందువల్ల అమెరికా ప్రజలలో తీవ్రనిరసన భావం ప్రబలింది. వియత్‌నామ్. ప్రభుత్వాన్ని ప్రత్యేకించి నూకుటుంబాన్ని వారు గర్హిస్తున్నారు.

సైగాన్‌కు ఇప్పుడు అమెరికానుంచి నగదు రోజుకు 15 లక్షల డాలర్ల సహాయం అందుతున్నది. బౌద్ధులపై అప్రమాలను వెంటనే నిలిపివేయకపోతేను, ప్రభుత్వంలో ప్రజాస్వామిక శక్తులనువృద్ధిపరచకపోతేను ఈ సహాయం యావత్తునూ రద్దుచెయ్యాలని చాలామంది సెనెటర్లు వాదిస్తున్నారు. చివరికిది ఏ రూపం ధరించబోతుందో యింకా స్పష్టం కాలేదు. అమెరికన్ అధికారులు మొత్తానికి కఠిన విధానాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తున్నది.

అమెరికా కాంగ్రెస్ ఏకక్షికక్కడ సహాయానికి కోతలు పెడుతూవున్నందువల్ల దక్షిణ వియత్‌నామ్ విషయంలో వినవడుతున్నది, కనపడుతున్నది కేవలం బెదిరింపు మాత్రమే కాదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

జెనెరల్ ప్రభుత్వం అమెరికాప్రభుత్వ వ్యతిరేకధోరణిని కొనసాగిస్తే వియత్‌నామ్‌నుంచి 12 మేమంది అమెరికన్ సైనికులను రప్పించవలసిందిగా యిక్కడ ఆందోళన ప్రారంభం కావచ్చునని కొంటున్నారు. ఇందువల్ల అమెరికా అనిశ్చిత పరిస్థితిలో చిక్కుకొనిపోయి జెనెరల్‌కే లాభంకలిగే ప్రమాదంకూడా వుంది.

ఇటు సహాయం రద్దుచెయ్యడానికి గాని, అటు సేనలను రప్పించడానికి కాని శ్రీ కెనెడీ అంగీకరించలేదు. ఎందుచేతనంటే ఒకవేళ అట్టి గట్టి చర్య తీసుకొంటే వియత్‌నామ్‌పై వియత్‌కాంగ్ ఆధిపత్యం రాకమానదని కెనెడీ అభిప్రాయం.

ఆసియా, ఆఫ్రికా రాజ్యవర్గం అభ్యర్థన ననుసరించి సమితిలో దక్షిణవియత్‌నామ్‌లో బౌద్ధులపై నిరంకుశత్వం గురించి చర్చ జరిగినప్పుడు జెనెరల్ ప్రతినిధికి వత్తాసుయిచ్చే స్థితిలో అమెరికా వుంచదలచలేదు. అలా వుంటే ఆసియాలో అమెరికాకు కళంకం రాకతప్పదు.

ఈ పరిస్థితులలో దక్షిణవియత్‌నామ్‌లోపే అంతర్యుద్ధం వంటిదివచ్చి కమ్యూనిస్టు వ్యతిరేకులు, మితవాదులు అయినవారు అధికారంలోకివస్తే అమెరికా బాధపడదనే చెప్పవచ్చు. శ్రీ జెనెరల్ అమెరికానుంచి సైనిక సహాయంపొందుతూ తనసైన్యం భక్తిప్రపత్తులను నిలుపుకొంటున్నంతవరకు దక్షిణ వియత్‌నామ్ ప్రభుత్వానికి చలనం వుండదు.

ఆర్థికంగా, సైనికంగా ఒత్తిడితెచ్చి, అవసరమైతే గూఢచారిశాఖనుకూడా ఉపయోగించుకొని అమెరికాయే ఎందుకు ప్రభుత్వాన్ని మార్చివేయదు? అని కొందరు ప్రశ్నిస్తున్నారు.

జెనెరల్ ధోరణిచూస్తే ఆసియాలోని మరికొన్ని మిత్రరాజ్యాలు కూడా తిరస్కారవైఖరి అవలంబిస్తున్నందుకు అమెరికా బాధపడుతున్నట్లు తెలుస్తున్నది.

పాకిస్తాన్ సమస్య

చైనాతో పొత్తు తగ్గించగలమని హామీయివ్వలేమని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ చెప్పిన విషయాలను అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ బాల్ అమెరికా అధ్యక్షుడు కెనెడీకి నివేదించబోతున్నారు.

దక్షిణకొరియా విప్లవ నాయకసంఘం ముఖ్యుడు జనరల్ పార్క్ మరీబరితప్పి వ్యవహరిస్తున్నారు. దక్షిణ వియత్‌నామ్‌లో తిరిగి జరిగే ఎన్నికలుకూడా అమెరికాకు పరీక్షవంటిది.

ఈ పరిస్థితులలో ఆసియాలోని (అమెరికన్) మిత్రరాజ్యాలలో అమెరికా కఠినవైఖరి రుచిని ముందుగా దక్షిణవియత్‌నామ్ చూడగలదను కొంటున్నారు.

బౌద్ధ సన్యాసుల ఆత్మబలిహత్యలని జెమ్ సోదరుని వాదం

రోమ్, సెప్టెంబర్ 7: ఇటీవల దక్షిణ వియత్నాంలో అగ్నికి ఆహుతి అయిన బౌద్ధ సన్యాసుల మృతులు ఆత్మహత్యకావనీ, హత్యాభియోగాలనీ దక్షిణ వియత్నాం అధ్యక్షుడు నోదిన్ జెమ్ సోదరుడు ఆర్చిబిషప్ నోదిన్‌తర్ వర్ణించారు.

సైగాన్‌లో స్వయంగా దహించుకొనిపోయిన వృద్ధ సన్యాసి, నిజానికి పెట్రోలు చల్లబడి నిప్పు పెట్టబడ్డారని ఆయన చెప్పారు.

సైగాన్‌లో పత్రికా సంపాదకుల అరెస్టు

సైగాన్, సెప్టెంబర్ 7: సైగాన్ దినపత్రిక 'టూడే' (స్వాతంత్ర్యం) ముఖ్య సంపాదకుడు, చాలామంది సంపాదకులు అరెస్టు చేయబడ్డారని యిక్కడి అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

అమెరికాకు అనుకూలంగా వ్రాసే లుపత్రికను సైగాన్ సైనికవర్గం సెప్టెంబర్ 4వ తూసీవేయించారు.

బొకారో ఉక్కు కర్మాగారాన్ని స్థాపించితీరుతామని నెహ్రూ

దొరికినచోటెల్లా ఋణం చేసైనా యంత్రసామాగ్రి తెప్పిస్తామని వెల్లడి: మంత్రులపై కొత్త వ్యాఖ్య

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8: అమెరికా సహాయం లేకపోయినప్పటికీ బొకారోలో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించి తీరుతామని ప్రధాని శ్రీ నెహ్రూ గత రాత్రి యిక్కడ నుస్పష్టంచేశారు.

న్యూఢిల్లీలోని ఆసియేటిక్ సొసైటీ ఆఫ్ అమెరికా విలేఖరితో శ్రీ నెహ్రూ ప్రత్యేగోష్ఠి జరుపుతూ కర్మాగారానికి అవసరమైన యంత్రసామగ్రిని అప్పుపైనే తెప్పించుకోవలసి వుంటుందని అన్నారు

"ఎక్కువ లభ్యమైతే అక్కడ నుంచి యంత్ర సామగ్రి తెచ్చుకొనేందుకు ప్రయత్నిస్తాము" అని శ్రీ నెహ్రూ విశదం చేశారు.

అమెరికా సహాయానికై చేసిన అభ్యర్థనను [illegible] ఉప సంహరించుకొన్నట్లు వెలువడిన [illegible]లపై శ్రీ నెహ్రూ వ్యాఖ్యానించదలచలేదన్నారు.

[illegible] కొన్ని క్లేశాలున్నా అమెరికా — భారత్ సంబంధాలు మేలుగా, సుహృద్భావ పూర్వకంగానే వున్నాయన్నారు.

భారత్ తనంతతానుగా అయితే బొకారోలో ఉక్కు కర్మాగారాన్ని కొంతవరకే వెడల్పు కలుగుతుందన్నారు. యంత్ర సామగ్రి తెప్పించేందుకు సహాయం అవుతుంది. ఇందుకుబహుశా బుణాలు అవసరమై వుంటవి.

మంత్రుల పునరాగమనం

మరికొన్ని ప్రశ్నలకు ప్రధాని సమాధానమిస్తూ ఈ మధ్య రాజీనామా యిచ్చిన కేంద్ర మంత్రులలో కొందరు తిరిగిరావచ్చునని సూచించారు.

మంత్రివర్గంలో మార్పులు చూడగా వామపక్షంవైపు మొగ్గు కన్పిస్తున్నదన్న విమర్శలు యథార్థం కాదనికూడా అన్నారు.

విమాన విన్యాసాలు

నవంబర్‌లో అమెరికన్, బ్రిటిష్ శబ్దాతీత జెట్ విమానాల స్క్వాడ్రనులు రెండు భారతీయులు శిక్షణనివ్వే నిమిత్తమే వస్తున్నట్టు శ్రీ నెహ్రూ విశదంచేశారు.

"చైనాతో సంఘర్షణలో అమెరికా, బ్రిటిష్ దళాలు నియోగించినట్లయితే ప్రపంచయుద్ధం త్వరత్వరగా ముందుకు రావచ్చు. ఇది మేము ఆభిలషించడం లేదు." అని శ్రీ నెహ్రూ అమెరికన్ విలేఖరితో అన్నారు.

చిరునగవుతో ప్రధాని ఇంకా యిలా పేర్కొన్నారు:

"చైనా బలాన్ని గోరంతలు కొండంతలు చేసి చెప్పరాదు; ఆర్థికంగా క్షీణి చెందనూ రాదు.

"చైనావారి ప్రకటనల ధోరణిచూడగా తిరిగి భారత్‌పై దాడిచెయ్యాలనే సూచనలే కనపడుతున్నవి. అయితే గతంలో వారనేక పర్యాయాలు వాగ్దానభంగం చేసివున్నారు. అలా జరిగితే ఆసియాలోని సెక్యూరిటీ రాజ్యాలపై దాని దుష్ప్రభావం పడకమానదు.

ఫర్తూన్ల ప్రదర్శనలు

కలకత్తా, సెప్టెంబర్ 8: పశ్చిమ బెంగాల్ పర్గనాస్ జిల్లా—ఇ-హిందీ వలంటీర్లు సుమారు 200 మంది నిన్న ఇక్కడ పాకిస్తాన్ డిప్యూటీ హైకమీషనర్ కార్యాలయంముందు ప్రదర్శనలు జరిపారు. ప్రస్తుతం పాకిస్తాన్‌లో నిర్బంధములో వున్న ఖాన్‌అబ్దుల్ గఫార్‌ఖాన్‌ను విడుదల చేయాలని నినాదాలు చేశారు. ప్రదర్శకులు పంచిన విజ్ఞాపన పత్రాన్ని తీసుకోడానికి డిప్యూటి హైకమీషనర్ నిరాకరించారు.

600 పౌన్ల బరువు అపరాధి ఛార్లెస్

కోరుకు తేవటానికి పోలీసుల అగచాట్లు

న్యూయార్క్, సెప్టెంబరు 8: దూర ప్రయాణాలుచేసే ట్రక్కు డ్రైవర్లకు వంటి వెరుపుచేసే మాత్రలను అమ్మి నేరానికి ఛార్లెస్ కిన్‌సే అనేవ్యక్తిపై కేసుపెట్టారు క్లీవిలాండ్ కోర్టుముందు తనిని హాజరుపరచటానికి ఒక ట్రక్కు నిండా సామానును చేరవేయటానికి ఉపయోగించే లిఫ్టును వాడవలసి వచ్చింది. నిందుకనగా అతని బరువు 42స్టోన్. (558) పౌన్లు.

అతని వయస్సు 43 సంవత్సరాలు. ఒక ట్రక్కులో అతనిని ఇంటికి కోర్టు భవనానికి తీసుకుని వచ్చారు. అంగన్తువాడిని కోర్టుగదిలో సామాన్య కుర్చీలిప్టులో వానిని తీసుకుని వెళ్ళారు. పారిపోవటానికి వీలు లేకుండా గట్టి సర్దాట్లు చేసిన ఒక ప్రత్యేకస్థానంలో అతడు కూర్చున్నాడు. (నాఫెన్)

విదేశాలలో అమెరికా ప్రయివేటు పెట్టుబడులు 430 కోట్ల డాలరు వృద్ధి

న్యూయార్క్, సెప్టెంబరు 8: విదేశాలలో అమెరికా ప్రయివేటు వ్యాపారుల పెట్టుబడి క్రిందటేడు 430 కోట్ల డాలర్లు పెరిగిందని వాణిజ్యశాఖ ప్రస్తుత వ్యాపారం గురించి ఎరిలన జరిపి ప్రకటించిన నివేదికలో వెల్లడి అయింది.

మొత్తం విదేశాలలోని అమెరికన్ ప్రయివేటు పెట్టుబడులు 6000 కోట్ల డాలర్లు.

ఐరోపా రాజ్యాలలో అమెరికన్ ప్రయివేటు పెట్టుబడి 110 కోట్ల డాలర్లు పెరిగింది. మొత్తం పెట్టుబడి 880 కోట్ల డాలర్లు. (నాఫెన్)

బర్మా ఆర్థికాభివృద్ధి సంస్థ

జాతీయంచేస్తూ విప్లవ ప్రభుత్వ నిర్ణయం

రంగూన్, సెప్టెంబర్ 8: 39 అనుబంధ వాణిజ్యసంస్థలతో అస్థిరకాల వ్యాపారాలు కొనసాగిస్తున్న బర్మా ఆర్థికాభివృద్ధి సంస్థను విప్లవప్రభుత్వం నిన్న జాతీయం చేసింది.

ఈ సంస్థను ప్రైవేటు సంస్థగా ఉండనివ్వటం, సామ్యవాద వ్యవస్థస్థాపనకు బర్మా అనుసరిస్తున్న విధానానికి విరుద్ధమని భావించి ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చింది.

తన ఈ నిర్ణయాన్ని అమలుజరిపేందుకై ప్రభుత్వం కర్నల్ థాన్‌సేన్ నాయకత్వాన ఏడుగురు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించి, బర్మా ఆర్థికసంస్థను దాని అనుబంధ సంస్థలను ప్రభుత్వశాఖల క్రింద, మండలుల క్రింద ఉంచవలసిందని ఆదేశించింది.

సగరాల్లోని కేంద్ర ప్రభుత్వ ఆస్తులు స్థానిక సంస్థలకు

1954 నుంచి పన్ను చెల్లింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: బొంబాయి లాంటి నగరాలలో ఉన్న కేంద్రప్రభుత్వ ఆస్తులపై విధి చూడిన పన్ను మొత్తాన్ని స్థానికసంస్థలకు 1954 నుంచి చెల్లించాలంటూ మహారాష్ట్ర ప్రభుత్వం చేసిన సూచనను కేంద్రప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించినట్లు మహారాష్ట్ర ప్రభుత్వ సమాచార కేంద్రం జారీచేసిన పత్రికా ప్రకటనద్వారా తెలుస్తున్నది.

తూర్పుపాకిస్తాన్ వరదల్లో 15 లక్షల మందికి దెబ్బ

ఢాకా, సెప్టెంబరు 7: ఢాకాకు 25 మైళ్ళదూరంలో ఉన్న మున్షీగంజ్ సబ్ డివిజన్‌లోను, 60 మైళ్లు పడమరగా ఉన్న ఫరీద్‌పూర్ సబ్‌డివిజన్‌లోను గత కొద్ది రోజుల్లో కొత్తగా సంభవించిన వరదల మూలాన 15 లక్షలమంది పైగా నిరాశ్రయులైనట్లు నేడిక్కడకి అందిన వార్త లనుబట్టి తెలియవచ్చింది.

గంటూరులో 130 గుడిసెల దగ్ధం

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, సెప్టెంబర్ 9: రఘురామపురంలో ఎల్. టి. డి. కంపెనీ సమీపంలో నిన్న మధ్యాహ్నం ఘోర అగ్నిప్రమాదం సంభవించి, 130 పూరిపాకలు కాలిపోయాయి. దాదాపు 1000 మంది నిరాశ్రయులైనారు. వీరు అగ్నిప్రమాదంనుండి తమ వస్తువులను వేటినీ రక్షించుకోలేకపోయారు.

డివిజనల్ ఫైర్ సర్వీస్ ఆఫీసరు శ్రీ పి. వి. సుబ్బారావు, పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ అబ్దుల్‌సలీంగారు తమ రిజర్వు, ఫైర్ సర్వీస్ సిబ్బందితో రక్షణ చర్యలు తీసుకున్నారు. అగ్నిమాపక దళంవారు 9 గంటల సేపు నీళ్లుకొట్టి మంటలను ఆర్పివేశారు.

పురపాలక సంఘం అధికారులు ప్రమాద స్థలాన్ని సందర్శించి, అగ్నిబాధితులకు సహాయంచేసే చర్యలు తీసుకున్నారు.

ఆయన్ కర్లిల్, కె. ఎల్. కె. పాలకుడు కంపెనీ, శ్రీ టి. జాంయ్య, శ్రీ ఎం. వి. రామమూర్తి (దేవీ ఆశ్రమం) మొదలైనవారు అగ్నిబాధితుల సహాయార్థం విరాళముగా బియ్యము, నగదు యిచ్చారు. ఈ అగ్ని ప్రమాదంవల్ల సుమారు రు 30 లక్షల నష్టం సంభవించి వుంటుందని అంచనా.

ఎల్. టి. డి. కంపెనీ ప్రాంతంలోనే నివసిస్తుండిన, రక్తపుపోటు వ్యాధితో కష్టపడుతుండిన శ్రీ ఎం. కోటిరెడ్డి అనే వ్యక్తి ఈ అగ్నిప్రమాదముచూచి మానసికంగా 'షాక్'తిని రాత్రి ఆస్పత్రిలో మరణించారు.

అహింసద్వారా చైనాతో తగాదా పరిష్కారం

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విశ్వాసం

గౌహతి, సెప్టెంబరు 8 'భారత-చైనాల మధ్య తగాదా అహింసా మార్గములో పరిష్కరించుకోవచ్చని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గట్టి పునరుద్ఘాటించారు.

కలకత్తాకు బయలుదేరేముందు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ "నిరాయుధుల లోను ఇది యుద్ధము లేదా యుద్ధాలలో తేలేదిగాదనీ, అహింసామార్గముతప్ప మార్గాంతరము లేదని" ఆయన అన్నారు.

శ్రీ శంకర్‌రావు దేవ్‌తో సంప్రదించి ఢిల్లీ—పెకింగ్ సరిహద్దు పర్యటకులకు మార్గము నిర్ణయించేందుకు శ్రీ నారాయణ్ ఇక్కడికి వచ్చారు

అయితే యుద్ధ ప్రమాదమును గ్రహించేటట్లు చేస్తేతప్ప అహింసామార్గ ప్రయోజనము ప్రజలకు వ్యక్తముగాదని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

మైసూరు చేనేత వస్త్రాల ఎగుమతి

అభివృద్ధి పరచేందుకు ప్రత్యేకవిభాగం ఏర్పాటు

బెంగుళూరు, సెప్టెంబరు 8: ఎగుమతి యోగ్యములైన రకరకాల చేనేత వస్త్రాల ఉత్పత్తికార్యకలాపాలనుపరిశీలిస్తూవుండేందుకు ఈ ఎగుమతి వస్త్రాల నేసేందుకు మగ్గాల సంఖ్యను పెంచేందుకు, మైసూరురాష్ట్రంలో లయారయ్యే నూలువస్త్రాల ఎగుమతిని అభివృద్ధి పరచేందుకును ఇక్కడ నూలువస్త్రాల ఎగుమతి అభివృద్ధివిభాగం ఏర్పాటు చేయబడింది.

నాణ్యమైన వస్త్రాలఎగుమతిని పెంపొందించే నిమిత్తము మగ్గాల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక పథకాలను పరిశీలించేందుకు అఖిలభారత చేనేతమండలి సిద్ధంగావుంది.

మైసూరులో తయారయ్యే వస్త్రాలు ముఖ్యంగా సిల్కువస్త్రాలకు విదేశీమార్కెట్లు లభించాయి. బెంగుళూరు తివాసీలకు, కంబళకు విదేశాలలో మంచిగిరాకీ వుంది శ్రీలంక తదితర పొరుగుదేశాలకు కంబళ్లు ఎగుమతి చేయబడుతున్నవి.

నూలువస్త్రాల ఎగుమతిదారులపేర్లు, చిరునామాలను నమోదుచేసేందుకు మైసూరు ప్రభుత్వం వాణిజ్య పరిశ్రమలశాఖ ప్రతిపాదించింది.

సైగాన్ సమస్య

బౌద్ధ సన్యాసుల ఆత్మబలి హత్యలని జెమ్ సోదరుని వాదం

రోమ్, సెప్టెంబర్ 7: ఇటీవల దక్షిణ వియత్నాంలో అగ్నికి ఆహుతి అయిన బౌద్ధ సన్యాసుల మృతులు ఆత్మహత్యకావనీ, హత్యాభియోగాలనీ దక్షిణ వియత్నాం అధ్యక్షుడు నోదిన్ జెమ్ సోదరుడు ఆర్చిబిషప్ నోదిన్‌తర్ వర్ణించారు.

సైగాన్‌లో స్వయంగా దహించుకొనిపోయిన వృద్ధ సన్యాసి, నిజానికి పెట్రోలు చల్లబడి నిప్పు పెట్టబడ్డారని ఆయన చెప్పారు.

సైగాన్‌లో పత్రికా సంపాదకుల అరెస్టు

సైగాన్, సెప్టెంబర్ 7: సైగాన్ దినపత్రిక 'టూడే' (స్వాతంత్ర్యం) ముఖ్య సంపాదకుడు, చాలామంది సంపాదకులు అరెస్టు చేయబడ్డారని యిక్కడి అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

అమెరికాకు అనుకూలంగా వ్రాసే లుపత్రికను సైగాన్ సైనికవర్గం సెప్టెంబర్ 4వ తూసీవేయించారు.

"ఏమయ్యా, ఇది ముప్పాటికి నిజము...



సూది మోపడానికే వీలులేని స్థలములో నువ్వు లారీని అసలు ఆపలేవు!"

"అవును. అందుకే, బర్మా-షెల్ హైవే సర్వీస్ స్టేషన్ వద్ద విశ్రాంతికి, ముఖము, చేతులు కడుగు కొనుటకు గదులు ఏర్పరచబడినవి."
ట్రక్‌లను నడిపేవారి అవసరములను గమనించి నేషనల్ హైవే మీద బర్మా-షెల్ హైవే సర్వీస్ స్టేషన్‌లు నెలకొల్పబడినవి.
ఎరుపు మరియు తెలుపు త్రికోణము గుర్తుగల హైవే సర్వీస్ స్టేషన్‌ల వద్ద ఈ సదుపాయములు లభించును.

- పెద్ద ట్రక్‌లు సులభముగా పోవుటకు స్థలము.
- రాత్రి సమయమందు ఎక్కువగా దీపములు.
- పెద్ద ట్రక్‌లను ఆపుకొనుటకై విశాలమైన స్థలము.
- ముఖము, చేతులు కడుగుకొనుటకు, విశ్రాంతికి, గదుల ఏర్పాటు.
- తినుటకు, త్రాగుటకు, సదుపాయములు.
- త్రాగుటకు చల్లని నీరు.
- మోటారులను కడుగుటకు, పరీక్షించుటకు సదుపాయములు.
- ట్యూబులు బాగుచేయుటకు, టైర్‌లలో గాలిని నింపుకొనుటకు సదుపాయములు.
- కావలసిన మెరుగు అదనపు టైర్‌లు, బాటరీలు, ఇతర సామానులు దొరుకును.
- రేడియేటరుకు నీరు.

కొన్నిహైవే సర్వీస్ స్టేషన్‌లవద్ద మాత్రమే ఈ క్రింది అదనపు సదుపాయములుగలవు.

- చిన్న, పెద్ద పనులు, అనగా, బ్రేకులు, సస్పెన్షన్ సిస్టమ్, స్టీరింగ్ మెకానిజమ్ మొదలైనవి సరిచేయుటకు—మెకానిక్ వుండును.
- టైర్ వల్కనైజింగ్ సదుపాయములు.
- ఇంతే కాక టెలిఫోన్.

ఇంకేమైన వివరములకు ఏ హైవే సర్వీస్ స్టేషన్‌వద్దనైనా అడగండి.

HIGHWAY SERVICE

బర్మా-షెల్ హైవే సర్వీస్ యొక్క చ